REGD: NO. H 18

విడిప్రతి 0-20పై.

31-12-65 శుక్రవారం

ఉదయిని

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 52

శ్రీ చిదానంద సరస్వతి



ఋషీకేశం దివ్యజీవన నంఘాధ్యక్షులు, స్వర్గీయ స్వామి శివానంద నరస్వతి శిష్యులు శ్రీ స్వామి చిదానంద నరస్వతి గారు జనవరి 11 తేది వెంకటగిరిలో శ్రీ కుమార రాజాగారి అధ్యక్షతన జరుగు నభ లోను; 12 తేది మ. 2 గంటలకు గూడూరు తాలూకా కొత్తపాళెం నంస్కృతోన్నత పాఠశాలావరణంలో అర్థికమంత్రి డాక్టరు

—కొరవ 7 వ పేజీలో

మంత్రి శ్రీ ఏ.సి.తో మా రాజధాని విలేఖరి

విషయము ముఖ్యంకాదు, 'ప్లేటుమార్చినవారు' ముఖ్యులుకారట

జిల్లాలో తన స్థానానికి, తన పలుకుబడికి అంతభంగం వాటిల్లదట

తనతోడ్పాటు లేకుండా జిల్లాలో ఎన్నికల్లో గెల్వ్వడం దుస్తరమట

(మా హైదరాబాదు విలేఖరి)

నెల్లూరు జిల్లా కాంగ్రెసు వాదుల్లో కలిగిన కొత్త పోకడలు రాష్ట్రరాజధానిలో రకరకాల ఊహాగానాలకు దారితీసినవి. మొదట కొంత సందలనాన్నికూడా కలిగించాయి. కొందరిలో సంభ్రమాశ్చర్యాలకు కూడా కారణమయ్యాయి.

ఇంత జరిగినవ్వడు, ఈ విషయమై ఏ.సి సుబ్బారెడ్డిగారి అభిప్రాయమేమిటో తెలునుకోవాలనే కుతూహలం కలగడం సహజం. ఇందుకోనం కాచుకొనికూర్చున్న వారిలో ఈ నిలేఖరేకాక పలువురు ఇతర వృత్తులకు, ముఖ్యంగా రాజకీయాలకు, చెందిన వారున్నారు.

వీరంతాకూడా ''ఏ. సి.'' తిరిగి రాక కోనం అతురతతో నిరీక్షించారు. అయన నీలం నంజీవరెడ్డి, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గార్లతో విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలు వర్యటించి సోమవారంనాడు ఇక్కడకు



తిరిగివచ్చారు. వారితో తాపీగా నంభాషిస్తే తేలిన అంశాలు ఇలా వున్నాయి:

(1) అయన, ఒకవ్యక్తి తన నన్ని హిత అనుచరులైన నెల్లూరుకాంగ్రెసువాదుల ప్రవర్తనవట్ల ఏమీ చెప్పదలచుకోలేదు. కారణం, ఇది అంత ముఖ్యమైన విషయం కాకపోవడం; ''ప్లేటుమార్చినవారు'' అంత ముఖ్యులు కాకపోవడం;

(2) జరగకూడనది జరిగినవ్వడు, బహిరంగంగా వివాదాల్లోకిదిగి విభేదాలను ఇంకా లోతువరచడంకన్న అవి నర్దుకు పోయేటందుకు వీలుగా మౌకీభావం వహించడమే మంచిది. ఇవి ఇంకా ప్రగాఢమవుతే కాంగ్రెసుకు ఎన్నికల్లో భారీ హాని కలుగుతుంది. కమ్యూనిస్టులు ఇలాంటి పరిణామంకోనమే ఎదురుచూస్తున్నారు.

(3) ఒకవేళ ఈ విభేదాలు నర్దుకొనక పోయినా, వ్యక్తిగతంగా తనకుకలిగేహాని ఏమీవుండదు. జిల్లాలో తన స్థానానికి, వలుకుబడికి భంగం వాటిల్లదు.

పైగా తన తోడ్పాటులేకుండా జిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికల్లో విజయం పొందడం దుస్తరం. ఐతే, ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులు ఎవరికీ వ్యతిరేకంగా తాము పనిచేయరు. కాంగ్రెసు టిక్కెట్టు పొందిన వారందరికీ తన మద్దతు వుంటుంది.

(4) జిల్లా నాయకత్వంలో, కార్యకర్తలలో చీలికలుపిర్పడితే జిల్లా అభ్యుదయానికి బోహదం లభించదు.

(5) జిల్లాలోవచ్చిన ఈ మార్పులకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి బాధ్యుడని యింతవరకు 'ఏ. సి.' కి నమ్మకంలేదు. విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాల పర్యటనలో పాల్గొనకుండా బ్రహ్మానందరెడ్డిగారు తిరిగిరావడానికికారణం అయన అస్వస్థతే

—కొరవ 6 వ పేజీలో

శోభనుగూర్చే సంక్రాంతి

క్రొత్తను చూపే నూతన

ఆంగ్లవత్సరాది

* * * * *

పుట్టింటివారి వస్త్రాలను ధరించే నూతన

దంపతులకు, సొంపును సొగసును,

ఆనందాన్ని యిచ్చేవి.

జెనారల్ - కంబి -

బెంగుళూరు - బెల్గిం -

పబ్లిక్ వాయిల్స్ -

పిన్సిల్ వాయిల్స్ -

బెడ్‌షీట్స్

ఒక్కసారి విచ్చేయండి.

ఫ్యాన్సీ శిల్క్ హౌస్

ట్రంకురోడ్డు—నెల్లూరు.

5-1-66 తేది నుండి ప్రారంభం

సుబోధ్ బిజినెస్

6 - వీ. సి. సుబ్బారెడ్డి బిల్డింగ్స్ - నెల్లూరు

అల్పాకా ఆర్డినరి బిర్యాలు లాటరీ స్కీము నెం-2.

అల్పాకా బీర్యాల యొక్క వివరములు:-

సైజు: 78'' × 36'' × 19''

ఈ స్కీముయొక్క నిబంధనలు:-

(1) ఈ స్కీములో నూరు నుండి, నూటయిరవై మెంబర్లు వుందురు.

(2) ప్రతిమెంబరు నెలకు రు. 20/- చొప్పున 20 నెలలు కట్టవలయును.

(3) ఈ లాటరీ ప్రతినెల 5 తేది సాయంత్రం 5 గంటలకు పై ఆఫీసులో హాజరైన మెంబర్ల సమక్షమున యెత్తబడును.

(4) బహుమతి పొందిన మెంబరు మిగిలిన వాయిదాలకు ప్రైరము చెల్లించ అవసరము లేదు. ఆ దినమే అతనికి వీరువా యివ్వబడును.

(5) ఏ మెంబరు ఆయినను వాయిదాల సొమ్ము చెల్లించని యెడల అట్టి మెంబరును ఏలాంటి నోటీసు లేకుండానే తొలగించబడును. అంతవరకు కట్టిన డబ్బు వాపసు యివ్వబడదు.

(6) 20 నెలలు పూర్తి అయిన వెంటనే అందరికి బీర్యాలు యివ్వబడును.

(7) పై తేదీలోగా మనియార్డరు ద్వారా కూడ సొమ్ము చెల్లించి మెంబరుగా చేరవచ్చును.

షరా:- వీరువా అక్కరలేనివారికి మా షాపులోవున్న ఏ వస్తువైనను రూ. 360/- లు విలువగలది వీరు యిష్టంవచ్చినది యివ్వగలవారము.

టెలిఫోన్ : 449. —సుబోధ్ బిజినెస్.

మా ఖాతాదార్లకు, మిత్రులకు నూతనసంవత్సర,

సంక్రాంతి

శుభాకాంక్షలు

మాడరన్ స్టోర్సు

కింగ్ ఆఫ్ కాటన్ వెరైటీస్

చెన్నై, మెట్టూరు రీటైల్ డీలర్సు

స్థాపితము: 1944.

ప్రొప్రయిటర్:-

డి. వి. చలపతిగుప్త

ట్రంకురోడ్డు – నెల్లూరు.

ఏజెంట్సు:- కాఫీబోర్డు బెంగళూరు

అల్లూరులో

జమీన్‌రైతు

ప్రతులు

యీ క్రిందిచోట దొరకును:

* * *

శ్రీ కె. ఆదిశేషారెడ్డి,

న్యూస్ ఏజంటు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు పుష్య శుద్ధ అష్టమి

శుక్రవారం 31-12-1965

అమెరికా అన్నం: రష్యా శాంతి

మనదేశాన్ని నేడు కలవరపెడుతున్న సమస్యలు రెండు–ఆహారకొరత, సరిహద్దులలో అశాంతి. ఈ రెంటిలో ఒకదానికి తాత్కాలికంగా సంతోషకరమైన పరిష్కారం దాదావు లభించింది; రెండవ దానికి ఈవారంలో రష్యాగడ్డమీద ప్రయత్నం జరుగబోతున్నది.

ఆహారధాన్యాల సహాయానికి సంబంధించి అమెరికా వైఖరిపై మనదేశంలో ఎన్నో ఆపోహలు బయలు దేరినవి. అమెరికా మునుపటివలె సహాయం చేయబోవడం లేదని, చేసినా షరతులతోకూడి వుంటుందని అన్నారు. అమెరికాను యాచించకూడదని కొందరంటే, అడగాలని కొందరు వాదించడం జరిగింది. అమెరికావట్ల ఎంత అసంతృప్తివున్నా, ఆ దేశ విధానం మనదేశంలో ఎంత వివాదాస్పదంగా పరిణమించినా, ఆత్మాభిమానం ఎంతగా వెనుకను లాగుతున్నా, భయంకరంగా పరిణమించిన ఆహారకొరత అన్నానికి అమెరికాను అర్థించకుండా వుండలేని పరిస్థితిని కల్పించింది. అడిగాము; అమెరికావారు అనుమానాలు, సందేహాలు, షరతులు ఏవీ లేకుండా అదరించారు. ఎవరు నిజమైన ఆప్తులో, హితులో ఆపత్సమయంలోకాని తెలియదంటారు. అమెరికా నిజమైన భారత శ్రేయోభిలాషిఅని ఒకటికి రెండుసార్లు రుజువుచేసుకుంది. చైనా మనదేశంపై దండెత్తినపుడు వెనుకముందులు చూడకుండా ఆయుధసాయం అందజేసింది; గత పదిహేనేళ్లుగా ఆహారపదార్థాలను డాలర్లలో కాకుండా రూపాయ లావాదేవిలో వుదారంగా యిస్తున్నదేకాక, విపత్కర పరిస్థితులలోనున్న నేడు సకాలానికి సాయపడుటకు సిద్ధపడింది. పాకిస్థాన్‌తో యుద్ధం తటస్థించినపుడు, ఆదేశం వైఖరి మనకు అనుకూలంగాలేదని మనం అయానపడివుండవచ్చు. కాని ప్రపంచ రాజకీయాలలో తానావిధానాన్ని అవలంబించుటకు తన దృష్టిలో అమెరికాకు తగిన కారణాలు వుండవచ్చు. ఆ విషయాన్ని ఆలోచించే ముందు అన్నివిధాల అమెరికానుండి సాయంపొందుతూ, దానిఅభీష్టానుసారం మనం నడచుకుంటున్నామా అనే విషయాన్నికూడా మనం పరిశీలించవలసి వుంటుంది.

ఆహారధాన్యాలకు సంబంధించి అమెరికా చేస్తున్న పూర్వపుసాయానికి, నేడు జరుగబోవు సాయానికి యెంతో తేడా వున్నది. పబ్లిక్ లా 480 మొదటి ప్రకరణంక్రింద మనకు యింతవరకు సహాయము జరుగుతున్నది. దానిమూలంగా ఆహారపదార్థాల ఖరీదు రూపాయలలో చెల్లించినా, వాటి రవాణాకయ్యే సుంకాలు మాత్రం డాలర్లలో చెల్లించవలసివచ్చేది. అదేమి తక్కువైనమొత్తంకాదు. పది లక్షలటన్నుల ఆహారపదార్థాలు మనదేశం చేరడానికి అరుకోట్లరూపాయలవుతుంది. ఈ సంవత్సరం మనం అమెరికానుండి అశించే ఎనభైలక్షలటన్నులకు, రవాణాసుంకంక్రిందనే యాభైకోట్లరూపాయలుపోతుంది. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న విదేశీమారకద్రవ్యాభావంలో యిది భరించగలిగిందికాదు. అందువల్లనే ఆ భారం మననెత్తినపడకుండా, అమెరికాప్రభుత్వంభరించే సూత్రంక్రింద సరఫరాచేయమని మన ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా విజ్ఞప్తిచేశారు. ఆహారపదార్థాల సంపాదనలోనేకాక, ఈ ప్రత్యేకసౌకర్యం విషయంలోకూడా శ్రీ సుబ్రహ్మణ్యం కృషి సఫలమవుతుందని విశ్వసించవచ్చు. ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యంకృషిని; అమెరికాఅధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఔదార్యాన్ని ప్రశంసించకతప్పదు. క్లిష్టసమయంలో సహాయపడుతున్న అమెరికాప్రభుత్వానికి కృతజ్ఞత వెల్లడించడం మనధర్మం.

అమెరికా ఎనభైలక్షల టన్నులు యిచ్చినా, దానితో మనకొరత తీరేటట్లులేదు. ఇప్పటి అంచనాలనుబట్టి యింకంత మొత్తం లోటు ఏర్పడేట్లున్నది. దానికి ఇతరదేశాల సహాయాన్ని అర్థించవలసివుంది. కెనడావంటి మిగులుదేశాలు సహాయపడవచ్చు. ప్రభుత్వ లెక్కలు, అంచనాలు యెప్పుడూ సరిగావుండవు కాబట్టి, మన వుత్పత్తులతో, అమెరికా సాయంతో ఈసంవత్సరం మనం గట్టెక్కినా యెక్కవచ్చు. అది వేరే సంగతి. కాని ప్రతిఏడూ ఈవిధంగా విదేశాలనుండి సాయంఅందితే తినడం, లేకుంటే వస్తుండవలసిన దౌర్భాగ్యస్థితి కలుగడం మనలాంటి పెద్దదేశానికి, పదిహేనేళ్ళుగా అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపుకుంటున్న దేశానికి లజ్జాకరమైన విషయం. అన్ని అభివృద్ధికార్యాలు వాయిదావేసియైనా; మనకున్న యావత్ సంపదను, శక్తిని వ్యవసాయాభివృద్ధి, అధికోత్పత్తులమీద కేంద్రీకరింపచేయడం అవసరం. దావ్వుటుకుల సమరంగా మన మీనమన్మను బావించి ఒకటిరెండేళ్లలో స్వయంపోషకమగునట్లు పరిష్కరించుకోలేకపోతే మనదేశానికి, మన జాతికి వుజ్జ్వలమైన భవిష్యత్తు వుండదు.

ఇక–ఇండియా పాకిస్థానులమధ్య శాంతికై రష్యాగడ్డపై జరుగనున్న ప్రయత్నం కొంతవరకైన విజయవంతం కాగలదని ఆశిద్దాం; తాష్కెంట్ సమావేశం సఫలం కావాలని ఆకాంక్షిద్దాం.

ఈవారం విశేషాలు

తాష్కెంట్ సమావేశం దగ్గరపడుతున్నది. జనవరి 1 తేది ప్రతిపక్షసభ్యులతోను, రెండో తేది మంత్రిమండలి సభ్యులతోను యీ విషయాలు చర్చించి శ్రీ శాస్త్రి తాష్కెంటుకు పయనమై వెళ్లనున్నారు. ఈ చర్చల సందర్భంగా ప్రెస్ వారు వార్తలు పంపేందుకు అనుకూలంగా పెద్దమొత్తున యేర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. తాష్కెంటుకూ, న్యూఢిల్లీకి నేరుగా రేడియో టెలిఫోన్, టెలిప్రింటరు, రేడియో–ఫోటో సర్క్యూట్ సర్వీసుల యేర్పాటు జనవరి 3 తేదికల్లా సిద్ధమవుతున్నది.

* * *

జనవరి 18 తేదిన జరుగుతుందను కున్న 70 వ కాంగ్రెస్‌మహాసభ ఫిబ్రవరి 10 తేదికి వాయిదాపడింది. ప్రధాని శ్రీ శాస్త్రి రష్యా, అమెరికాల పర్యటనవల్ల యీ వాయిదా జరిగిందట. బాగానేవుంది కాని యీ గొడవేమిటి? ఈ కాంగ్రెస్ మహాసభ సందర్భంగా వెలువడబోయే సావనీర్‌కు ప్రధాన సంపాదకుడుగా ఒక వ్యక్తి 'అడ్వర్టయిజుమెంట్ల' సేకరణకై వివిధనగరాల్లో తిరుగుతుంటే బొంబాయి పి. సి. సి. వారు యితనెవరో నకిలీ మనిషి అని, కాంగ్రెస్ మహాసభలకు, యీ సావనీర్‌కు యెలాంటి సంబంధం లేదని ప్రకటించింది. సానెపిల్ల పూర్తో విదిదిచేసిందంటే సన్నాసులంతా గోచిలిప్పుకుని యెగబడ్డారని మనవాళ్లలో వొక మొరటు సామెత. అట్లావుందికదూ యిదికూడా.

* * *

కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బక్షి గులాంమహమ్మద్‌కు పాపం దావుతప్పి కన్ను లొట్టపోయినట్లయింది. ఆయనపై చేయబడిన అవినీతి ఆరోపణల దర్యాప్తుకు ఏక సభ్యసంఘాన్ని నియమించిన ప్రభుత్వ చర్యను బక్షి సవాలుచేయగా అదరఖాస్తును హైకోర్టు విచారణచేసి అవి ప్రజలకు అంత ముఖ్యమైన విషయాలుగా ఏమాత్రం కనపడలేదని ఫుల్‌బెంచి తీర్పుచెప్పింది. బక్షిపై ఇంతవరకు జరిగిన విచారణ కమిటీ తతంగాన్ని కొట్టివేస్తూకూడా తీర్పు చెప్పింది. మొత్తానికి యీకేసు కల్పనలోనే ప్రభుత్వం పెడత్రోవ త్రొక్కినట్లున్నది. ఈ మొత్తం వ్యవహారం యెత్తుకు పైయెత్తు లాగేవుండిందిగాని ఇప్పుడు 'అసలు విషయం'మాత్రం అడుగునపడిపోయింది.

* * *

పంజాబీసుబా విషయమై కాంగ్రెస్ కార్యవర్గంలో పెద్ద రగడే జరిగింది. పార్లమెంటరీ సంఘం, మంత్రి మండలి వుపసంఘం–అని యిట్లా రెండు సంఘాల యేర్పాటుయేమిటని కొందరుసభ్యులుగొడవ లేవనెత్తారు. పార్లమెంటరీ సంఘం కేవలం సలహాసంఘంమేనని,ఉపసంఘం మాత్రం సుబా యేర్పాటువిషయంలో సిఫార్సులు చేయకలదనీ అన్నారుకానీ యీ రెండు సంఘాల అయోమయాన్నిమాత్రం బాపలేకపోయారు. అఖరుకు యెట్లా సర్దుతారో వేచిచూద్దాం.

* * *

శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్ అఖిలభారత లలితకళా అకాడమీ అధ్యక్షుడుగా నియమింపబడ్డారు. శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్ ప్రపంచప్రఖ్యాతి చెందిన భారతీయ రచయిత. అభ్యుదయవాది.

* * *

కేంద్రమంత్రిగా దీర్ఘకాలంపాటు పనిచేసి కామరాజ్ పథకంక్రింద తొలగించబడిన శ్రీ జగ్‌జీవనరాంగారిని కలకత్తాలోని భారతీయ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ పనిచేసే విధానంపై విచారణచేసే కమిటీకి ఛైర్మెన్‌గా నియమించారు. వృద్ధ కాంగ్రెస్ నాయకులకు తలాకొంత పని చూపిస్తున్నాడు పాపం ప్రధాని శ్రీశాస్త్రి.

* * *

బెంగుళూరు మున్సిపల్ కౌన్సిల్‌లో వెల్లడైన యీ విషయం చూశారా? ఈ సంవత్సరంలో అసదరు బెంగుళూరు కౌన్సిల్‌వారు 1 లక్ష 2 వేల రూపాయలు ఖర్చుచేసి కేవలం రెండువేల ఎలుకలను మాత్రం చంపగలిగారట! అంటే వొక్క ఎలుకను చంపడానికి 51 రూపాయలు ఖర్చుచేశారట బెంగుళూరు బడా సోదరులు. ఇది నిజంగా ఎలుకలవేటా? లేక ఎలుకల వేట పేరుతో రూకలవేటా? ఈ లెక్కన దోచుకోవడం ప్రారంభిస్తే మనదేశం ఏమయ్యేట్లు?

* * *


ప్రతిదాన్నీ బూర్జువా సంస్కృతి అని తెగ ఆడిపోసుకునే మన కమ్యూనిస్టుసోదరులు మూతారా యెంతపని చేశారో? రష్యా విప్లవానంతరం కమ్యూనిస్టు నాయకులు లిప్‌స్టిక్, ఫేస్‌పౌడరు, క్రీమ్ మొదలైన స్త్రీ సౌందర్యపోషక ద్రవ్యాలపై విషం చిలు విడిచిండారు. ఇప్పుడు రష్యాలో స్త్రీ సౌందర్య పోషణ ద్రవ్యాల విషయమై ప్రత్యేకంగా వొక పరిశోధన కేంద్రాన్నే స్థాపించారు. స్త్రీ సౌందర్య పోషణేచ్ఛకు కామ్రేడ్లుకూడా దాసోహమా? హరిహరీ! ఇది మార్క్సిజం – లెనినిజంపట్ల మహాపచారమని చైనావారు మరో గాలిదుమారం లేవదీయరుగదా!

* * *

మైసూరులో మద్యపాన నిషేధాన్ని కొంచెం సడలించి కొన్నిమార్పులుచేయాలని మైసూరు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి తీవ్రమైన నిరసనగా మైసూరు స్త్రీ మంత్రిణి, కేంద్రమంత్రి కి. శే. దాసప్ప సతీమణి అయిన శ్రీమతి యశోధరదాసప్ప రాజీనామా సమర్పించి కూర్చుంది. మన మంత్రుల్లో రాను రాను సిద్ధాంతాలపట్ల గౌరవంకానీ, కనీస ఆచరణకానీ సన్నగిల్లిపోతున్న యీ రోజుల్లో ఒక మంత్రిణి గారు కేవలం సిద్ధాంతంకోసం తనమంత్రి పదవిని సైతం వొదులుకోబోతున్నదంటే ఆశ్చర్యంగానేవుంది.

* * *

ఐరాస సెక్రటరీ జనరల్ మిలిటరీ అడ్వయిజరుగా వుంటుండిన భారతీయుడు మేజర్-జనరల్ శ్రీ ఇంద్రజిత్ రిఖే మధ్యప్రాచ్యంలోని ఐరాస ఎమర్జన్సీఫోర్స్ కమాండర్‌గా నియమితులయ్యారు.



రేడియో స్కీము

ప్రారంభము : 29-1-66

నెలకు రు. 20 చొప్పున 16 వాయిదాలు ప్రతినెల 'డ్రా' జరుగును.

Grundig U. M. S. Electro, Sirco (A C) రేడియోలు ట్రాన్సిస్టర్ రేడియోలు పొందవచ్చును.

పూర్తి వివరములకు:-

శ్రీ వెంకటేశ్వర రేడియో ఎలక్ట్రికల్స్

(పొన్నంగడ్డవారివీధి)

ట్రంకురోడ్డు – నెల్లూరు.

ఇంటి జాగా అమ్మబడును

నెల్లూరు వేదంవారి అగ్రహారములో "విజయమహల్" యెదురుగా వుండు షుమారు 73 అంకణముల ఖాళీ జాగా అమ్మబడును.

వలయువారు మాతో సంప్రదించండి.

B. KRISHNA RAU,
175, Balachandra Road,
BOMBAY-14.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 187 of 1965.

Kanigiri: S. C. No. 489 of 59.

తోకల కోటయ్య —వాది–డిక్రీహోల్డరు.

చందు పోలయ్య—ప్రతివాది–జె. డెట్టరు

ఈ నెంబరున జప్తికాబడినట్టి ప్రతివాది తా॥ యిందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి ఈ కోర్టువారి యెదుట 10-1-66 తేదిన బహిరంగముగా వేలం వేయబడును. సదరు స్థిరాస్తిని కొనదలచిన వారు అదినం పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:- నెల్లూరు రిజిస్ట్రేషన్ డి॥ యిలాకా, కందుకూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన పెదమోపాడు గ్రామంలో 1515 నెంబరు పట్టా దాఖలా మాగాణి సర్వే నెం. 644 రు, య 1-92 సెంట్లలో వ్యాపించిన రు 0-40 ట్లకు హద్దులు:- [తూ] వారక [ప] యనమల నాగయ్యభూమి [ప] తన్నీరు సుబ్బయ్య, అ. కోటమ్మభూమిన్ని [ఉ] చందు చెంచయ్య భూమి. ఈలోని మాగాణి యె 0-40 ట్లు (నలుబదిసెంట్లు) సర్కారుపాట రూ. 500/- లు.

—చిమట రామారావు–వాదిఅడ్వకేటు

రావ్ సన్సు

ట్రాక్టర్ & స్కూటర్ డివిజన్

రామసుబ్బయ్యవీధి–ట్రంకురోడ్–నెల్లూరు (A. P.)

* * *

రాజదూత్ మోటారు సైకిళ్లు

ఎస్కార్ట్సు, 37 ఎయిర్‌కూల్డు మరియు 27W వాటర్‌కూల్డు, ట్రాక్టర్లు, అన్ని రకాల ఇంప్లిమెంట్లు, స్పేర్‌పార్టులు, ఉర్సూస్, ఫెర్గూసన్ పార్టులు,

'సైథా' పెస్టిసైడ్సు, ఇన్‌సెక్టిసైడ్సు దొరకును.

నెల్లూరు, రాయలసీమ అన్ని జిల్లాలలోను ట్రాక్టర్లు మోటారు సైకిళ్లకు సర్వీసింగు డీలర్లు కావలెను.

దయచేసి సంప్రదించండి.

టాష్‌కెంట్ ప్రతిపాదనలలో కొన్ని అప్పుడే తయారైనవా?

టాష్‌కెంట్ ప్రతిపాదనలలో కొన్ని అప్పుడే తయారైనవా? స్వర్ణసింగ్‌తో ముందుగానే వాటినిగూర్చి చర్చలు జరిగినా? అక్లేషన్నది సంకేతం.

ఇది సహజం. ఏదో ఒక రకమైన తృప్తికలిగిన పాకిస్తాన్ తన మూర్ఖత్వాన్ని విరమించవచ్చని రష్యా-అమెరికా రాజ్యాలు గ్రహించినవి. తటస్థంగా వుంటానని అమెరికా అన్నది. రష్యా ఏమంటుందో ఈ సంస్థలు పాశకులంకంలోవుగానే తెలిసినా తెలియవచ్చును.

ఈ సందర్భంలో ఒక దృశ్యం గమనించండి. బ్రిటన్ ఈ టాష్‌కెంట్ చర్చలకు స్వాగతం పల్కినది. బ్రిటిష్ పార్లమెంట్‌లో కాశ్మీర్ ప్రస్తావన వచ్చినపుడు కొందరు లేబర్, మరికొందరు టోరీ పార్టీ సభ్యులు బ్రిటిష్ కాంగ్రెస్ నైజాన్ని వెల్లడి చేసి 'ఇండియా సామ్రాజ్యవాదాన్ని' ఆక్షేపించినవిమ్మట బ్రిటిష్ కామన్వెల్త్‌మంత్రి ద్వారా బ్రిటిష్ ప్రభుత్వ అంతర్యం బట్టబయలైనది: "ముందు భారత-పాక్‌సీమల మధ్య శాంతివాతావరణాన్ని సృష్టించవలెను; పిమ్మట కలహానికి మూలమైన రాజకీయ సమస్యను చర్చించవచ్చును. అయూబ్-శాస్త్రిగారల సమావేశం సోవియట్ యూనియన్ ప్రేరణద్వారా జరగడం ముదావహం. అందులో భారత-పాక్ పేచీలన్నింటినీ సమగ్రంగా సమీక్షించవచ్చును".


టాష్‌కెంట్ 'పరీక్ష'కు పోతున్న మన ప్రధాని శ్రీ శాస్త్రి

ఆ సమావేశంలో (బ్రి. పార్లమెంట్ చర్చలో) టోరీ టిల్నీ తన ప్రభుత్వానికిచ్చిన హితవును గమనించండి: "అమెరికా-రష్యాలు, ఈ రెండు పెద్దరాజ్యాలు కలిసి కాశ్మీర్ సమస్యకు ఒక నిర్ణయాన్ని తేవలెనని బ్రిటన్ ఆరాజ్యాలకు నచ్చచెప్పవలెను. ఒక యన్ సైన్యమండలం ఏర్పరచి, దానికావల-ఈవల ప్రాంతాలకు భారత-పాక్ సేనలు తరలిపోవలెను; కాశ్మీర్‌లో జరిగిన 'ఘోరాలు' అనే ఆరోపణలపై రెడ్‌క్రాస్ విచారణ జరగవలెను; యుద్ధవిరమణను రక్షించడానికి అంతర్జాతీయశక్తిని వుంచవలెను; పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో, జమ్మూలో, కాశ్మీర్ లోయలో మూడు వేర్వేరు జనవాక్యసేకరణలు జరగవలెను. కాశ్మీర్ స్విట్జర్లాండ్‌వలె వుండడాన్నికూడా కోరుకోడానికి జనవాక్యపథంలో ఒక అంశంగా వుంచవలెను."

సిల్వర్‌మన్ (లేబర్ ఏం. పి.) మన వాస్తవిక పరిస్థితిని కొంతవరకు గుర్తించినవాడై ఆ చర్చలలో యిట్లనెను: "1947లో యిప్పటి భారత-పాక్ చిక్కులకుమూలం పుట్టింది. మతాన్ని పురస్కరించుకున్న పాక్ ప్రభుత్వం జన్మించింది. ఈ రెండు భాగాలు కలిసిపోయినపుడే చిక్కులు తీరగలవు; మరొక పరిష్కార మార్గం కన్పించదు"

ఆ ప్రసంగంలోని మరికొన్ని భాగాలను వినండి: "పాకిస్తాన్‌లోనుంచి కాశ్మీర్‌లో రహస్యంగా జొరబడినవారు పాక్ సేనలోనివారని ఐరాస పరిశీలకుడు తెలియజేసినపుడు ఆ సంస్థలో బ్రిటిష్ ప్రతినిధి దానిని విశ్వసించాడు. పాక్ దురాక్రమణ నెదిరించినందుకు శాస్త్రి భారత జాతీయ వీరుడైనాడు."

అట్టి సిల్వర్‌మన్ సైతం ప్లెబిసైట్ కాశ్మీర్‌లో పెట్టడానికి ఇండియా అంగీకరించవలెనన్నాడు.

మొత్తాన రష్యా-అమెరికా-ఆంగ్లసీమలకు యితరత్రా ఎన్ని భేదాలున్నా, కాశ్మీర్ సమస్యకు ఒక పరిష్కారాన్ని కనిపెట్టవలెనని కుతూహలపడుతున్నట్లు తెలుస్తున్నది. మొదట యివి పరస్పర విరోధంగా కాశ్మీర్‌లో సంచరించవలెననుకున్నవి కాని అది సాధ్యంకాదని తెలుసుకుని, కలిసి కృషిచేదామనుకుంటున్నవి.

కారణం? ఎర్రచైనా అనే పెనుభూతాన్ని అరికట్టడం ఈ రాజ్యాల ఉమ్మడి సమస్యయైనది. భారత-పాక్ సీమలను ఏకంచేస్తేగాని ఆ ఉమ్మడి కార్యసాధన చేకూరదు.

ఇదంతా గ్రహించేగదా, దూరదృష్టిగల మన ప్రధాని కాశ్మీర్ చర్చనీయాంశం కాదని చెల్పినది?

* * *

నిన్న నేపాళం, నేడు బర్మా గట్టిగా మనపక్షాన నిల్చేవరకూ వచ్చింది నేపాళాన్ని మనవంకకు త్రిప్పినవాడు, తాను ప్రధాని కాకపూర్వం, లాల్ బహదూర్ శాస్త్రి. ఇప్పుడు బర్మాను మనవంకకు మరలించిన చతురుడూ ఆయనయే!

మలయా, సింగపూర్ రాజ్యాలు-ఈ వరకే మనతో వున్నవి.

కంబోడియా చైనా ఆర్థికసహాయం వద్దన్నది. డిసెంబరు 13 న ఆసీమకధిపతియైన నరోత్తముడు, చాల కౌదార్యంతో చైనా యిస్తానన్న సాయాన్ని, అమెరికా ముసువు యిస్తానన్న సాయాన్ని వద్దన్నట్లే వద్దనడమైనవని ప్రకటించాడు. ఇటీవలనే చైనా తన రాజ్యానికి ప్రథమ స్నేహశీలి అని ఆయన చాటియున్నాడు. ఇప్పుడీపని. దీనికి కారణం ఊహించుకోలేరా?

వారం... వారం... దేశభ్రమరి

★ కాశ్మీర్ పరిష్కారంలో విభేదాలున్నా రష్యా-అమెరికా-బ్రిటన్ ఒకటే
★ ఆగ్నేయాసియా ఉమ్మడి రక్షణ కూటానికి త్రోవపడింది
★ లింకన్, కెనడీలవలె ధైర్యంగా ప్రవర్తించిన సాహసి జాన్సన్!
★ ఇక మన అణుశక్తిని ఏమిచేయాలె?

అనగా ఆచార్య రంగా సూచించిన ఆగ్నేయాసియా రాజ్యాల వుమ్మడి రక్షణ కూటానికి త్రోవపడినది. ఇటువంటి కూటాన్ని లోగడ పాశ్చాత్యులు సృష్టించినారు; దాని లక్ష్యం గంగలో కలిసింది; మన 'పక్కలో బల్లెం' బలపడింది; దాని ఫలితాన్ని మనం అనుభవించాం.


టాష్‌కెంట్ కీలకంతో మాస్కోనుండి వచ్చిన మన విదేశాంగమంత్రి

రంగాగారి దృష్టిలో వున్నది అటువంటి కూటంకాదు. స్వేచ్ఛను ప్రేమించే ఆగ్నేయాసియా రాజ్యాలు స్వచ్ఛందంగా కూడి ఉమ్మడి అపాయమైన చైనాశక్తిని, దుష్టచర్యలనూ యెదుర్కొడానికి ఏర్పడే కూటంయిది.

అందువలనే, మన ప్రధాని అపథకాన్ని ఆశీర్వదించాడు.

* * *

దైవం మరొకవైపునా మనలను కరుణించింది. ఒకకోటి టన్నుల ఆహారం అమెరికానుంచి మన కవసరమైతే, కోటి న్నరటన్నులు సప్లయి చేయవలసిందని ప్రెసిడెంటు జాన్సన్ ఉత్తరువుచేశాడు. ఆహారం అమెరికాలోవుండే పొలంలో నుంచివెళ్ళి ఆకలిగొన్న భారతీయుని పొట్టలోనికివెళ్లే నిర్దిష్టమైన ఏర్పాటుగావలెనని కూడా ఆయన కోరినాడు.

మనం పాకిస్తాన్‌తో అమెరికా ఇష్టానుసారం రాజీపడకపోతే మనకింక అమెరికా ఆహారం రాదన్నారు ప్రథమంలో. ఆత్మగౌరవాన్నివీడి రాజీకి లొంగి అన్నం తెచ్చుకోవడమా లేక ఆకలితోవున్న ప్రజానీకాన్ని బలిచేయడమా అనే సంకటంలో పడి మనం నలిగిపోయేసమయంలో మనకు అడిగిదానికంటే అధికంగా యిచ్చిన అన్నదాతకు మనం ఏవిధంగా మన కృతజ్ఞతను ప్రకటించగలం?

కెన్నడీవలె, అంతకుపూర్వం అబ్రహాం లింకన్‌వలె ధైర్యంగా ప్రవర్తించి తన దేశంలోని మూర్ఖపు మూకల అల్లరినీ, ఆందోళననూ లక్ష్యంచేయని సాహసి జాన్సన్! యుద్ధచర్యవలె ఆహారం అందించే కార్యక్రమాన్ని జరిపించవలెనన్నాడు! చరిత్ర ఒక్కొకసారి ఒక్కొకరికి ఒక మహదవకాశాన్ని కలుగజేస్తుంది. దానిని వినియోగించుకున్నవారినిగూర్చి, తరతరాలుగా 'పురుషులలో పుణ్యపురుషులు వేరయా' అని కీర్తిస్తూవుంటారు.

* * *

మనకు అంతరాయంలేని మెళకువను కల్పించుటకై మన 'పక్కలో బల్లెం' (పాకిస్తాన్) ఇంకొక పనిచేసింది. అణువున్ముద్దలుకొట్టింది; అణుసందాలకశక్తితో కృషిచేసే సాధనాలను సంపాదిస్తుంది.

మనమిక మన అణుశక్తిని ఏమిచేయవలెననే సంశయంలోపడనక్కరలేదు.

మన ప్రతిష్ఠనూ, అవసరాన్ని దృష్టిలో వుంచుకొని చేయదగిన పనిచేయవలెను.

* * *

సంతానం మన రాజ్యాంగాన్నిగూర్చి చెన్నపురిలో గావించిన ప్రసంగంలోని కొన్నిభాగాలు అందరిదృష్టిని ఆకర్షించినవి. వాటి తాత్పర్యం: అవిచ్ఛిన్నంగా ఏకపక్షం రాజ్యం చేయగల్గితే ప్రజాస్వామికానికి ప్రమాదం తప్పదు.

—తరువాత 8-వ పేజీలో

లోకసంచారి

* చైనా మూర్ఖత్వాన్ని ఓడించడానికి వియత్నాంవిషయంలో జరుగవలసినపని
* యూరప్‌లో సంఘర్షణ తగ్గుతున్నది-అది ఆసియాకు బదలీ ఐనదా?
* టిబెట్ విషయంలో ఆత్మహత్యా సదృశమైన రష్యావిధానం
* రష్యా-చైనాల సైనికసమీకరణ

వియత్నాంలో తప్పొప్పుల పట్టికను నిదానంగా వేయవచ్చును. జినీవా ఒప్పందముప్రకారం లేక సూత్రంగా అంగీకరింపబోయే ఒడంబడిక ప్రకారం రాజీ చేయండి. ప్రస్తుతానికి, ఐరాస కార్యదర్శి విజ్ఞప్తిని మన్నించి, ఆ రంగానజరిగే అమానుషకాండను ఆపించండి. ఇది అత్యవసరం. రాజకీయప్రయోజనాలకోసం అగ్రరాజ్యాల నాయకులు సాంప్రదాయికంగా చేసే పోరాటాల హద్దులన్నీ చెరిగిపోయినవి. ఎందుకోసం, ఎవరికోసం వియత్నాం యుద్ధం జరుగుతున్నదో తెలియని అయోమయావస్థ యేర్పడింది

ఇదివరకే మేము సూచించినాము. ఖ్యాతిలోనుంచి తమశక్తులను మరలించుకుని శాంతికాముకమైన క్రుశ్చేవ్ చరితార్థుడైనట్లే, వియత్నాంనుండి తన సేనలను, నౌకాదళాలను, వైమానికబృందాలను మరలించుకుని ధీరుడైన జాన్సన్ చరిత్రాత్మకమైనఘట్టాన్ని సృష్టించవచ్చును: జాగ్రత్తగా, అట్టి పర్యవసానాన్ని కలిగించే మార్గాన్ని లోకం అన్వేషించవలెను.

అట్టి అన్వేషణలో ప్రథమపాదం పైనిపేర్కొన్న విజ్ఞప్తి. శాంట్‌నా హెట్ ఉవాచ: "ఈ యుద్ధం ఆగిపోవలెను. దానిస్థానే, పోప్ ఆరవపాల్ ఇటీవల చెప్పినట్లు, తక్షణం ఒక యుద్ధవిరమణ ఒప్పందము కావలెను వెంటనే పునరాలోచన, సంప్రదింపులు జరుగవలెను. పిమ్మట శాంతి ఏర్పడవలెను. ఇవి వట్టిమాటలు కావు. ప్రపంచంలో అన్నిధర్మాలను, విధానాలను అవలంబించే కోటానుకోట్ల ప్రజల ఆకాంక్ష యిందుమూలంగా వ్యక్తమైనది. పోరాటంలో మునిగివున్న వారందరి మానసములందు ఈ వాక్యములు పొరకబడవలెను."

ఇంతకుమునుపు, అణ్వస్త్రాలను వియత్నాంలో వినియోగించేదిలేదని అమెరికా ఐరాస ప్రతినిధి గోల్డుబెర్గ్ చెప్పివుండెను. చైనా వియత్నాంకకం యుద్ధాలను సాధించి

—తరువాత 10 వ పేజీలో

నిర్మలవారి క్యాలెండరు
అందరి అందుబాటు కొరకు
ప్రతి 200 గ్రాములు కాఫీపొడి తీసుకొన్నవారు మా రెండు షాపులలో ఎప్పుడైనను 14x22 సైజు క్యాలెండరు అడిగి తీసుకోవలయును డిసెంబరు 15 నుంచి జనవరి 15 వరకు ఆపైన సరుకు వుంటే ఇవ్వబడును.
H.O: నిర్మల కాఫీ వర్క్సు B.O:
ఏ. సి. సుబ్బారెడ్డి పార్కు, ట్రంకు రోడ్డు. తిప్పరాజువారివీధి, నెల్లూరు.

ప్రత్తిపంట : స్వీయానుభవాలు-2

పడమటిగాలి ప్రారంభమయ్యేటప్పటికి కాయలుముదిరేటట్టు ప్రత్తిని వేయాలె

బోదెలమధ్యదూరం 3 అడుగులుంటే మంచిఫలితం

నేను ఫిబ్రవరి 22 తేదిన ప్రత్తివిత్తనాలు వేయించాను. మొక్కలు మొలవని స్థలాల్లో మళ్లీ ఫిబ్రవరి ఆఖర్లో విత్తనాలు గుచ్చిపెట్టించాను. వెంటనే నీరు పెట్టించాను. కాని మొదట మొలిచినంత త్వరితంగా అవి మొలవలేదు. మొదట భూమి పదునులో ఇవ్వడంవల్ల బాగా మొలిచి వుంటవనుకున్నాను. శ్రీ బొజ్జ వెంకట సుబ్బారెడ్డిగారు డిసెంబరు - జనవరులలోనే యీ ప్రత్తిని వేయించారు. జనవరిలోవేస్తే చాల మంచి నిర్ణయాల నెలహో.

ఈ పైరుకాలం షుమారు 5 నెలలుకాబట్టి మనకు జూన్ మొదటివారంనుంచి తొలకరి గాలులు ప్రారంభమై దూదికి చెరుపు చేయవచ్చునని, అలాగా వర్షాలు వడవు కాని దాంవరకు దూది చెడిపోకుండా వస్తుందని సిద్ధాంతం. కృష్ణా, గోదావరి జిల్లాల్లో రైతులు యీ ప్రత్తిని మాగాణిలో వరికోసిన అనంతరం డిసెంబరు-జనవరుల్లోనే వేస్తారు. వారికి వర్షంకూడా మన కంటే కొంచెం ముందుగానే కురుస్తుంది. కోతలుకూడా డిసెంబరులోగా పూర్తిఅయిపోతాయి కాబట్టి వారికది వీలవుతుంది.

కె. బి. 24 వరి అడుగైతే జనవరిలోనే ప్రత్తి వేసుకోడానికి వీలవుతుంది. లేదా మెట్టలో అయినా యిది వీలవుతుంది. శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారి పైరు మే నెలనుంచే పెట్టరంగు, కాపుతగ్గి యెండిపోవ వారం భించినట్లు తెలిసింది. మనకు యీసమయంలో మే నెల మొదటివారంనుండి వడమటి గాలులు ప్రారంభమవుతాయి గనుక ఆ విధంగా జరిగివుండవచ్చును. అప్పటికి వారిపైరు షుమారు 5 నెలలు. పడమటి గాలులకు ముందుకాయలు అంత త్వరితంగా పగలవు. వారికి తగ్గుఫలితం వచ్చే దానికి యిదొక కారణమైవుండవచ్చునేమో.

నా అనుభవంలో గమనించిన ముఖ్య విషయం ఏమంటే - పడమటి గాలులు వీచేంతవరకు కాయలు పనిమీగావుండి, ఎండకాసినా త్వరగా పగలక, పడమటి గాలులు ప్రారంభమైన వెంటనే ప్రత్తికాయలు పగలడం ప్రారంభించి రెండుమూడు కోతల్లోనే చాలా దూదివచ్చింది. నాచేలో ప్రత్తికాయలన్నీ అనాలుగైదు కోతల్లోనే పగిలాయి. అందువల్ల నరిగ్గా పడమటి గాలులు ప్రారంభమయ్యేటప్పటికి కాయలన్నీ ముదిరి వుండేటట్లు యీ ప్రత్తినివేసు కొంటే మన వాతావరణానికి అను కూలంగా వుంటుందనిపిస్తుంది.

నాచేలో మిర్రగావుండి నీరునరిగా పారని ప్రదేశంలో కాయలన్నీ రాలవరకు



శ్రీ ఆల్తూరు కోటారెడ్డి

పడమటి గాలులకుముందే పగిలాయి. పడమటి గాలికి కొరవకూడా పూర్తిగా పగిలిన తర్వాత కాపేలేదు. చెట్లలో అక్కడ బలం లేనట్లు కన్పించింది. పడమటి గాలులకంటే ముందు కాయలు యెక్కువగా పగలాలను కొంటేనిరుతగ్గిస్తేకొంతవరకుమేలు.కాయలు త్వరగాపగిలేదానికి ఎండ ఎక్కువ అవసరం. దూది తీసేటప్పుడుకూడా యెండ ముఖ్యం. మబ్బులుగావుండేటప్పుడు, తొలకరి వానల్లోను కాయలు సరిగా పగులలేదు. రెండుమూడు కోతలదూది కొంచెం రంగుకూడా మారింది. నేను అదూదిని బాగా యెండబెట్టి, యేరించి, శుభ్రపరిపించాను.

నా పొలంలో నాలుగైదు మడవల్లో మిగతా భూమికంటే మిర్రగావుండింది. ఇంకొకటి 5, 6 మడవలు దాలావల్లగా వుండింది. మిర్రుగా వుండేచోటుకు మొదట్నుండీ నీరు సరిగా ఎక్కేదికాదు. పల్లంగావుండేచోట నీరు ఎక్కువయ్యేది. రెండువదేశాల్లోను చెట్లు ఏపుగారాలేదు. మిర్రగావుండినచోట్ల చెట్లు ఎక్కువయెదగక గిటకరించుకొని పోయాయి. కాపుకూడా తక్కువే. పల్లంగావుండిన ప్రదేశంలో చెట్లు ఎర్రబారి కాపు తక్కువైంది. ఈవిధంగా భూమి అంతా వొకే మట్టం (uniform level) గా లేనందువల్ల శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి భూమిలో రెండెకరాలు పూర్తిగా దెబ్బతినిపోయింది. కాబట్టి భూమిఅంతా వొకే మట్టంగా వుండేటట్లు చూసుకోవడం అతి ముఖ్యం. బోదెలు వొకేరకంగా హెచ్చు తగ్గులు లేకుండా ప్రతిచెట్టుకూ నీరు అందేటట్లు నీటికాల్వలు, వుద్దికాల్వలు చేయించుకోవడంకూడా ముఖ్యం.

బోదెకు బోదెకు నడుమ 2 అడుగులు; బోదెకు వొక ప్రక్కగా 9 అంగుళాల దూరంలో విత్తమని మా బుచ్చి వ్యవసాయ శాఖవారి నలహా. ఆ విధంగా బోదెలు చేయించమని మా సేద్యగానికిచెప్పి ముఖ్యమైన పనిమీద నెల్లూరు వెళ్లాను. తిరిగివచ్చిచూస్తే 3 అడుగుల దూరంలో సాళ్లతోలి బోదెలు, కాల్వలుచేసి పెట్టివున్నారు. చూసి కొంచెం గందరగోళం పడ్డాను. డిపార్టుమెంటువారు చూసి చెట్లు సంఖ్య (Population) తగ్గిపోతుందని నిరుత్సాహపరిచారు. తిరిగి మార్చాలను కొంటే మళ్లీ బోదెలంతటన్నూ. డిపార్టుమెంటువారిభయము, నాభయము యేమిటంటే ప్రతి 3 అడుగుల బోదెలు రెంటికి వొక 2 అడుగులబోదెతగ్గుతుందని, అంటే ఆలెక్కనపెకరంమొత్తంలోనిమూడుబాగాల బోదెలలో వొకభాగం తగ్గుతవని అంటే 2/3 ఎకరంలోనే చెట్లు వేయించినట్లవుతుందని నతమతమయ్యాము. పిదప రెండవ వరసలోకూడా చెట్లువేయించండని నలహా యిచ్చారు. నేను డిపార్టుమెంటువారి నలహాకు తలవూపాను. మా సేద్యగాండ్రు తలలూపారు. అదే విధంగా రెండోవక్కన గింజలు వేయించాను- అంటే బోదెలు మూడు అడుగులకు కొంచెంమించి యున్న కొన్నిబోదెల్లో. కొందరు నవ్వారు. తీరా ప్రత్తి కాసికి వచ్చే టప్పటికి అసలు తఫసీలు బయటపడింది. ప్రత్యేకపెట్లా? రెండోప్రక్కనున్న చెట్లను చాల ప్రత్యేకించి వేయవల్సి వచ్చింది. అనుకొన్నంత తృప్తికరంగా బోదెలు తిరుగవేయలేకపోయారు. (ప్రత్యేకం చేయలేక కూడా) రెండో ప్రక్కలో గాని చాలవరకు నరచేయింపగలిగాను. నాకైన ఎక్కువ ఖర్చులలో యిదొకటి.

చెట్లు బాగా పెద్దవైనపిదప చూడగా బోదెలమధ్య 3అ.దూరంకూడా చాలుతుందా

—8వ పేజీలో

కవికోకిల-

శాస్త్రవిహిత విజ్ఞానానికి శ్రీకారంచుట్టిన తెనుగు కవి

నెల్లూరు జయంతి సభలో శ్రద్ధాంజలి

'కవికోకిల' ప్రతిక తెలుగుదేశానికి కవిత్వాన్ని చ్చాడు; మరణించి తెలుగుదేశంలో శాస్త్రశోధనకు, శాస్త్రరచనకు ప్రోత్సాహమిస్తున్నాడు. కవులకు మరణం లేదంటారు. మరణంతర్వాతకూడా జీవించేవారంటారు కవులు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డి అట్లాంటి కవి. కవిగా జీవించాడు, కవిగానే మరణించాడు. మరణించినతర్వాతకూడా కవిగానే జీవిస్తున్నాడు. లేకుంటే, నిన్నగాకమొన్న కవికోకిలవారి 'పానశాల' పదకొండవ ముద్రణకు నోచుకొనివుండదు, జాతి పెదవులపై వారి పానశాలపద్యాలు నర్తిస్తూవుండవు. బహుశః ఇన్ని ముద్రణలకు నోచుకున్న ఆధునిక పద్యగ్రంథాలు పట్టుమని అరడజనైనా వుండవేమో!

కేవలం ఈ వాక్యం అంతమే ఆయన కళాజీవితానికి గీటురాయికాదు. ఈ తెలుగు మాగాణంలో, జడ్డసాయమైన మన గ్రామీణజనంలో శాస్త్రీయదృక్పథం, శాస్త్రవిజ్ఞానం పరిఢవిల్లాలని, పల్లవించాలని ఆయన కలలుగన్నాడు, తపనపడ్డాడు. అయితే జీవించివుండగా ఆ క్షేత్రంలో ఆయన అనుకొన్నంతగా కృషిచేసి చూపలేకపోయాడు. కవిత్వం తనను మరులుగొన్నది. శాస్త్రానికి అనుకొన్నంత దగ్గరగా వెళ్లలేకపోయాడు. బ్రతికున్నంత కాలం చేయలేనిపనిని చనిపోయినతర్వాత చేయాలనుకున్నాడు. చనిపోయినతర్వాతే ఈ కాళకు చేరువగా బ్రతుకాలను కున్నాడు. మరణించినతర్వాతే ఆయన పేరుతో శాస్త్రరచయితలకు, తెలుగులో శాస్త్రరచనోద్యమానికి వొక నజీవ నంకేతంగా నిల్చిపున్నాడు. ఆయన మరణానంతరం ప్రతి నంవత్సరమూ ఒక్కొక్క శాస్త్ర రచయితను నన్మానిస్తున్నారు. ఆయన న్వప్నాన్ని ఆయనకుమారుడు శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి తన కాయకష్టంలా రుజువుపరుస్తున్నారు. ఈనంవత్సరం ఈ కవికోకిల శాస్త్రవిజ్ఞాన బహుమానాన్ని డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తికి ఇవ్వాలని ఎన్నికచేశారు.

కొందరు కవులున్నారు, వాళ్లకవిత్వం వేరు, వాళ్లజీవితం వేరుగావుంటుంది. కవిత్వంలో ఏవేవో ఆదర్శాలు వలుకుతారు. కాని వ్యక్తిగత జీవితంలో వాటికి విరుద్ధంగా బ్రతుకుతారు. కవికోకిల తన గ్రంథాలద్వారా, సాంస్కృతిక వ్యాసం గాలద్వారా కొంతడబ్బు గడించాడు. ఆ డబ్బును బొతికి యీనగదు బహుకార్యులరూపంలో అర్పిస్తున్నారు. ఇది ఎంతో అరుదైనగుణం. "ఆ, ఆయన న్వతహాగా నంపన్నుడు గనుక అవని చేయగలిగాడు లేస్తువు" అని అనిసేయవచ్చు. కాని నేటి



స్వర్గీయ దువ్వూరి రామిరెడ్డి

మనకవుల్లో ఎందరులేరు? న్వతహాగా నంపన్నులు గాకపోయినా, కవిత్వం పేరుతో, సాంస్కృతిక వ్యాసంగాలపేరుతో లక్షలడబ్బు నంపాదిస్తున్నవారు, నంపన్న తను ప్రోగుచేసుకొంటూ కేవలం వ్యక్తిగత దురభ్యాసాలకు, విలాసాలకు ఖర్చుపెట్టా దండుగచేస్తున్నవారు ఎందరులేరు? అభ్యుదయం, అభ్యుదయం అని కవిత్వంలో గావుకేకలుపెట్టిన కవులుకూడా తీరా అ 'అభ్యుదయం' తమవొడిలో వాలినప్పుడు దానిని నంపూర్ణంగా మర్చిపోయినవారు మన ముందరెంతమంది కనపడ్డంలేదు? అ కాదు గుణం వీళ్లలోవిదీ? ఈ కోవకు చెందడు 'కవికోకిల'. పెన్నిపన్ అన్నట్లు- He is a lone star- ఏకైక నక్షత్రం వంటివారు కవికోకిల.

ఇంతకూ అసలు విషయానికొద్దాం. గత ఆదివారం వర్ధమాన సమాజంవారి అధ్యక్షంలో పట్టాభిరామరెడ్డి రీడింగురూం భవనంలో కవికోకిల వైజ్ఞానిక బహుమతి ప్రదానసభ జరిగింది. కవికోకిల వైజ్ఞానిక బహుమాన గ్రహీత డాక్టర్ శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి గారు. కావలికళాశాల ఆర్యూర్ కారకులు శ్రీ కె. వి. రమణారెడ్డి అధ్యక్షత వహించగా శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు కవికోకిల రచనలపై ప్రసంగించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డి స్వాగత వచనాలు పలికారు.

కె. వి. రమణారెడ్డి

శ్రీ కె. వి. రమణారెడ్డి తన ప్రారంభోపన్యాసంలో ఇటీవల పాశ్చాత్యభావ ప్రపంచంలో శ్రీ సి. పి. స్నో లేవనెత్తిన 'టుకల్చర్స్' వివాదాన్ని స్పృశిస్తూ శాస్త్రవిజ్ఞానం, సారస్వతప్రజ్ఞ - వీటిమధ్య నమన్వయసాధన, నమ్యగవగాహన వుండా

—8వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ - నెల్లూరు

టెండరు నోటీసు

సూపరింటెండింగ్ యింజనీరుగారి ఆఫీసులో 19-1-66 తేదిన యీ క్రింది పనులకు కె. టి. ఫారములలో సీల్డు టెండర్లు తీసికొనబడును.

పనిపేరు.	టెండరు దాఖలుమెంట్లు ఖరీదు.	టెండరు దాఖలు మెంట్లు కోరుటకు ఆఖరుతేది.	టెండరు దరావతు రుసుము
(1) నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు స్టాంపుమేయిను ప్రయను అభివృద్ధి పరచుట మరియు - పీలి వాగు హెడ్‌నుండి జంక్షనువరకు బ్లడ్‌బ్యాంకు ఇరువైపులనిర్మించుట.	20-40	7-1-66	రు. 5500/-
(2) నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకుల్లూరు గ్రామముదగ్గర పెన్నానదికి కుడివైపు భాగమునకు రక్షణ కల్పించుట.	20-40	7-1-66	రు. 3500/-

-సి. హెచ్. జగన్మోహనరావు,

సూపరింటెండింగ్ యింజనీరు - నెల్లూరు సర్కిల్ - నెల్లూరు.

బోరణపిటా రు. 5-75 లు మాత్రమే

దయచేసి తీసికోండి

పూర్ణ బిస్కెట్టు ఫ్యాక్టరీ, సుబేదారుపేట, నెల్లూరు



★ వెంకటగిరి సహకార రైస్‌మిల్లు-సహకార మంత్రిచే శంకుస్థాపన
★ పొదిలిలో లారీక్రిందపడి పోలీస్ కానిస్టేబుల్ దుర్మరణం
★ ఇనమడుగులో ఎండ్‌డిక్రాగి యువదంపతుల ఆత్మాహుతి
★ రైలునుండిపడి వాకాడు విద్యార్థి చావు
★ చిరమన సభలో ప్రవచనాలు

వెంకటగిరిలో మంత్రి

వెంకటగిరి సహకార మార్కెటింగు రైస్‌మిల్లుకు సహకారశాఖామాత్యులు శ్రీ తోట రామస్వామిగారు 28 తేది శంకుస్థాపనజేసారు. వారితో జి. వ. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి, శాసనసభ్యులు శ్రీ ఏ. సిద్దయ్యనాయుడు, శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి; శాసనమండలిసభ్యుడు శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, కోవూరు సమితిఅధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి ప్రభృతులుకూడా విచ్చేశారు. విరందరికీ శ్రీయుతులు పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, అల్లం


శ్రీ తోట్ట రామస్వామి

—కొరవ 12 వ పేటిలో



సాక్షాత్తు మంత్రిగారి సమక్షంలోనే ప్రభుత్వం దుమ్మెదులిపేసిన వొక పంచాయతీ సర్పంచ్‌గారు

ఆంధ్ర పంచాయతీరాజ్ మంత్రిగారి తొలిరోజు జిల్లాపర్యటన కనువర్తిపాడు పంచాయతీ వారేర్పాటుచేసిన సభలో ఆ సర్పంచ్ శ్రీ వల్లంరెడ్డి హరిశ్చంద్రారెడ్డిగారి తుపాను వుపన్యాసంతో వరాకాష్టనందు వున్నది. ఈ పర్యటనలో మొట్టమొదటగా కొట్టవచ్చినట్లు కనవడే గమనార్హమైన అంశం- ''జిల్లా తిరుగుబాటు తుపాను'' అనంతరం నూతన నాయకుడు, శా. వ. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తన అవాదిరాజకీయచెలికాడు శ్రీ అనంనంతవ రెడ్డినితోసిరాజని, 'విప్లవ'నాయకులు శ్రీ ఏ.సిద్దయ్యనాయుడు, రేబాలదశరథరామరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, మరికొందరు నమితి సామంతరాజులతో వరివేష్టితుడై మంత్రిగారివెంట పర్యటిస్తూ ప్రజలమందు తన నూతన విలక్షణదర్శన గావించినవీరు- పేర్కొనతగింది. ఇంతకాలం అంటరాయనులకు, యువనాయకులకు మాత్రమే మాత్రం అలవాటు పడిపోయిన జిల్లా వాసులు ఈ అపూర్వ సమ్మేళనానికి, ఈ ప్రొఁగొత్రవమానాయకగణవర్షన దృశ్యాలకు వొక్కసారిగా అలవాటు చేసుకోలేక కాస్తంతసేపు విభ్రమకవడక తప్పిందికాదు

ఈ తొలిరోజు పర్యటన మూడు సమితుల్లో కొనసాగింది-ముందు ఉద్బి సమితిలో, తర్వాత కోవూరు, ఆ తర్వాత వెంకటాచలం సమితిలోని కనువర్తిపాడులో అంతమైంది. జిల్లాలో ఇంతగా రాజకీయరాద్ధాంతంజరిగిన తర్వాత మిట్టిల్లో కొత్తగా తలెత్తిన రాజకీయ గొడవలు ప్రస్తావనకు రాకుండా పోతాయా? వచ్చాయి. కోవూరు సభలో కొంత, ఆ తర్వాత కనువర్తిపాడులో తారస్థాయినందు ఉన్నాయి. కనువర్తిపాడు సభలో సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి రాజకీయ ప్రస్తావన లేవితీసుకొని రాలేదు గాని వొకటి రెండు ఠొంకతిరుగుడు అకోషణలు చేయకపోలేదు. శా. వ. ఛైర్మెన్ బహిరంగ ఆరోపణలే చేశాడు; రేబాల దశరథరామరెడ్డి సొమ్మాంగా చురక తగిలించాడు; నరేయిర కొండయ్యగారు కొంత నితంగా, మాటుగానే పోయాడు; కోరాబత్తిన చిన్నయ్యగారు వారికథ కాలఁడేపంలాగా తందానతాన పాడాడు. ఈ గొడవల్లోకి నేనిప్పుడు వెళ్లదల్చుకోవడం లేదు-నన్ను ఆకర్షించిందల్లా సర్పంచ్‌గారి నిర్భరమైన నిక్కచ్చి వ్యవహారం. అదేమిటో చెప్పమంటారా? వినండి.

సభ యిక నుఖాంతం కాబోతుందనగా సర్పంచ్ శ్రీ హరిశ్చంద్రారెడ్డిగారు వందన సమర్పణచేస్తూ ప్రభుత్వంమీద వొక వరమ లక్షాకరమైన 'చార్జిషీటు' లాంటిది చాలు

—కొరవ 11.వ పేటిలో

జిల్లాకాంగ్రెస్ విప్లవానంతర వినూతనాధ్యాయం


పంచాయతీరాజ్యం మంత్రి పర్యటన

తిరుగుబాటు నాయకుల సమైక్య సామూహిక ప్రదర్శనం


డాక్టర్ లక్ష్మినరసయ్య

జిల్లా కాంగ్రెస్ విప్లవానంతరం తిరుగుబాటువర్గం మంది ప్రదర్శననే చేసింది. పంచాయతీరాజ్య శాఖామాత్యులు డాక్టరు ఎం. ఎల్. లక్ష్మినరసయ్యను ఆహ్వానించి తమ అధ్వర్యంలో, తమ ప్రాంతాలలో కార్యక్రమాలు ఏర్పాటుచేసి ఒక వూపు కలుగజేసింది. లక్ష్మినరసయ్యగారికి ముందు సహకారమంత్రిగారు వచ్చారు. వారి కార్యక్రమం పూర్తిగా వర్గపరంగా జరగపోయినా, దాన్ని ఈ వర్గం వారు కొంతవరకు వినియోగించుకున్నట్లే వున్నారు. లక్ష్మినరసయ్యగారి కార్యక్రమం వర్గపరంగా కుండనమైక్యంగా, సామూహికంగా ప్రతి సభలోను పాల్గొనడం, వుపన్యసించడం జరిగింది. జిల్లాలో బలంకుబడికి జీవం వచ్చింది. జిల్లాలో బలంకుబడికి జీవం వచ్చింది పంచాయతీరాజ్యం. ఆ పంచాయతీరాజ్యం మంత్రినే తీసుకొనివచ్చి తమవాదంపించుకోవడం కొత్తవర్గానికి క్రొత్త వూపునే

—కొరవ 12-వ పేటిలో



★ సహకారమంత్రి- తనభాబ్యాంకు సభ
★ హైకోర్టు స్టే: లింగసముద్రం బస్ నిలుపుదల
★ కోర్టు తీర్పులు
★ పెళ్ళూరు మానభంగం
★ రోటరీ సభ

ఎమ్మిలేరు వంపింగుస్కీమ్‌క్రింద దీర్ఘకాలిక రుణములిమ్ము కార్యక్రమానికి శ్రీ డాక్టా వెంకురెడ్డి (రావర్ల) అను రైతురు మొదటి చెక్కును బహూకరించుటద్వారా, సహకారశాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం జరిపారు. ఐంగోలు భూమితసభాబ్యాంకు ఆవరణంలో జరిగిన ఈ సభకు జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ రౌండా నారపరెడ్డి అధ్యక్షత వహించారు. బ్యాంకుఅధ్యక్షుడు శ్రీ చేవరవల్లి పోలిరెడ్డి మంత్రికి, అహూతులకు స్వాగతంపలికారు.

సభాధ్యక్షుడు శ్రీ నారపరెడ్డి ప్రసంగిస్తూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద దినుకొండ, పల్నాడుతాలూకాలలో వచ్చే సంవత్సరం ముగురు 5 లక్షల ఎకరాలు పాగుకానున్నదికాబట్టి, సహకారశాఖవారు రైతులకు ఋణాలు మంజూరుచేయవలసి వుంటుందనిచెప్పారు. భూమితసభాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ పోలిరెడ్డిగారు మాట్లాడుతూ అనేకవిషయాలను ప్రస్తావించారు. ఎమ్మిలేరు వంపింగుస్కీమువలన నంతరాపూరునుండి కనువర్తివరకు కృష్ణకాలువగట్టున వున్న భూములను వంపుసెట్లద్వారా సాగుచేసే సౌకర్యంకలుగుతుందని; 91 చదరపుమైళ్లకు మొత్తంగా 1,40,640 లు మంజూరుచేయడం జరిగిందనిచెప్పారు. అవ్వదరాబాస్తుల పరి

—కొరవ 11-వ పేటిలో

వేలము నోటీసు

ఒంగోలు డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో

O. S. No. 344 of 1956. E. P. No. 140 of 1965.

(2) వాటిలాల వెంకటసుబ్బయ్యశాస్త్రి వగైరా—డిక్రీహోల్డర్సు.
(1) మొలకలపల్లి నాగన్న వగైరా —జెడ్జిమెంటు డెటర్సు.

1-వ వ్యక్తివాది తాలూకు స్థిరాస్తి యిస్తిహారు యాలము జాబితాः- ఒంగోలు తాలూకా, వల్లూరు శివారు, సూరారెడ్డిపాలెం గ్రామములోः-

(1) నె. 1307 రు వట్టా నర్వే నె. 323-13 రు, యు 1-58 శెంట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] దొంక [ద] మొలకలపల్లి సీతారామయ్య వగైరాలు [ప] మొలకలపల్లి కిష్ణయ్య [వు] మొలకలపల్లి సుబ్బయ్య వగైరాలు నర్కారుపాట రూ. 1000/- లు.

(2) నె. 1307 రు వట్టా నర్వే నెం. 749-4 రు, యు 0-56 శెంట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] నుంకర అదెన్నభూమి [ద] మలినేది వీరయ్య [ప] మొలకలపల్లి వెంకయ్య [వు] మొలకలపల్లి వెంకమ్మ న. పాట రూ. 500/- లు.

(3) నె. 1307 రు వట్టా నర్వే నె. 331-4 రు, యు 0-78 శెంట్లు మాగాణిభూమికి హద్దులుः- [తూ] మొలకలపల్లి వెంకటశేషయ్య వగైరా [ద] మంచు వెంకమ్మ [ప] మొలకలపల్లి వెంకమ్మ [వు] మొలకలపల్లి వెంకయ్య నర్కారుపాట రూ. 800/- లు.

(4) నె. 1194 రు వట్టా నర్వే నె. 810-5 రు, యు 1-20 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] పాలిమేర [ద] మొలకలపల్లి వెంకయ్య [ప] తాళ్లూరి చంద్రయ్య [వు] నలమోతు ఆదిశేషు. నర్కారుపాట రూ. 400/- లు.

(5) డిటో వట్టా నర్వే నెం. 688-5 రు, యు 2-58 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] మొలకలపల్లి ఆదెన్నవగైరా [ద] బిక్కి జాలయ్య [ప] పిల్లుట్ల నరసింహ్మయ్యవగైరాలు[వు]దామచర్ల వెంకటసుబ్బారావు. న. పాట రు. 900/-

(6) డిటో వట్టా నర్వే నె 256-3 రు, యు 2-04 ట్లు మాగాణి భూమికి హద్దులుः- [తూ] మొలకలపల్లి వెంకటసుబ్బయ్య [ద] వంటకాల్వ [ప] మైల వరపు జానికిరామయ్య వగైరాలు [వు] టంగుటూరి వెంకటసుబ్బారావు. నర్కారుపాట రూ. 1000/- లు.

(7) డిటో వట్టా నర్వే నె. 336-5 రు, యు 0-70 శెంట్లు.
(8) డిటో వట్టా నర్వే నె. 336-6 రు, యు 0-28 శెంట్లు.
నర్కారుపాట రూ. 500/- లు. వెరశిः- యు 0-98 శెంట్లు మాగాణి. నర్కారుపాట రూ. 200/- లు.

భూమికి హద్దులుः- [తూ] చుంచు వెంకటసుబ్బయ్య [ద] అల్లూరి సుబ్రహ్మణ్యం [ప] పంటకాల్వ [వు] మొలకలపల్లి వెంకయ్య వగైరాలు.

(9) నెం. 776 రు వట్టా నర్వే నె. 621-4 రు, యు 0-66 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ - ద] పొల్లుకట్ట [ప - వు] మొలకలపల్లి వెంకయ్య వగయిరాలు. నర్కారుపాట రూ. 400/- లు.

(11) డిటో వట్టా నర్వే నె. 714-4 రు, యు 1-15 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] మొలకలపల్లి వెంకయ్య వగైరాలు [ద] వేదవల్లి వెంకయ్యశెట్టి [ప] నుంకర అదెన్న [వు] దొంక. నర్కారుపాట రూ. 400/- లు.

(12) డిటో వట్టా నర్వే నె. 807-2 రు, యు 1-80 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] వాగు [ద] చుంచు పెద్దన్న [ప] దొంక [వు] నారాదాగయ్య భూమి. నర్కారుపాట రూ. 500/- లు.

(13) డిటో వట్టా నర్వే నె. 815-3 రు, యు 1-32 ట్లు మెట్టభూమికి హద్దులుः [తూ] మొలకలపల్లి పోలయ్య [ద] కాళ్ళూరి వెంకటసుబ్బమ్మ [ప] దొంక [వు] మొలకలపల్లి వెంకటసుబ్బయ్యవగైరా. నర్కారుపాట రూ. 400/-

(14) డిటో వట్టా నర్వే నె 826-1 రు, యు 2-62 ట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] దొంక [ద] మొలకలపల్లి వెంకటసుబ్బయ్య వగైరాలు [ప] నిండ్రం వెంకయ్య వగైరా [వు] వాగు. నర్కారుపాట రూ. 860/- లు.

(15) డిటో వట్టా నర్వే నె. 416-3 రు, యు 0-90 ట్లు మాగాణి భూమికి హద్దులుः-[తూ]రైలురోడ్డు [ద] మైనంపాటి నరసింహ్మారావు [ప] మొలకలపల్లి వెంకయ్య [వు] మొలకలపల్లి అదెన్నకుమార్డు వెంకయ్య. న. పాట రూ. 600/-

(16) నె. 1216 రు వట్టా దాఖలా నర్వే నె. 733-3 రు, యు 1-38 శెంట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] సోమేపల్లి శేషమ్మ[ద] నారా చిన్నయ్య వగైరా [ప-వు] మొలకలపల్లి వెంకయ్య. నర్కారుపాట రూ. 600/- లు.

(17) నె. 1222 రు వట్టా దాఖలా నర్వే నె. 792-1 రు, యు 1-53 శెంట్లు మెట్టభూమికి హద్దులుः- [తూ] దొంక [ద] వేముల పెదకోటయ్య [ప - వు] వాగు. నర్కారుపాట రూ. 700/- లు.

వేలము వాయిదా 31-1-66 తేది. ఫర్దర్ హియరింగు 7-2-66 తేది.

—వై. గోపాలకృష్ణమూర్తి - డిక్రీహోల్డరు అడ్వకేటు.

నెల్లూరు వులుపులు

విక్రమార్కుడు

న్యాయుడుగారికి ప్రమాదం తప్పింది!

మున్సిపాలిటీల మంత్రి శ్రీ యస్. వెంకటరామనాయుడుగారు గత ఆదివారము నెల్లూరుకు వచ్చి హైదరాబాదుకు పోవడంలో, సోమవారం వుదయం విజయవాడ నమీపంలో వారు ప్రయాణిస్తున్న కారును ఎదురుగావస్తున్న లారీ ఢీకొనడంతో వ్యవహారం తిరోగతిలోనై, నిరపాయంగా తప్పించుకొని, వేరొకకారులో వ్యయాణం కొన సాగించారట. వారు ఆదివారమునాడు నెల్లూరునుండి శ్రీ జి. వెంకయ్యనాయుడు కారులో ఒంగోలువరకు పోయి, అచ్చట నుండి ఆటోలిఫ్ట్ వాహనంలో విజయవాడ చేరి, అచ్చటున్న తనకారులో సోమవారం ఉదయం 6 గంటలకు విజయవాడలో బయలుదేరారని, 6-30 గంటలకు, అంటే అరగంటలో, ఈ ప్రమాదం నంభవించిందని తెలుస్తున్నది. కారుకుతప్ప, కారులోని యింకెవ్వరికీ దెబ్బలులేదు.

నాయుడుగారు పూర్వం ఈ విధమైన పెద్ద ప్రమాదాలను మాడింటిని నిరపాయంగా తప్పించుకున్న అదృష్టవంతుడు. ఒకసారి నాయుడుగారు ప్రయాణంచేస్తుండిన కీవును ఒకబస్సు గుద్దుకుంది. ఇంకోసారి జి. వి. ప్రాజ్ తల్లడిల్లిందులైంది. ఇంకోసారి కారులోపోతుంటే ఉలవపాడు నమీపంలో రోడ్డుపతిలో పడిపోయింది. మూడూ పెద్ద ప్రమాదాలే. ఒక్క దానిలోనూ చిన్న దెబ్బకూడా తినలేదు. నాయుడుగారు యెవ్వరూ యెందులోనూ దెబ్బతినరు.

నిరపాయంగా గండం తప్పించుకున్న శ్రీ నాయుడుగారిని అభినందిస్తున్నాము.

విందు

న్యాయవాది, శ్రీ వెంకురామానాయుడుగారి వద్దకుడు శ్రీ జి. వెంకయ్యనాయుడు గత ఆదివారం మధ్యాహ్నం శ్రీ నాయుడుగారికి నెల్లూరులో తనయింట విందుచేశారు. మాంసాహారులు విందుకు మంచి న్యాయం చేకూర్చారు.

విందుకు వచ్చినవారిపేర్లు ఎక్కడివ్వమంటారు? తిరుగుబాటు నాయకులు, వారి నంబంధీక నమితి ప్రెసిడెంట్లు, కానక మండలి నభ్యులు 'వుల్ అండ్ వెన్స్'. ఇక అతెగలోకిరాని వేమారెడ్డి శ్రీనివాసులరెడ్డి, వెంపాడ రామిరెడ్డి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, రామిరెడ్డి దశరథరామరెడ్డి, పెళ్లకూరు రామచంద్రారెడ్డి, కొందరు అధికార్లు వున్నారు. శ్రీనివాసులరెడ్డి-చంద్రశేఖరరెడ్డిగారలు కూడాదావు భాయ్‌భాయ్ అయినట్లేనా?

జిల్లాస్థాయి పరిస్థితుల పరిశీలనకు సంఘం

జిల్లాలోని మెట్టకాలాకాల పైర్లపంటల పరిస్థితి; నహాయ కార్యక్రమాలు మున్నగు అన్నివిషయాలు విచారించి, ప్రభుత్వానికి నివేదించి అవనర నహాయాన్ని పొందుటకు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు-శ్రీయుతులు చంద్ర శేఖరరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, కాటూరు నారాయణస్వామి, జి. ని. కొండయ్య, పి. సిద్దయ్యనాయుడు గార్లతో వొక నంఘాన్ని నియమించారు.

వారు 1 తేది మ. 1 గంటకు కావలి, సా. 5 గం. కందుకూరు; 2 తేది మ. 12 గంటలకు పొదిలి, 3 గం. దర్శి, రాత్రి 7 గం. కనిగిరి; 3 తేదిమ. 12 గం. విజయమూరు, 4 గం. అత్మకూరు నందర్శిస్తారు. అయానియోజక వర్గాల, ప్రజాప్రతినిధులు తమప్రాంత పరిస్థితులను కమిటీకి నివేదించవలసిందిగా శ్రీ చంద్రశేఖరరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారుకూడా ఈ నంఘంతో పాటి పర్యటిస్తారు. ప్లోరిన్ నివిక్షిప్రాంతాల నహాయ కార్యక్రమానికికూడా ఈ నంఘం వుపక్రమిస్తుందట.

శ్రీ బచ్‌రాజ్ వ్యాస్

భారతీయ జననంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నెల్లూరుకురాగా, 25 తేది క్యాంటీ అవరణంలో, కాననమండలి నభ్యుడు శ్రీ వై. ని. రంగారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగనభ జరిగింది. శ్రీ వ్యాస్ పాకిస్తాన్ విషయంలో భారతప్రభుత్వ నాంత్వన విధానాన్ని నిశితంగా విమర్శించారు. ఈ నందర్భంలో జిల్లా జననంఘ కార్యవర్గ నమావేశము; శ్రీ వ్యాస్ గౌరవార్థం అల్పాహారవిందుకూడా జరిగాయి. జిల్లా జననంఘంవారు చేసిన తీర్మానాల్లో ముఖ్యమైంది-జిల్లో వియ్యం 84 పైనల రమ్మిన ప్రైవేటు వర్తకులను శిక్షించిన ప్రభుత్వం, ఇప్పుడు 86 పైనలకు అమ్మడం అన్యాయని పేర్కొంటూ, ఈ విషయంలో హైకోర్టులో రిట్ దాఖలుచేయుటకు నిర్ణయించింది.

జిల్లా జననంఘ కార్యవర్గానికి శ్రీ వై. ని. రంగారెడ్డి అధ్యక్షుడుగా; శ్రీయుతులు పొన్నలాడ శ్రీనివానులురెడ్డి, గాజులవల్లి ఆదిశేషశర్మ ఉపాధ్యక్షులుగా; శ్రీ డి. జయప్రదరావు కార్యదర్శిగా; శ్రీయుతులు వెనుమల్లి గోపాలరెడ్డి, వెంకటసుబ్బయ్య సహాయకార్యదర్శులుగా; శ్రీ నాతా వెంకట శేషయ్య కోశాధికారిగా ఎన్నుకోబడినారు.

కవి సన్మానము-నాదస్వర కచ్చేరి

'యువభారతి' అధ్వర్యంలో, జనవరి 4 తేది సాయంకాలం వురమందిరంలో కవినన్మానము; వాదస్వర విద్వాంసులవతి శ్రీ షేక్ ఆదంసాహెబుగారి నాదస్వరకచ్చేరి వుంటాయని కుమారి పి. వసుంధరగారు తెలియజేస్తున్నారు.

ఘంటసాల సోదరుల కాలధర్మం

విఖ్యాత చిత్ర నిర్మాత-దిర్శకుడు స్వర్గీయ ఘంటసాల బలరామయ్యగారి అన్న శ్రీ సూర్యరామయ్య (70) 30 తేది; తమ్ముడు శేషాచలం (65) 28 తేది కాలధర్మంచెందారు. శేషాచలం అనారోగ్యంతో వుండి మద్రాసులో మరణిస్తే, సూర్యరామయ్య హృదయ బలహీనమగిపోయి నెల్లూరులో హఠాత్తుగా చనిపోయాడు.

వీరికుటుంబాలకు మా సానుభూతి.

గ్రాడిజ్ తాళాలు

15 రోజులక్రితం ఒక గ్రాడిజ్ తాళాల గుత్తి స్టోకావున్ పేటలో దొరికిందట. నర్మల కాపీవారిని కలుసుకోండి.

నెల్లూరు బజారు

మొంగొలుకులు వుట్టి (8½ క్వి.)		450-00
తి. వి. 24	"	400-00

సోదరా బాధులేఖ

(మొదటి పేజీ తొరవ)

గాని మరొకటికాదు.

ఇక ఇక్కడ బాధ్యతరల విషయపరిస్థితుల ఆలోచన ఈవిధంగావుంది:

ప్రస్తుత రాష్ట్రనాయకత్వం తన జిల్లాలోనే తనకు వ్యతిరేక వైఖరులకు నహాయ ప్రోత్సాహాలనిస్తున్నది కనుక 'వి. ని.' చెప్పి నంజీవయ్యవర్గంలో చేరి పోకారనుకోవడం పొరపాటు. వైగా రామచంద్రారెడ్డి ప్రభృతుల నహాయంతో నంజీవరెడ్డిగారినే మళ్ళీ రాష్ట్రరాజకీయాలలో ప్రవేశపెట్టేప్రయత్నం చేస్తారు. ఈపాటికే ఈ విషయాలన్నింటిని నంజీవ రెడ్డిగారికి విన్నవించివుంటారు; నంజీవ రెడ్డిగారువచ్చి నాయకత్వం చేబట్టకపోతే, గత మూడునంవత్సరాల్లో ఆయన సాధించిన ఐక్యత అన్నగిల్లి, ఎన్నికలముందు రాష్ట్రకాంగ్రెసులో శీఘ్రమైనచీలికలు ఏర్పడ్డాయి. ఇది నంజీవరెడ్డిగారి భవిష్యత్తుకు కూడా హితమైనదికాదు.

నెల్లూరుజిల్లాలో 'వి. ని.' వలుకుబడి ఇప్పుడు నన్నగిల్లివుండవచ్చునుకాని రాష్ట్ర స్థాయిన ఆయనపరిస్థితి నిర్లక్ష్యించదగినది కాదు. 'వి. ని.', నూకల రామచంద్రారెడ్డి కలిస్తే, మరి నలుగురు మంత్రులను-బలరామిరెడ్డి, పి. వి. నరసింహారావు, చల్లవల్లి, ఎం. ఆర్. అప్పారావు- చిల దీయగలరు.

నంజీవరెడ్డిగారి బలంలేకుండా బ్రహ్మానందరెడ్డిగారి బలమేమిటో అర్థంకాదు. కొత్తగావచ్చిన టి. వి. రామవులు, చెంచురామానాయుడు మినహా. డాక్టర్ లక్ష్మీనరనయ్య, వి. వి. గురుమూర్తి వీనాటి కైనా నంజీవరెడ్డిగారి అనుచరులే. చెన్నారెడ్డిగారుమాత్రం నంజీవరెడ్డిగారిని ఎదిరించగలరా?

నంజీవరెడ్డిగారి జాతకానికి ఈ రాష్ట్ర రాజకీయ పరిస్థితికీకల అవినాభవ నంబంధం అందరికీ తెలిసిందే. శ్రీకాకుళం జిల్లా వర్యటన నందర్భంలో వారీ విషయాన్ని వదేవదే పేర్కొనడంచూస్తే, ఢిల్లీ నుంచి మకాం మార్చడానికి అయనొక సాకుకోసం వెతుకుతున్నట్లు కనిపిస్తుంది.

ప్రదేశ్‌కాంగ్రెసు దినవత్రిక "అంధ్ర జనత" కథనం ప్రకారమైతే, కేంద్ర మంత్రివర్గంనుంచి అయన తప్పుకొనడానికి వుక్కు కర్మాగారం వథకం ఒక సాకు కావచ్చును. ఈ ఐదవ వుక్కుకర్మాగారం నెలకొల్పడంలో అంధ్రకు అన్యాయం జరుగుతేమాత్రం తాను శాస్త్రిగారి మంత్రివర్గంలో ఉండబోవడం లేదని నంజీవరెడ్డిగారు తమ ప్రనంగాల్లో చెప్పారట. ఇది బాలా బాధాకరమ్యంతో అన్నమాట అని చేరే చెప్పనక్కరలేదు. ఇటీవల ఢిల్లీ నుంచి వస్తున్నవార్తలనుబట్టి అనలు ఐదవ ఉక్కుఫ్యాక్టరీ అంటూ నాల్గవ ప్రణాళికలో ధనాభావం కారణంగా వుండకపోవచ్చును. కనుక విశాఖలోనేకాక మరెక్కడకూడా ఇంత భారీఎత్తున వుక్కు కర్మాగారమంటూ వుండదేమో.

ఈ కారణాలవల్లనే విశాఖలో యీ పరిశ్రమను నెలకొల్పకపోతే నంజీవరెడ్డి గారు రాజీనామా నివ్వనవనరంలేదు. కాని విశాఖలోకాక మరోరాష్ట్రంలో ఎక్కడైనా ఐదవ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పాలని భారతప్రభుత్వం నిర్ణయిస్తేనే వారి రాజీనామా ప్రనక్తివస్తుంది. ఐతే ఈ ఐదవ ఉక్కుఫ్యాక్టరీకి, సేలంలో ప్రత్యేకరక మైన ఉక్కుతయారీకి ఉద్దేశించి పెట్టబోతున్న ఫ్యాక్టరీకి నంబంధంలేదని ముద్రాను ప్రభుత్వం వెలిబుచ్చుతున్న అభిప్రాయ మిక్కడ గమనార్హమైనది.

ఈ "ఉక్కు" రాజకీయాలేమైనప్పటికీ మన రాష్ట్రంలో నాల్గవ సాధారణ ఎన్నికల వాతావరణ మప్పుడే వీర్పడినట్లున్నది. ఈ "వర్షాభావం, కరువు" పరిస్థితి వుద్యమా అని మన నాయకులకుజిల్లాల్లో పర్యటించేటందుకు ఒక సాకు లభించింది. నంజీవయ్య రఘురామయ్యగారు జనవరి 4 నుంచి నెల్కొరుజిల్లాల్లో పర్యటిస్తూ వుంటే, నంజీవరెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డి, "వి. ని.", తిమ్మారెడ్డిగార్లు రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన కూడా జనవరి 4 ననే ప్రారంభమవు తుంది. కాని 10 రాత్రికే ముగుస్తుంది. కాగా నెల్లూరుజిల్లాను ఈ పర్యటనలో చేర్చడంలేదు. ——

అక్కసు పెళ్లగ్రక్కి లాభంలేదు
ఆత్మవిమర్శ అవసరం

తప్పు ఎవరిది? లోపం ఎక్కడ?

(మా రాజకీయ పరిశీలకుడు)

మామూలు తప్పకుండా మేము నెల్లూరు ముచ్చట్లని, వల్లెలని, ఇవని అవని ఇవ్వడమేకాని; వాలుగువారాలనుండి మాపాఠకులుమాత్రం జిల్లారాజకీయాలకు నంబంధించిన వార్తలుతప్ప ఇంకేపీ చదివేస్థితిలో వున్నట్లు కనపడడంలేదు. అందుకే ఈ వ్రస్తాన. అనలు జిల్లా రాజకీయ వరిణామాలనుగూర్చి మాఅభిప్రాయాన్ని మాదు వారాలక్రితమే వ్యక్తించేద్దామనుకున్నాము. కాని, అకల్లోలంలో ఈ గందరగోళం ఒకటెందుకని వాయిదా వేసుకున్నాము.

చంద్రశేఖరరెడ్డి తిరుగుబాటు జేసినందుకు అతనిని నిందిస్తున్నారు, వ్యతిరేక ప్రచారం జేస్తున్నారు, అతనిని ద్రోహి అంటున్నారు, అవకాశవాది అంటున్నారు, విశ్వాసఘాతకుడంటున్నారు, రాజకీయ వ్యభిచారి అంటున్నారు, పాలుత్రాగిరొమ్ము గ్రుద్దినవాడంటున్నారు... తిట్టడానికి ఎన్నిమాటలున్నాయో, అన్ని మాటలతోనూ తిడుతున్నారు. ఆస్వేచ్ఛ వారిదుంది. దాన్నిప్రశ్నించడానికి ఎవ్వరికీ హక్కు లేదు. ఐతే, ఈతిట్లేవాళ్లగతవదిహేనేళ్ల జిల్లా రాజకీయాలను ఒక్కసారి వెనుకకు తిరిగిచూచి, పర్యాలోకనంజేసి, అతర్వాత ఆరోపణలుచేస్తే బాగుండును. అలాజేస్తే ఈ ఆరోపణలన్ని ఒక్క చంద్రశేఖరరెడ్డిపై వర్తింపజేయడం అనుచితమని గ్రహించివుండేవారు. చంద్రశేఖరరెడ్డి ఈనాడు వేరుబడివుండవచ్చుకాని, నిన్నటివరకు అందులోనివాడేకదా! ఆ రాజకీయ విద్యలన్నీ చూచినవాడేగదా! అలాంటివ్యక్తి ఒకేపైఖరికి, ఒకేవిధానానికి, ఒకే రాజకీయ తంత్రానికి ఒకర్నివదలి ఇంకొకర్ని నిందించడం ఏమిన్యాయం? ఇంతకాలం రాజకీయాలలోవుండి, గత నంఘటనలన్నిటికి ప్రత్యక్షసాక్షియై, తానురాజకీయంగా బొరపాటువడిక్రిందపడితే లోకం తనను అవ్యక్తుడంటుందనే భయం చంద్రశేఖరరెడ్డిలో వుండదా? అందుకే తాను నమయనందర్భాలుచూచి, ముందుజాగ్రత్త పడినానని చంద్రశేఖరరెడ్డి బహిరంగంగానే చెప్పుకుంటున్నాడు.

చెప్పదలచుకున్న విషయం వదలి, ప్రక్కదారి వట్టింది నావ్రాత. అనలు విషయం ఏమిటంటే, చంద్రశేఖరరెడ్డిగారు నరే స్వార్థపరత్వంతో ద్రోహానికి పాల్పడినాడనుకుంటాము. శ్రీ సిద్దయ్యనాయుడుగారు చాల పాతనాహచరుడు, అనుచరుడు, విశ్వాసపాత్రుడు, నమ్మినబంటు. మైకాధనాఢ్యులెవ్వరూ దొరకనప్పుడు, గూడూరులో వి. ని. మనిషిగా గట్టిగా నిలబడిన వ్యక్తి. ఇంత చిరకాలస్నేహ సాన్నిహిత్యాలను ఒక్కసారి త్రెంచుకొనివారు ఎందుకు బయటపడినారు? శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారు కేవలం తమ రాజకీయ అధిక్యానికి, వ్యతికా రేవ్యక్తు వుపయోగపడినవ్యక్తి. కేవలం తమ వలుబడితో కానవనభ్యుడైనవ్యక్తి. తమకు శాశ్వతంగా ఋణవడి వుండవలసినవ్యక్తి. వారెందుకు ఇంతలోనే విడవడినారు? శ్రీ ఎన్. వి. కృష్ణారెడ్డి తమ స్వంతబలంతో, వలుకుబడితో కానన మండలి నభ్యుడుగా చేయబడినవాడు. తమ అభిమానానికి అత్యంతంగా పాత్రమైనవాడు. ఇంత స్వల్పవ్యవధిలో వ్యతిరేక కూటమిలో చేరవలసినఅవనరంవారికివిధి వచ్చింది? ఇక పెద్దమనిషి చెంచురామానాయుడుగారున్నారు. పరిజ్ఞానమయంలో అత్మకూరులో తమ వ్రతిష్ఠను కాపాడిన వితువతినాయుడుగారున్నారు. ఇలాంటి వారింకెంతమంచో వున్నారు. వారందరూ ఈనాడు తమకు ఎందుకు వ్యతిరేకులు కావలసివచ్చింది? వీరందరూ ద్రోహచింతతోనే పోయారా? స్వార్థమే వీరి ఎడబాటుకు కారణమా? అప్పుడప్పుడు విడివిడిగా దీలిపోయిన వీరందరూ ఈనాడు ఎందుకు వీరం కావలసివచ్చింది? వీరందరి చేతులనూ కలిపిన కారణమేమిటి?

తిరుగుబాటు చేసినవారిని నిందించేముందు, వారిమీద అక్కసు వెళ్ళగక్కేముందు; ఈ తప్పు యెవరిదో, అ లోపం యెక్కడున్నదో ఒక్కసారి అత్మవిమర్శచేసుకోడం నమంజనంగా వుంటుందని మనవిజేయడమే ఈ విషయ వరిశీలనలో మా వుద్దేశ్యం.

వెంకటాచలం ఎన్నిక

ఇందుకూరుపేట – వెంకటాచలం నమితులలోని పంచాయతీఅధ్యక్షుల ప్రతినిధిగా లోకల్ లైబ్రెరీ అథారిటీకి 30 తేది వెంకటాచలంలో ఎన్నికజరిగింది. మేము గతవారం చెప్పినట్లు వెంకటాచలంనమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారే పోటీలేకుండా ఎన్నుకోబడినారు. అనంవారి వర్గీయుడైన శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డి దశయ్యపేరు ప్రతిపాదిస్తే, వ్యతిరేకవర్గీయుడైన శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి బలవరచాడు. 100 మంది అధ్యక్షులకుగా 77 మంది హాజరైనారట.

దశరథరామరెడ్డి తమ అభ్యర్థి అనంవారివర్గం ఇందుకూరుపేట నమితిలో చెప్పారట. ఆ విధంగా చెప్పకుంటున్నారని వ్యతిరేకవర్గీయులెవరో దశయ్యనడిగితే, మీరూ మీ వర్గీయుడని చెప్పకోండి అని అన్నాడట. మాకు తెలిసి దశయ్య ఈనాటివరకు విరంగూవూనుకోని స్వతంత్రుడు. చేవటి నంగతి మనంకాదు, కాలం చెప్పాలె.

ఈ ఎన్నికలో అనం వర్గీయులు ఇందుకూరుపేట నమితిలో తమ బలం ఎంతో చూచుకోడానికి, చూపించుకోడానికి అవనరంవుండి, నమీకరించి, సామూహిక ప్రదర్శనం జరిపించారనుకోండి; వారి వ్యతిరేక వర్గీయులకు ఆ అవనరం ఏమి కలిగింది? అనంవారి వర్గీయులు తీనుకపోయిన వారిలోని ఒక పంచాయతీ అధ్యక్షుడన్నారు – "ఇప్పుడు పోటీలేదు, గీటీలేదు. అయివంటప్పుడు ఎవరుమాత్రం అనవనరంగా యివ్వడు ఎందుకు బయటపడుతారు? నమయము, నందర్భము వచ్చినవుడు ఎటూతప్పదు. ఇప్పుడేయీ విధంగా కాదించడం యెందుకు?" అన్నాడు. నిజమేకదా!

తొలిఘర్షణను నివారించి లైబ్రరీఅధారిటీకి యెన్నికైన శ్రీ దశయ్యకు మా అభినందనలు.

వెంకటగిరి రాజకీయాలు

వెంకటగిరి నంస్థానంవారు జిల్లారాజకీయాలకు నంబంధించి చంద్రశేఖరరెడ్డి వర్గీయులేనని ధృవవడింది. మరి స్థానికంగా? ఇంకా పొత్తుపానగలేదని మేము అర్థంచేసుకున్నాము. రాజకీయాలలో మునిగితేలేవారికి క్షణికమార్పులు పెద్దవిషయాలు కావు. యువరాజా లు రాజకీయాలలో యింకా ఆరితేరు కా లేదు. స్థానికంగా వారి నమస్యలు వారికున్నవి; వారి భయనందేహాలు వారికున్నవి. వరస్పర అవగాహనమీద, చేతలో రుజువయ్యే నమ్మకాల వైఖరులమీద భవిష్యత్ నంబంధాలు అధారవడి వుండవచ్చు. —మా రా. వ.

సామూహిక ప్రదర్శనం

(ప వ జే జి కొరవ)

యిస్తుంది. బలహీనవర్గాలు రాజకీయవాదులకు వ్యతిరేకించే వ్యక్తులలో మంత్రుల వర్యటనలు ప్రధానంగదా!

డాక్టరు లక్ష్మినరసయ్యగారు 28 తేది శి. దిగారు. తిరుగుబాటువర్గ నాయకులందరూ ఘనమైన స్వాగతమిచ్చారు. మంత్రిగారు శి. వ. గెస్టు హౌస్‌లో అర్ధ గంటసేపు గడపి, చెంటనే పర్యటనకు బయలుదేరారు.

మొదటినభ బుచ్చినమితి అధ్యక్షునిన్యగ్రామమైన పెనుబల్లిలో. తిరుగుబాటు అధ్యక్షులలో సీకారకుగదా. రక్షిత మంచినీటి పథకానికి పునఃప్రారంభోత్సవం. ఈ గ్రామానికి యిది జీవన్మరణ సమస్య. దీన్లో ఒక్క చుక్క మంచినీళ్లుదొరకవు గ్రామస్థులలో అర్థిక అవగాహనాస్థాయెంతగా వుండినా, మంచినీటి విషయంలో అందరూ సమానులే! ప్రతి కుటుంబమూ ఒకమైలు దూరంపోయి తెచ్చుకోవలసిందే. పెనుబల్లికి రక్షిత మంచినీటిపథకంకంటే సార్థకమైన కార్యక్రమం యింకొకటుండదు. లక్ష రూపాయలు ఖర్చుకాగలదని అంచనావేయబడిన ఈ పథకానికి మంత్రి లక్ష్మినరసయ్య శంకుస్థాపనా సూచకమైన ఫలకాన్ని ఆవిష్కరించుటద్వారా ప్రారంభోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమానికి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దింతలవల్లి వెంకటకృష్ణారెడ్డి, వారి యువ సహచర జనం చివులమైన ఏర్పాట్లు చేశారు. అర్చిలు, రంగు రంగు కాగిత తోరణాలు, సుదినాలమైన వేదిక-వేదా వంటివి వంటి ఏర్పాట్లు, అలంకరణలు సాధారణమైనవి. కాని గ్రామంలోకి ప్రవేశించే రోడ్డును విశాలమొనర్చడమేకాక రోడ్డుప్రక్కన అనవ్యాంగావున్న దిబ్బలు, పుతులను ఆదృశ్యంచేసి, ఒక చక్కని రూపాన్ని కల్పించడం విశేషం. వేదికమీద వేమారెడ్డి వెంకురెడ్డి, శి. సి. కొండయ్య, చంద్రశేఖరరెడ్డి, మంత్రి, లేకాల దశరథ రామరెడ్డి, సిద్దయ్యనాయుడు, కోడూరు శ్రీనివాసులురెడ్డి, దొడ్ల లక్ష్మినరసారెడ్డి గారలు వరుసగా ఆసీనులయ్యారు. శ్రీ కృష్ణారెడ్డి అందరికీ అందమైన పన్నీరు పూలమాలలతో సత్కరించారు.

సర్పంచ్ శ్రీ కృష్ణారెడ్డి నామానవత్రం సమర్పించారు. గ్రామానికి తారు రోడ్డు, గ్రామపీదుల పునర్నిర్మాణం, మడుగును మత్స్యపోషక కేంద్రం చేయించమని, హైస్కూలు నెలకొల్పించమని వగైరా కోర్కెలు మంత్రిగారిముందు పెట్టారు. ఒక్కదానికీ నాయకులనుండికాని మంత్రిగారినుండికాని ఆశాజనకమైన సమాధానంరాలేదు.

మొదట శ్రీ లేకాల దశరథరామరెడ్డి గారు పుపన్యసించారు. వారు పంచాయతీరాజ్య 'తత్వాన్ని' ప్రబోధించారు. శ్రీ కొండయ్యగారు మాట్లాడుతూ కాలానుకేంద్రమైన కోవూరుకు మంచినీటిగతి లేకపోయినా, పెనుబల్లివారైనా పథకాన్ని సంపాదించుకున్నందుకు యెత్తిపొడుపుగా అభినందించారు. ప్రజాస్వామ్యము, అధికారము ఒక కుటుంబమయిపోక్క, ముఠాయిక్క ప్రయోజనాలకు పుపయోగపడకుండా రక్షింపుకోవాలని వారుచెప్పారు. శ్రీ సిద్దయ్యనాయుడుగారు అటు దశరథరామరెడ్డిగారి పంచాయతీరాజ్య తత్వంతో ఇటు కొండయ్యగారి రాజకీయ హెచ్చరికను మేళవించి మాట్లాడారు. శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారి ఔదార్యగుణాన్ని, వారి దానాలను ప్రశంసించుటకు తనపుపన్యాసాన్ని వినియోగించారు. "లక్ష్మినరసారెడ్డిగారిని కాంగ్రెస్‌లో చేర్చుకున్నాము. వారిని నమితి అధ్యక్షుగా యిన్నుకున్నాము. కాని వారికి యివ్వదగిన గౌరవాన్ని యిచ్చామా?" అని అంటూ లేదు అన్నారు శ్రీ చంద్రశేఖరరెడ్డి. నమితి అధ్యక్షత వారిహోదాను తగించికాదనిఅడా శ్రీ చంద్రశేఖరరెడ్డి గారు అన్నారు. మరి ఏ పదవైతే వారికి తగివుంటుందో మాత్రం చంద్రశేఖరరెడ్డి గారు చెప్పలేదు.

మంత్రి డాక్టరు లక్ష్మినరసయ్యగారు రెండుమూడు ముఖ్య విషయాలనుగూర్చి చెప్పారు. ఆవేశము, వుద్రేకము, అమలు జరగని వాగ్దానాలు వగైరాలేమి లేకుండా, పూర్వదంపుడు వేదికోపన్యాసంగాకాకుండా మంచి పార్లమెంటరీ సాంప్రదాయంలో, దాలచక్కగా వుండినది వారి పుపన్యాసం. మంచినీటి సమస్యను గూర్చి చెప్తూ, రాష్ట్రంలో మంచినీటి బావిలేని గ్రామాలు యింకా రెండువేలు వున్నాయన్నారు. మంచినీరుకూడా యివ్వలేని స్వరాజ్యం, పంచాయతీ రాజ్యం నిరర్థకమంటూ, రేపు మార్చిలోగా ఈరెండువేల గ్రామాలకు మంచినీటి బావులు త్రవ్వించునట్లు వుత్తరువు చేశానన్నారు. రాయలసీమలోని రెండుగ్రామాలలో అహోరాత్రాలను నిల్వచేసుకున్నట్లు, మంచినీటిని కూడా నెలలవర్యంతందాచిపెట్టుకొంటున్నారని, అచ్చట పరిస్థితి అంత దయనీయంగా వున్నదని, అందువల్లనే పురవకొండ రక్షితమంచినీటి పథకానికి 50 లక్షలైనా, మంజూరు చేశామని చెప్పారు. 25 కోట్ల వ్యయంకాగల యెయ్యి రక్షిత మంచినీటి పథకాలు నిల్వలోవున్నవని, తగినంత సిబ్బంది లేకయిని వెనుకబడినవని, ఇప్పుడు సిబ్బంది నియామకం జరిగిందికాబట్టి, అది త్వరలో పూర్తికాగలదని వెల్లడించారు. కోవూరు మంచినీటి పథకం విషయంలో శ్రీ కొండయ్య రాయబారం నడిపారని: కోవూరుకుకూడా అస్కీము తప్పకవస్తుందని మంత్రిగారు చెప్పారు.

మధ్యప్రదేశ్‌లోవలె వి. డి. ఓ. లను రద్దుచేస్తారాఅనే ప్రశ్నకు జవాబుచెప్తూ: అచ్చట పంచాయతీరాజ్య పథకం మన పూర్వపు ఎ. ఇ. ఎన్. వలె ప్రాథమిక దశలో వున్నదని, అందువల్ల మనకు దానికి పోలికలేదని; ఆంధ్రలో పంచాయతీరాజ్యంకాని, వి. డి. ఓ. ల వ్యవస్థనుకాని రద్దుచేయడం జరగదని స్పష్టంగా చెప్పారు.

విద్యా విషయాలను ప్రస్తావించి వున్న హైస్కూళ్లు, మిడిల్‌స్కూళ్లతో సంతృప్తిపడి, వాటిని అభివృద్ధిచేసుకుంటూ, ప్రాథమిక పాఠశాలల సంఖ్యను పెంచుకోవాలని శ్రీ లక్ష్మినరసయ్యగారు వెలిబుచ్చారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులకు, సిటీ అలవెన్సువలె, ప్రత్యేక అలవెన్సు యివ్వాలని, ఇతర ఉపాధ్యాయులకంటేవారికి పదిరూపాయలైనా ఎక్కువ వుండాలని తన అభిప్రాయంగా చెప్పారు.

శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారి ధన్యవాదములతో సభాకార్యక్రమం ముగిసింది. మంత్రిగారు రావడం రెండుగంటలు ఆలస్యమైనా, సభలోని యింతమంది పుపన్యాసాలు, యింత కార్యక్రమం సరిగా ఒక్కగంటలోగా ముగియడం విశేషం.

ఎల్లాయపాళెం

పెనుబల్లిలో మంచినీటిపథకానికి శంకుస్థాపనచేసి, వింయుక్తజనంచేసి ఎల్లాయపాళెం మంచినీటిపథకానికి ప్రారంభోత్సవముచేయడానికి వచ్చేసరికి సాయంత్రం 3-30 అయింది. అప్పటికిదాక స్కూలు పిల్లకాయలు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు కాచుక్కూర్చున్నారు. గ్రామంలో యింతపెద్దసభ జరుగుతుంటే సర్పంచ్ శ్రీ ఆర్. వి. జి. కృష్ణారెడ్డిగారి దర్శనమే లభించలేదు. కొందరు దీనికేదో రాజకీయకారణం లేకపోలేదన్నారు. మరి కొందరు అదంతా యేంలేదు, వేరే యేదో పనిమీద గ్రామాంతరం వెళ్ళివున్నారన్నారు. ఇతర గ్రామపెద్దలు, ఎక్సిక్యూటివ్‌ఆఫీసరు యిత్యాదులే వనిజరిపించారు. ఆదీనంగతి.

తొలుత మంత్రి శ్రీ లక్ష్మినరసయ్య పి. సి. సి. విద్యార్థుల డ్రిల్లు వందనాన్ని స్వీకరించి, కుళాయిత్రిప్పి ఎల్లాయపాళెం మంచినీటిపథకానికి ప్రారంభోత్సవం చేశారు. తర్వాత గోడూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎల్లాయపాళెం-కోవూరు మధ్య 2 మైళ్ళ డొంకకు రోడ్డువేసే అవశ్యకతనుగూర్చి నొక్కిచెప్పారు. తి. వ. చేర్మెన్ శ్రీ ఎన్. సి. మాట్లాడుతూ, హైస్కూలుకు భూరివిరాళం యిచ్చిన శ్రీ నెల్లూరు వట్టాభిరామరెడ్డిగారిపేరు పెట్టేందుకు ప్రభుత్వంవారు యిటీవలనే అనుమతించారనిచెప్పారు. స్కూలుకు లాబొరేటరీ వసతి, కాంపౌండుగోడ నిర్మాణం వగైరాలు త్వరలోనే కల్పించగలమన్నారు. ప్రస్తుతానికి ప్రెషర్‌ట్యాంకుతో పనిచేస్తున్న ఈ మంచినీటిపథకానికి త్వరలోనే 'ఓవర్‌హెడ్‌ట్యాంకు' కట్టుకోమని సలహాయిచ్చారు. 17 పబ్లిక్ కుళాయిలకు నీరు సరఫరాచేస్తున్నారట.

ప్రారంభంలో గ్రామపంచాయతీభవన నిర్మాణానికి సహాయం చేయవల్సిందిగా వినతిపత్రంలో కోరగా ఇన్నిరకాలుకొన్నవారు అదీకట్టుకోలేరా అని మాత్రం అన్నారు మంత్రిగారు. మంత్రిగారి ప్రసంగంలో మరేమి విశేషంలేదు. ఇక మిగతా నాయకులెవ్వరూ పుపన్యసించలేదు. స్కూలు పిల్లలు హుండీద్వారా రూ. 58 ల నిధి వసూలుచేసిన రు. 58 లు మంత్రిగారికి అందజేశారు.

కోవూరు కాక

కోవూరునభ కొంచెం మంది పాకాన్నే పడిందని చెప్పాలి. కోవూరు హరిజన వాడ నమివంలో ఏర్పాటుచేసిన శ్రీ కార్మికుల సంక్షేమార్థం పొక కిషి-ప్రీవేసిక్ సెంటర్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఇవన్నీ కాగితాలమీదైనా సరిగా వనిజేయగలవా అనిపించింది.

తర్వాత కోవూరు సుందరమహల్‌లో జరిగిన నమితి పుపాధ్యాయ, నర్సంచ్‌ల సభలో మంత్రిగారు పొక మంచి వల్లని కబురు చెప్పారు. కోవూరు మంచినీటి పథకంకోసం కొండయ్య, ఆర్. డి. ఆర్. గారలు కష్టపడి కృషిచేశారనీ; ఆ కోవూరు మంచినీటిపథకం అతిత్వరలోనే మంజూరై ప్రారంభింపబడుతుందనే హామిని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

శ్రీ శి. సి. కొండయ్యగారి పుపన్యాసం కొంచెం మాటుగానే పోయింది. రానురాను మనం విచిత్రమైన వరిణామాన్ని ఎదుర్కొంటున్నామనీ,అధికారాలు చేతికొచ్చిన తర్వాత అస్తులు నమకూర్చుకోవడం; ప్రజాస్వామ్యంపేరుతో నియంతృత్వం, కుటుంబపెత్తనాన్ని చెలాయించడం జరుగుతుందనీ; అదేతోరణి జిల్లాలోకూడా ప్రబలి, చిరకాలస్థాయి నందుకొన్నదనీ; నల్చేటు అమ్మకాలు, రెండోకారు డబ్బువనూళ్ళు-ఇళ్లా యివన్నీ ఎన్నాళ్లో దాగవనీ, అదృష్టవశాత్తు యివన్నీ పావంపండినట్లు వండిపోయి జిల్లాలో కుటుంబనియంతృత్వం బద్దలైపోయిందనీ; జిల్లాలో నేడు వుత్పన్నమైన కొత్త రాజకీయధోరణికి ప్రజల అండదండలు లభించగలవనే ఆశాభావాన్ని వెల్లడించారు. శ్రీ ఎజ. సి., కోడూరు శ్రీనివాసులురెడ్డి, ఆర్. డి. ఆర్. గారలు కూడామాట్లాడారు. నమితి ఉపాధ్యాయుల, ఒకరోజు జీతం రక్షణనిధి విరాళంమొత్తం రు1054-75లు మంత్రిగారికినమర్పించారు.

కనుపర్తిపాడు

రాత్రి జరిగిన కనుపర్తిపాడు సభలో సర్పంచ్‌గారి ఏర్పాట్లు చాలాదారీఎత్తుగానే వుండినాయి. ఉపన్యాసాలుకూడా ఘాటుగానే ఆరోపణల మయంగానే సాగాయి. ముందు సర్పంచ్ శ్రీ హరిశ్చంద్రారెడ్డి గారు పంచాయతీనిగురించి ఆంగ్లంలో నివేదిక చదివిన తర్వాత నమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డిగారు మాట్లాడుతూ వ్యక్తినున్న నమితి ఇందుకూరుపేటలో దాదాపు అన్నిగ్రామాలకు విద్యుత్ వస్తే, యీ నమితిలో దాదాపు అన్నిగ్రామాలకూ విద్యుత్ రాలేదనీ; అక్కడ వెలుగైతే యిక్కడ చీకటి అనీ ఒకదిన్న విమర్శ వదిలాడు. జి. ప. చేర్మెన్ శ్రీ ఎన్. సి. మాట్లాడుతూ - వెంకటాచలం-మూలపాళెంరోడ్డును హైవేనంబర్‌లో కల్పి చాగుచేసేందుకు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డిగారు కృషిచేసి ధీక్షకుంకుపిరుగారిచేత ఆర్డరుకూడా వేయిస్తే 'తిల్లా సుత్రనాయకులు' దానికి అడ్డుపుల్లవేసి, వారికెక్కడ పేరొస్తుందోనని ఆర్డరైనదాన్ని క్యాన్సిల్ చేయించారని బాహాటంగా అరోపణ చేశారు. ఆర్. డి. ఆర్. గారు మాట్లాడుతూ జిల్లారాజకీయ వాతావరణం మారిందనీ, ఎం. ఎల్. ఏ. లంతామారి, కల్సికట్టుగా కట్టుబాటుగా ఏర్పాటు చేసుకొన్నామనీ; ఇది తిల్లాకు అనుకూలంగా వుండగలదనీ చెప్పారు. శ్రీ శి.సి. కొండయ్యగారు చాల మాటుగానే, నిశితంగానేవుపన్యసించారు.

తొలుత మంత్రిగారు కొత్తగా నిర్మించిన అప్పర్ ప్రయిమరీస్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేశారు; ఆ తర్వాత కొత్తగా నెలకొల్పకున్న అయుర్వేదాసుపత్రిని ప్రారంభించారు. కనుపర్తిపాడు మండినిటి పథకాన్ని త్వరలోనే కాంక్షకు చేయగలననేహామీయిచ్చారు.అప్పర్ ప్రయిమరీస్కూలు భవననిర్మాణానికి పల్లంరెడ్డి బలరామరెడ్డిగారు రు 10 వేల విరాళం యిచ్చారు.

మంత్రిగారకు వక్కటి కారీయేర్పాట్లు చేసి కార్యదక్షులని నిరూపించుకున్నారు సర్పంచ్ శ్రీ పల్లంరెడ్డి హరిశ్చంద్రారెడ్డి గారు. —— —మా. వి.

కంచి కామకోటి పీఠాధిపతి

నెల్లూరుకు వస్తున్నారు!

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వాములవారు 4 తేది నెల్లూరుకు విచ్చేసి దర్గామిట్టలోని శ్రీమతి కేకాల సుజాతమ్మగారి స్థలంలో మూడు రోజులపాటు విడిదిచేస్తారట.

——

చిదానంద సరస్వతి

(మొదటిపేజీ తరువాయి)

మరి చెన్నారెడ్డిగారి అధ్యక్షతన జరుగు సభలోను పుపన్యసిస్తారు.

కొత్తపాళెం సభకు న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, హైదరాబాదు మాజీ మేయరు శ్రీమతి కుముదినీదేవి, గద్వాల్ మహారాణి నిరంజనమ్మ ప్రభృతులంతాకూడా వస్తారట.

అపూర్వమైన అధ్యాత్మికోపన్యాసాలను తప్పక విని ఆత్మోన్నతి నందవలసిందిగా హైదరాబాదు న్యాయవాది శ్రీ తనమాల వేణుగోపాలరెడ్డి, కొత్తపాళెం హైస్కూలు దాత, నంస్కృత భాషాభిమాని శ్రీ పెనుబోలు రామశేషారెడ్డిగారలు మరీమరీ విజ్ఞప్తిచేస్తున్నారు.

——

మార్చి పరీక్షలకు చేరండి! తప్పక విజయము పొందండి!

16 సం.లుగా మంచి పద్ధతులలో నడుపబడుతున్న

శ్రీ వాణి ట్యుటోరియల్ కాలేజి

51. (మంటపాలు) ఆచారివిధి, నెల్లూరు స్థాపితం 1950

మెట్రిక్ {అన్నద / శ్రీ వెంకటేశ్వర} S.S.L.C. {బాలికలు, / బాలురు}

విద్యార్థులకు పాఠశాలేని ట్యూషన్ యివ్వబడును. ముఖ్యముగా ఇంగ్లీషు, లెక్కలు, సైన్సులలో డాక్టర్లు, ఇంజనీర్లుగా పోవలసుకొన్నవారికి మంచివునాది యివ్వబడును. మాయొక్క 16వ. ట్యుటోరియల్ అనుభవమునుగూర్చి చేరండి. మా సలహా పనునరించి చదువు ప్రతి విద్యార్థి తప్పక ప్యానుకాగలదు.

శ్రీ వెంకటేశ్వర మెట్రిక్ నులభము. నెల్లూరే సెంటరు 1967 మార్చి పరీక్షలకు యివ్వబడునుండి చేరవచ్చును. హాస్టల్ వసతి గలదు.

బాలికలకు ప్రత్యేక తరగతులు.

మా కాలేజి అక్టోబరు S.S.L.C. పరీక్షా ఫలితములు 70%

—D. SREENIVASA RAO - (Principal)

Heartiest Greetings
&
Best Wishes to
All our Patrons & Friends for
a Happy and Prosperous
New Year

From:
M/s. Andhra Pharma Distributors,
Trunk Road - Nellore,
(Stockists for SQUIBB)

M/s. A. M. A. Laboratories Pvt. Ltd.,
Trunk Road - Nellore.

శూలహరిణి



పరిణామ శూలల కు (లేక) కడుపు నొప్పులకు.
వ్యాధిలక్షణము:- గర్భ గోళములో నూ; వెన్నెముక యందును భరింప రాని నొప్పి - సందెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులి తేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా వుప్పు సేవించుచున్ననూ బాగుఅగును. ఆప రేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలి.

పి. సుబ్రహ్మణ్యం,
అనుభవ వైద్యశాల,
ఫోను : 71. నెల్లూరు-2.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O.S. 52 of 63. E.P. 323 of 64.
కొత్త చిన్నవెంకటసుబ్బయ్యశెట్టి —వాది.
బోయలకుంట్ల శ్రీవసయ్య } —ప్రతివాది.
వగయిరాలు

ఈనెంబరు ప్రతివాదుల తా॥ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి మొదుట 9-2-66 తేదిన పగలు 11 గంటలకు వేలము వేయబడును. కొనవలసుకొన్నవారు హాజరుకావలెనని ఇందువల్లతెలుపడమైనది.

షెడ్యూలు:-
నంద్యాల తా॥ అన్నూరు గ్రామంలోని ప్రతివాదుల తాలూకు ఆస్తివివరం:-
సర్వే నె 445 రు పై య 2-52 కు మిట్టచేను:- [తూ] మిట్రాలపాలిమేర [వ] శేశ్వపూరు యీశ్వరయ్యభూమి [ఉ] రుద్ర వరం భార్గవయ్యవద్ద వచ్చుగడియారం సుబ్బయ్య వ్రాసిచ్చిన నెంబరు శ్రీవశయ్య కుమార్తె ముగ్గురిపేర యిందులో అర్ధం య 1-26 సెంట్లు మాత్రం.

—కొలంకి వెంకటసుబ్బయ్యశెట్టి,
వాదిఅడ్వకేటు, నంద్యాల.

నెల్లూరు ప్ర॥ డి॥ ము॥ కోర్టులో

E.P. 172 of 65. O.S. 160 of 55.
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటిషనరు.
(4) వజీర్ సుల్తాన్ ఖాతుం (లేట్ ఖాసిం సాహెబు) ఆత్మకూరు — రెస్పాండెంటు.
లేటు వజీర్ దస్తగిరిఖాన్ (షరఫ్) పహద్ ఖానాకు 4-వ రెస్పాండెంటు వగైరాలను వార్సులుగా చేర్చి డిక్రిని అములు జరుపవలసినదిగా పిటిషనరు కోరినందుకు 4-వ రెస్పాండెంటుకు నోటీసు ఇగాను 15-1-66 తేదికి వాయిదా వేయబడి యున్నది. 4-వ రెస్పాండెంటు తనకేదేని ఆక్షేపణలున్నయెడల పైతేది పగలు 11 గంటకు పై కోర్టుకు హాజరై తెలుపుకునేది.

—మేనకూరు మోహనరామరెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

Sc. 312 of 64. E.P. 312 of 65.
సందేమన సిద్దప్ప —వాది.
పిరప్ప - మద్దనకుంట —ప్రతివాది.
పై నెంబరులో ప్రతివాది ఆస్తులను పై కోర్టుయెదుట 18-1-66 తేది యీలము వేయబడును అని తెలుపడమైనది.

షెడ్యూలు:- అమలాపురం మజరా, మద్దనకుంట గ్రామములో:-
(1) స. నుస్కి 559-2-3-57
(2) ,, 559-3-2-26 } ½ సెం॥
(3) ,, 562-2-0-7
(4) ఇంటి నెంబరుది:- [తూ] వేదబావి దారి [వ] వైలావ్వనిది, ఇందుకు చేరిన ఇల్లు [ఉ] బోవ [ద] బోవ - ఇట్టిలో అడుగులు ఇల్లు 21 అంకణములు యిది డోర్ నెం. 4/11-75 రు గలది.
పై ఆస్తులు 23-8-1955 తేది గల రూ. 1000/- లు అసలు వడ్డీకి లోబడి.

—బి. సుందరరావు - వాదివకీలు.

కవికోకిల

(4 వ పేజి కొరవ)

అన్నారు. నేడు శాస్త్రవిషయాలు పురోగ మిస్తున్నంత వేగంగా కళ పురోగమించ డములేదనిచెప్తూ, రానురాను మనవారికి శాస్త్ర విషయాల్లో నిత్యపరిచయం కరు వవుతున్నదన్నారు. సాంఘిక చింతన లేకుండా కేవలం ఆత్మాశ్రయ స్వీయాను భూతికి ప్రాధాన్యతచూపిన భావకవుల ధోరణికంటే భిన్నమై, 'క్లాసిక్' ధోరణుల వట్ల మొగ్గచూపినా, వారి సమగ్రమైన నాగరికసృశ్యశాన్నీ, శాస్త్రవిహిత విజ్ఞాన శీలాన్ని ప్రదర్శించి శ్రీకారంచుట్టిన శాస్త్ర లోలుడుగా శ్రీ రామిరెడ్డి గణనీయమైన సేవచేశారని కీర్తించారు. రమణారెడ్డిగారు తన వుపన్యాసంలో అనేక ఆధునికధోరణు లప్రస్తావించినా, మొత్తంమీద 'స్పష్టత' కొంత లోపించినట్లనిపించింది.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

అనంతరం శ్రీ ఇంద్రగంటి హనుమ చ్ఛాస్త్రి కవికోకిల కావ్యరచనపై నవిమ ర్శక ప్రసంగం చేశారు. రెండుమూడు దశాబ్దాలపూర్వం మద్రాసులోజరిగిన నవ్య సాహిత్య పరిషత్ సమావేశసందర్భంగా తీసుకున్న వొక 'గ్రూప్ ఫోటో'లో కవి కోకిల రామిరెడ్డి, జాషువాగార్లమధ్యచేరిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు చలో క్తిగా తాను ఇరువైపులా ఇద్దరు కమ్మని కవులమధ్య చేరడం జరిగిందిగాన తన కవిత్వానికిసైతం ఆ కమ్మదనం అబ్బకపో తుందాఅని అన్నారనిచెప్తూ రామిరెడ్డిగారు ఆనాటికే కవిగా చాలమందికి ఆరాధ్యులై నారని అన్నారు.

కవికోకిల వర్లెటూరి ఐరత్వంలోనుంచి బయలుదేరినా వివిధ అధునాతన ధోరణు లను, వ్యాసంగాలను తనలో యిముడ్చు కొని; స్వయంకృషితో యెంతో సుశిక్షిత మైన మౌలిక ప్రజ్ఞాపాటవాలను సంపా దించుకొని; ఎన్నో శిల్పశక్తులను తనలో కలుపుకొని, స్వాయత్తంచేసుకొని; కవి త్వంలో యెన్నో 'అడ్వాన్సుడు' భావాలను చెప్పిన ఒక అభ్యుదయగామిగా రాణించా రనిచెప్తూ, రెండు కొండ బండల మధ్య మట్టినిదొలుచుకొని పైకివచ్చిన అందమైన గడ్డిపువ్వుతో సరిపోల్చదగినకవి శ్రీ రామి రెడ్డి అని కీర్తించారు. లోకంలోనుంచి యెన్ని పుష్పమాలుపిల్చాయో అన్నిటికీ వారు మారువలికారన్నారు. వారు జాతితో జ్వలించి, స్పందించి పరుగెత్తారన్నారు. ప్రాచీనవృత్తాల్లో అన్ని అధునిక ప్రయో గాలుచేసి, సంస్కృతాన్ని హద్దులలో వాడుతూ వృత్తాలు నడిపిన కవి అని, పారస్పతవిమర్శావ్యాసాల్లో సైతం నిర్భ యంగా, స్వతంత్రంగా విమర్శలు చేసి, విచారణచేసిన ప్రతిభానంపన్నుడని స్నేహాంజలి ఘటించారు.

డాక్టర్ శ్రీపాద

కవికోకిల సాంవత్సరిక వైజ్ఞానికశాస్త్ర బహుమతిని యీ సంవత్సరం డాక్టర్ శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు అందు కోవడం అన్నివిధాల అర్హమైన అంశం. డాక్టర్ గోపాలకృష్ణమూర్తిగారు ఫిజిక్స్ శాస్త్రంలో ఆచార్యులు. బహుముఖ ప్రజ్ఞా శాలురు (Versatile genius). శాస్త్ర రచనలోసైతం బాగా చేయితిరిగిన రచ యిత. తెలుగులో "ఐన్‌స్టీన్ సాపేక్షతా వాదం" గురించీ, "రాకెట్లూ, ఆకాశ యానం" గురించీ, Scientific methods– "విజ్ఞానసాధన" అనే గ్రంథాన్నీ, విజ్ఞానవీరులు–అనే పేరుతో విపులవిజ్ఞానశాస్త్రాంశాలను గురించీ, తెలు గులో వివిధశాస్త్ర గ్రంథాలను రచించారు. తెలుగు జానపదసాహిత్యంలో విశేష పరి శ్రమచేసి "కృష్ణశ్రీ" అనేపేరుతో కొన్ని గ్రంథాలను వెలువరించారు. శిల్పశాస్త్రం, పురావస్తుశాస్త్రంలోసైతం లోతుపాతులెరిగిన అధునికమైన గవేషణను ప్రదర్శించి "ఆంధ్ర జైన శిల్పరీతులు" (Jain vestieges in Andhra) అనే శిల్ప గ్రంథాన్నిసైతం వ్రాశారు. చేహాక్క శిల్పం గురించీ, కాకతీయ శిల్పరీతులను గురించీ పరిశోధనగ్రంథాలనువెలువరించారు. అధు నికాంధ్ర కవిత్వరీతులపై ఎన్నోవ్యాసాలు, విమర్శలు వ్రాశారు. వారు వుపన్యాసం ప్రారంభించేటప్పటికే రాత్రి బాగా పొద్దు పోయింది. రాకెట్లుగురించీ, శాస్త్ర ప్రయో గాలు గురించీ చెప్పాలనుకొన్నారు, చెప్పారు; కాని వెంటనే నెల్లూరు దేవాలయ శిల్పాలను గురించి తన వుపన్యాసం మళ్లిం చారు, మళ్లీ కవికోకిల కవిత్వం మీద బడ్డారు. వీటన్నిటి గురించీ మాట్లాడారు. అటువారికీ, ఇటు సదస్యులకూ "తనివి" తీరలేదు.

కవికోకిల కుమారుడు శ్రీ దువ్వూరి వేణుగోపాలరెడ్డిగారు రూ 300 లు నగదు బహుమానంతో శ్రీ శ్రీపాదగార్ని సత్క రించారు. వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారు వందనసమర్పణతో సభ ముగిసేసరికి రాత్రి 9 గంటలు దాటింది.

అంతా అయింతర్వాత కవికోకిల కలలు గన్న యీ సైన్సుసభలకు విలువ ఏమైనా వున్నదా అనే మీమాంసచెలరేగకతప్పలేదు. గత సంవత్సరంలో యిదే సభలో అధ్య క్షతవహించిన నార్లవారి మాటలు స్ఫురణ కొచ్చాయి. "స్వాతంత్ర్యం వచ్చినతర్వాత యెందువల్లనో శాస్త్రీయ దృక్పథం విష యంలో మనం వెనుకబడిపోతున్నామా అనిపిస్తుంది. సూర్యచంద్ర గ్రహణాలెట్లా యేర్పడుతున్నాయో బోధించే సైన్సు ఆచా ర్యులు సైతం గ్రహణాలు పట్టినప్పుడు కటిక పూర్వాచార పరాయణులై సూర్య చంద్రాది దేవతలకు అంజలులు ఘటిస్తు న్నారు. శాస్త్ర విజ్ఞానానికి, మన విశ్వాసా లకు, దైనందిన ప్రవర్తనకూ సామ్యం లేకుండాపోతున్నది. మన భావనలో భాగమైపోకుండా, మన మనః ప్రవృత్తిలో యీ వైజ్ఞానిక విషయాల ప్రభావం ఏమీ లేకుండా పోతున్నది. ఈ శతాబ్దం తొలి దశలోవుండిన శాస్త్ర దృష్టికూడా యీ 1965 లో కొరవడుతున్నదా అనే అను మానం కలుగుతున్నది. నేడు మనదేశంలో నేషనల్ ల్యాబరేటరీస్ పేరుతో పెద్ద పెద్ద భవనాలైతే లేస్తున్నాయికానీ 'రిసర్చి' ఫలి తాలుమాత్రం పెద్దగా యేమీ కనబడ్డం లేదు. ప్రాథమికమైన పరిశోధనలే మన వారిలో కానరావడంలేదు. ఇలాంటి దశలో కవికోకిల స్మృతిచిహ్నంగా యీవరిధిలో జరుగుతున్న యీ సభలకు వేయిమడు గుల ప్రాధాన్యముండనిఅనుకోవాలగదా!"

— — —మా. ప్ర. వి.

ప్రత్తిపంట

(4 వ పేజి కొరవ)

అనిపించింది. కొంచెంకూడా ఖాళీలేకుండా చెట్లు క్రిక్కిరిసిపోయి కొమ్మలతో కదపడి పోయినవి. ఈమాత్రం దూరం యెక్కువై నందున గాలి బాగా తోలి చెట్లు యెక్కువ కొమ్ములుపెట్టి కాపు అందరికన్నా యెక్కువ కాదిందని డిపార్టుమెంటువారు తేల్చి, నాకు అధికఫలితాన్నివ్వడానికి అదివొక కారణ మన్నారు. చెట్టుచెట్టుకూ బోదెమీద దూరం 9అం. చాలదనికూడా తోచింది. దూసారా న్నిబట్టి1అ. మొదలు 1¼అ. వరకు చెట్టు చెట్టుకు యెడమ వుంచవచ్చును. బోదె బోదెకుదూరం 2¾అ. మొదలు 3అ. వరకు పెట్టడం మంచిదనికూడా తేలింది. నేను బోదెలమధ్య యీదృష్టికంగా పెట్టిన యీ దూరం మన జిల్లాలో మరెవ్వరూ పెట్ట లేదు. అదే (Blessing in disguise) యాదృచ్ఛికంగా వచ్చిన వరంవంటిదైనది.

మొదట్నే 9 అం. యెత్తు బోదెలు వేయ నవసరంలేదు. అరడుగు అంతకు కొంచెం తక్కువ యెత్తున బోదెలు చేసుకొని విత్త నాలు బోదెకు కొంచెంక్రింద పక్కగావేస్తే నీరు పుష్కలంగా అంది విత్తనాలుపూర్తిగా తొందరగా మొలకెత్తుతాయి. తర్వాత మొదటి తవ్వకంలో యింకొంచెం యెత్తు (చెట్లు పెరుగుతవికాబట్టి), రెండో తవ్వ కానికంతా 9అం. యెత్తునవేసుకోవచ్చును. అప్పుడు చెట్లుకూడా యిముడుంచు బోదెకు మధ్యకు పోతవి. నీరు కూడా లోతున వ్రేళ్లకు అందవలసి వుంటుంది. కనుక బోదెలు చేయడానికి సాళ్లు తోలినపుడు సాళ్లమధ్య పెట్టాల్సిన దూరాన్ని కర్రవల్ల మీద గుర్తుపెట్టుకొని మొదలు ఒకసాలు చాలచక్కగా, జాగ్రత్తగా తోలుకోవాలి. తర్వాత రెండోసాలు ప్రారంభించబోయే ముందు సరిగా మనం పెట్టదల్చు న్న దూరాన్ని కొలచి మొదటువుండే సాలుకు సమానాంతరంగా నాగలినిపోనిస్తే సాళ్లు చక్కగా వస్తవి. అవసరమైతే యింకో మనిషి ఎదురుగా ఆవలివైపున అదేదూరం గుర్తుపట్టుకొని నిల్చుకొని నాగలిని చక్కగా పోనిస్తే యింకా సులభం.

ఇంతకుమించినమంచినలహాయింకొకటి వుంది. ఒకఎద్దును మొదటిసాలులో దించి అదేసాలులో ఆఎద్దు నడుచునట్లు సాలు తోలిన చాలచక్కగా షుమారుగా అను కొన్న 3 అ. దూరంలో సాళ్ళు కుదురు తాయి. ఎక్కువలోతు కావాలనుకొంటే అదేసాలులో తర్వాత నాగలిపోనిస్తే బాగా లోతుగా చేయవచ్చును. నీటికాల్వల మధ్య దూరం, చెట్టుకు చెట్టుకు మధ్యదూరం సమానాంతరముగా, సమదూరంగా చేసు కొంటే చూడ్డానికి బాగుంటుంది. ఉద్దికాల్వ మాత్రం చాల ఎత్తుగా, పెద్దదిగా మొదట్నే వేయించుకోవాలి. లేకుంటే దానిపక్క నుండే చెట్లు నీరు ఎక్కువై ఎర్రబారి ఏవుగారావు. నేను గతమార్చిలో అహ మ్మదాబాద్‌లో జరిగిన తృతీయ జాతీయ వ్యవసాయిక ప్రదర్శనంలో పాల్గొనేందుకు నన్ను మన వ్యవసాయశాఖ డైరెక్టరుగారు డెప్యూట్ చేసినందువల్ల అక్కడకు వెళ్లడం తటస్థించగా గుజరాత్ రాష్ట్ర రైతులతో సంభాషిస్తుంటే వాళ్ళు బోదెలమధ్య 4, 5 అడుగులదూరం పెడతారని, అట్లా పెట్టినందువల్ల యెక్కువ ఫలితాన్నిస్తుందని వారు చెప్పారు. కాని మన భూముల్లో మనరకాల ప్రత్తిపంటకు సాధారణంగా 3అ.లకు మించి పెట్టనవసరంవుండదేమో.

బోదెలు దూరంగా వుండినాయిగనక డిపార్టుమెంటువారు యిచ్చిన 20 పౌనుల విత్తనాల్లో ఎకరానికి 15 పౌన్లు మాత్రమే పట్టినవి. వాటిని రెండుమూడురోజులు బాగా యెండబెట్టించాను. సన్నగింజ, పుష్యగింజలను ఏరి బలిష్ఠమైన గింజలు వేయించాను. తర్వాత 2 ఔన్సుల అగ్ర సాన్ జి. యన్.తో విత్తనాలను బాగా కలియనెత్తి వొక కుండలో షుమారు 20 గంటలసేపు వుంచాను. విత్తనములకు పట్టియుండే తెగుళ్లవలన కొన్నివిత్తనాలు మొలకెత్తకముందే నశించిపోవచ్చు. లేదా మొక్కలు పెరిగినతర్వాతకూడా వాటికి కీడు సంభవించవచ్చు. కాబట్టి విత్తులకు పట్టివుండే తెగుళ్లురాకుండా చేసేందుకు అగ్రసాన్ జి. యన్. అనే మందులో కలిపి 24 గంటలుంచమని నిపుణుల సలహా. విత్తనాలను ఎండబెట్టితే వాటి కంటివుండే కాయ తొల్చే పురుగుగుడ్లు నశించునట. పై పనులన్నీ చేయించినా కూడా అక్కడక్కడా కొన్నిబోట్లలో అసలే మొలవలేదు. అందుకు అనేకకారణాలుండ వచ్చు. చేసేవారు మరిచిపోయైనా వుండ వచ్చు; లేక యెక్కువ లోతులోనైనావేసి వుండవచ్చు; లేక గింజలపైన యెక్కువ మట్టి వేసివుండవచ్చు. పిట్టలు, పురుగులు మరేవైనా విత్తనాలను తీసికొనిపోయివుండ వచ్చు. కాబట్టి పై విషయాలన్నీ క్షేత్రకుసోద రులు జాగ్రత్త తీసుకోవలసివుంటుంది. మొదటివేళలోనే యెక్కువ జాగ్రత్త తీసు కొంటే, ఏమిలేలోనే వేసిన విత్తనాలన్నీ మొలుస్తాయి.

— — (సశేషం).

శివారెడ్డి పద్యాలు

వాకాడుక్షేత్రం

వాకాడంటే కలియుగ
వైకుంఠము కళ్లజాదివద్దా అద్దా!
టూకీగా వివరిస్తా
గోశేన్త రెండుతెస్తు గుర్తుకుదెస్తా!

పందుంవద్ద వియ్యం ప్రతిరోజూ ఖర్చంట!
కొల్లు బండెడంట కూరవార్లు!
మూడువేలమంది స్టూడెంట్సు, టీచర్లు
రెండువందలంట గుండెలగిలె!

వెయ్యి పనసచెట్లు, వొయ్యారమొలికించు
పూలచెట్లు, రకరకాల అరటి
చెట్లు, పొన్నచెట్లు చెప్పసాధ్యముగాదు
స్కూలు వుపవనమ్ము సోయగమ్ము!

అచట పోతపోసి ఆవిష్కరించారు
రాతితిన్నెపైన రంగుబూసి
అందుబాటుగాల ఆ వివేకానంద
స్వామి పెరిగినాడు చాలపొడుగు.

పద్మనాభరెడ్డి పంచభక్ష్యాన్నాలు
అరగించి ఆగి అర్ధగంట
బొజావివేకమిడిన బోజాబిటా సేవించి
బయలుదేరివస్తి బస్తాతిరిగి.

అధికపన్నులు

బ్రహ్మానందరెడ్డి! బాధింపనక్కర్ల
గస్తిచెయ్యబల్ల తినుచెంచి
రైతుగోలపెడితె రచ్చరాపిడిజేస్తె
కంటనీరుపెడితె కలిసిరాదు.

నీవు గమ్మునుండు నీకెందుకొచ్చింది
తిరిగి తోడబాక తణిపబాక
అతికిబోతివంటె వ్యతిరేకమొస్తుంది
మొండికెయికు రాష్ట్రముఖ్యమంత్రి!

మంట కార్మికులకు, మనమంటె ఆక్రోశ
కూలినాలికెల్ల క్రొత్తగాదు,
అందమనకు రైతు అకాన్త బడిపోతె
నెత్తురు ఎన్నికల్లో నిలవబల్లో!

కాంగ్రేసుబిల్డింగు

ఇందుకూరుపేట కీరోజే తగిలొచ్చ
కలుసుకున్నపొయ్యి కాంగ్రెసోర్ని,
కనులవందుగాయె కాంగ్రేసుబిల్డింగు,
అయితె పూర్తిగాల అంచుగట్టి!

ఏసుక్రీస్తు

మరణమయ్యి తిరిగి మళ్లి లేసొచ్చావు,
నడిసమ్ముదమందు నడిచినావు,
పరులకొఱకు నీవు ప్రాణాలువొడ్డావు,
ఎవరు నీకుసాటి ఏసుప్రభువ!

—

వారం వారం

(3-వ పేజి కొరవ)

నిజమే అమాట. కాని గత్యంతరం? దేశంలో మనకవసరమైన పద్ధతిని వాం ఛించేవారి సంఖ్య అల్పం కాదు. వారిని సమీకరించే నాథుడుంటే యిప్పటి రాజ కీయ పక్షాలలోనుంచి అనేకమంది అందు లోకి వస్తారు.

లోహియావంటివానికి అట్టి సమీకరణ సామర్థ్యం వున్నది. కాని, ఆయనకనేక గొడవలు వున్నందువలన, ఆయనభావాలు ఎవరికీ చెవికెక్కవు.

ఎట్లయినా కాంగ్రెసును దించివేయు పలెననే తాపత్రయంలేకుండా, ఓపికతో ప్రతిపక్షాలు కృషిచేసివుంటే ఈపాటికి కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయం లభించేది. కాని మన రాజకీయవేత్తలకా ఓపికయా చాలదూరం.

'నిజానేనివాని నిందింపు లోపలు'— నిజమే. నీ ఓటమితి అంతంతగానేవుంటే వానిని ఆక్షేపించి నగ్లేశక నికొక్కత సుంది వస్తుంది.?

— —



★ ★ ★ కొలను బ్రహ్మానందరావు ★ ★ ★

★ ఎన్. టి. ఆర్. దేశరక్షణ నిధి సేకరణ –సంచారానంతరం ప్రచార విఫలత

★ ఫిలిం జర్నలిస్టుల మహాసభ ఎందుకు? వీరు చర్చించేదేముంది?

★ నాగేశ్వరరావు తొమ్మిది అవతారాలెత్తే రసవత్తర చిత్రం 'నవరాత్రి'

★ 'చిలకా గోరింక'లో నూతన్‌పాట

★ జనవరిలో ఐదు చిత్రాల విడుదల

ఎన్. టి. ఆర్. దేశరక్షణనిధి

ఎన్. టి. రామారావు బృందంవారు ఆంధ్రదేశంలో చాలావు తొమ్మిది కేంద్రాలలో ప్రదర్శనలిచ్చి, వీటిల్లో యాచనచేసి, మార్గమధ్యంలో కొనివేటి ఎనిమిదిలక్షల రూపాయలు వసూలు చేశారు. ఈసొమ్ము కాకుండా యింకాచేతిగాజులు, రిస్టువాచీలు, ఫౌంటెన్ పెన్‌లు...యింకెన్నో వస్తువులు, దుస్తులు కోల్లోవడ్డాయి. వీటన్నిటినీ డిసెంబరు 11 తేదిన హైదరాబాద్‌లో ప్రధాన మంత్రికి సమర్పించారు.

రామారావుగారు బయలుదేరేముందు డబ్బు పోగుచేసి యివ్వటమే తన ప్రధాన వాళయంకాదని, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావటమే తన ధ్యేయమని చెప్పారు కాబట్టి వసూలైనమొత్తాన్ని గురించి వ్రాయ్నే లేదు. ప్రజల్లోమాత్రం చైతన్యం వచ్చిన దని అంటున్నారు. వటీనటబృందం ఎక్కడ దబువెళ్ళిన, దారిపొడుగునా విపరీతంగా ప్రజానమూహం చేరినట్లు వార్తలువచ్చాయి. ఇంతమంది సినిమాతారలు ఒక చోట ప్రత్యక్షమయితే ప్రజలు విరగబడి చూడటంలో వింతేముంది? వీరిని చూచేందుకు వచ్చిన ప్రజలు రామారావుగారి పిలుపుకు ముగ్ధులై తమకున్న వస్తువులను యిచ్చేస్తారు. ఆరిగిందీ యింతే!

అయితే యింతమంది సినిమాతారలు వస్తున్నప్పుడు ప్రజలను అదువులో వుంచటం కష్టసాధ్యం. అయినాకూడా పి కేంద్రంలోకూడా ప్రజలు అల్లరిచేయకుండా క్రమశిక్షణతో మెలగినందుకు వారిని అభినందించక తప్పదు.

అయితే–ఒక్క గుంటూరులోమాత్రమే అవకృతి వచ్చింది. అన్ని కేంద్రాలలో వలెనే గుంటూరు జిల్లాపరిషత్తు, మునిసిపాలిటీ, పంచాయతీ సమితులు అన్నీ కృషిచేసి డబ్బు వసూలుచేసింది. మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఓపెన్‌ఎయిర్ థియేటర్ నిర్మించబడింది వీరిని చూచేందుకు ప్రజలు విపరీతంగా వచ్చారు. చుట్టూ వున్న బెట్టుపైకి చాలామంది ఎక్కారు ప్రదర్శనలు చూద్దామని! టిక్కెట్లు కొనుక్కున్నా కొందరికి లోనికి ప్రవేశం కలుగలేదు. పెద్దల రికమెండేషన్స్‌తో టిక్కెట్లు లేనివారుకూడా ప్రవేశించారు. బైటనిలబడిన ప్రజలు వెళ్ళిపోయారు. బైటనుంచి ప్రజలు రాళ్ళు విసరటంతో ప్రదర్శన అరుగుమండగా గందరగోళమైంది. రామారావుగారికి అవేశంవొచ్చింది. "నేనీవూళ్లో చదువుకున్నవాణ్ణి. ఈ వట్టణ ప్రజలు క్రమశిక్షణతో మెలగేవారు. మీరంతా నిశ్శబ్దంగా వుంటే ప్రదర్శనలు అరుగుతాయి" అని విన్నవించారు. అయినా ప్రజలు వినలేదు. బైటనుంచి రాళ్ళు పడటంతో లోపలి ప్రేక్షకులు లేచారు. పోలీసులు కలుగజేసుకోవలసిన తరుణం రాగానే రామారావుగారు ప్రదర్శనలను నిలిపివేసి వెళ్ళిపోయారు.

ఈఒక్క అపశృతి లేకుండా గుంటూరు ప్రజలుకూడా సహకరించివుంటే ఎన్. టి. ఆర్. బృందానికి ఎంతో సంతోషం కలిగించేది. మిగతా కేంద్రాలన్నీ క్రమబద్ధంగా ప్రవర్తించినవి.

ఈ బృందంవారు హైదరాబాద్‌నుంది తిరిగి వస్తుండగా, విజయవాడలో ఆంధ్ర ఫిలించేంబరువారు సన్మానించి, మద్రాసుకు సాగనంపారు.

ఎన్. టి. ఆర్. క్రమశిక్షణకు ప్రాముఖ్యతనిచ్చేవ్యక్తి. అయన ప్రతికార్యక్రమం తలపెట్టినా పకడ్బందీగా వుంటుంది. బయలుదేరేముందు ఎన్. టి. ఆర్. నేషనల్ డిఫెన్స్‌ఫండ్ కమిటీ తరపున ఒక శేవి నటీను ఏర్పాటు చేశారు. ఒక్కొక్కళాఖను ఒక్కొక్కరికి అప్పగించారు. అంతా సహకారంగానే జరిగిందికాని టూర్ ముగింపుకొని వచ్చిన తర్వాత యింతవరకు టూర్ విశేషాలనుగాని, అకౌంటుకు పోటోలనుగాని ప్రతికలవారికింతవరకు అందించగాని పడకపోవటం ఆశ్చర్యంగావుంది. బహుశా రామారావుగారు రాగానే వారి స్వంత ప్రతాన్ని పూర్తిచేసే గొడవలోపడి ఉండుటే కారణమై వుండవచ్చు.

ఏమైనా దేశహితైక కార్యాన్ని నెరవేర్చినందుకు ఎన్. టి. ఆర్. నేషనల్ డిఫెన్స్‌ఫండ్ కమిటీవారిని, నటీనటులను అభినందించక తప్పదు!

ఫిలిం జర్నలిస్ట్స్ సమావేశాలు

'నెప్టా' తరపున ఆంధ్రప్రదేశ్ ఫిలిం పత్రికారచయితల మహానభలు జనవరి 9 వ తేదీన జరుగునని తెలిసింది. ఫిలిం పత్రికారచయితలంతాచేరి దీనినిగురించి ఏమి చర్చిస్తారో, వీరందరికీ సమష్టిగా వుండే రక్షణస్టాలేమిటో, ఎందుకీ మహానభలో అర్థంకాదు.

ఫిలిం పత్రికారచయితలకు ఫిలిం పరిశ్రమలోనే గౌరవమర్యాదలు లేకుండా చేశారు. ఎవరికివారు ఎవరికితోచిన విధంగా వారువ్యాపారం చేసుకుంటున్నారు. కేవలం అడ్వర్టయిజ్ మెంట్లపైనే జీవయాత్ర చేసేవారూ లేకపోలేదు. వీరంతా ఒకచోటచేరి ఏవైనా ధర్మసూత్రాలను రూపొందిస్తారేమో తెలియదు. ఈసూత్రాలను పాటించేవారెవరైనా ఉన్నారా? ఉంటారా? అని నా ప్రశ్న. ఎవరికీ తెలియకుండా గప్‌చుప్‌గా కాలం వెళ్ళబుచ్చే ఈ ఫిలిం పత్రికారచయితలు అనవసరంగా వదిమందిలో పడటం దేనికి? ముందుగా, ఎవరి కార్యపిదవారు నిలబడితే–అదే పదివేలు! మహానభలు ఎలాగూ జరుగుతవికాబట్టి పోచేస్తారో చూద్దాం!

నవరాత్రి ప్రారంభం

డిసెంబరు 20 వ తేదీన హైదరాబాద్ సారథీ స్టుడియోలో పి. ఎ. పి. వారు నమర్పిస్తున్న విజయదామోదేశ్వరీవారి 'నవరాత్రి' చిత్రంకు నూతన యువదర్శకుడు తాతినేని రామారావు దర్శకత్వాన ప్రారంభోత్సవం జరిగింది. నాగేశ్వరరావు, సావిత్రి ముహూర్తం షాట్‌లో పాల్గొన్నారు. 'నవరాత్రి' తమిళ చిత్రం నిర్మాత దర్శకుడు ఎ. పి. నాగరాజన్ కెమెరాస్విచ్ ఆన్‌చేశారు, జెమినీ

—కొరవ 11 వ పేజీలో

WANTED TUTOR

at, Nellore, whether male or female who can devote whole time to bring up two children of about 10 years age.

Please contact :-
Advt. Box No. 147.
ZAMIN RYOT,
Nellore.

రెండు మిద్దెటిండ్లు అమ్మబడును

నెల్లూరు ట్రంకురోడ్డు టవుజాహాలు ఎదుట దండువారివీధి నె. 223, 224/17 మున్సైపేలుకు ఇంజనీరు మతింపు చేయబడిన 36 అంకణముల రెండు మిద్దెలు, పైయిద్దె, కొట్టాయి, కరంటుగలది అమ్మబడును. కొనదలచుకొన్నవారు చూడింది అడ్వానుకు వ్యాయగలరు.

T. S. NAIDU, 39 Plot 160,
Jawahar Nagar Goregaon,
BOMBAY-62.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు : ఐ. పి. 32/1956.
అమరా శివయ్య–తండ్రి వీరయ్య అనకట్ట రోడ్డు, రంగనాయకులపేట, నెల్లూరు.

—ఇజాపార్వెంటు.

ప్రై నెంబరు యిజాపార్వెంటువల్ల రావలసిన బాకీలకు యీ ఆఫీసులో దాఖలు కాబడియుండు క్రెడిటర్ల బాకీ రుజువుపత్రములనుగురించి యే క్రెడిటరయినా ఆక్షేపించేయెడల అట్టి ఆక్షేపణను యీ ఆఫీసులో 10-1-66 తేది పగలు 2 గం. లోగా తెలుపుకొనవలెను.

—వి. విశ్వనాథం,
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు.

యేలూరు డి॥ము॥ కోర్టులో

E. P. No. 431 of 1964.

Sc. No. 305 of 1963 E. S. C.

కొనకళ్ళ ఆదినారాయణ —వాది.
వుమ్మా పురుషోత్తమరావు వగయిరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రిదారికిగాను ప్రతివాదులు తాలూకు షెడ్యూలు ఆస్తి ప్రై కోర్టువారివల్ల 17-1-1966 తేదిన వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- వ. గో. జిల్లా, యేలూరు తా॥, వీరమడోలు నబు వి. గుండుగొలను గ్రామంలోని ప్రతివాదుల తా॥ పెంకుటిల్లు - ప్రస్తుత వివరం:- గుండుగొలను పంచాయతీ 4-వవార్డు నెం. 533 ది గల పెంకుటిల్లు – ప్రస్తుతపు హద్దులు:- [తూ] నంగెట్ట వెంకటస్వామిగోడ అ. 55 లం [ద] వుమ్మా శీతామహలక్ష్మి ఇల్లు అ. 48 లు [ప] రాజపిది అ. 48 లు [వు] రాజపిది అ. 50 లు. యీ హద్దుల మధ్య చ. గ. 307 5/9 ల నేలమున్నూ ఇందులోని పెంకుటిల్లు. నవరు యింటికాలాతు యావత్తు కల్పసామానులు నహా.

—సర్కారుపాటు రూ. 2000/- లు.

—కన్నెగంటి వెంకటనుబ్బారావు, వాది అడ్వకేటు.

కుప్పం–బొల్లి

నర్వమేహవ్యాధులకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు—నెల్లూరు.
వేలాయుధలియార్ వ్యక్తిగావుప్రత్యక్ష

మహబూబ్‌బాషా వాకాడు

ప్ర: తెలుగుచిత్రాలను ఇతర భాషలలోకి 'డబ్' చేస్తున్నారా?

జ: ఎందుకు చేయటంలేదు! తెలుగు 'భక్త విక్రమార్క', 'జయసింహ', తమిళ 'రక్తతిలకం' మొదలైనచిత్రాలు హిందీలోకి డబ్ చేయబడినవి. ఇప్పుడు తెలుగు 'పాండవ వనవాసం' బెంగాలీలోకూడా డబ్ చేయబడింది.

ప్ర: 'మూగమనసులు' హిందీ చిత్రంలో గౌరిపాత్రకు జమునను బుక్ చేయుటకు కారణం– ఆపాత్రను హిందీతారలలో నిర్వహించేవారులేరనా? ఆ చిత్రానికి బాక్సాఫీస్ దృశ్యాలు ఎక్కడ తీస్తారు?

జ: తెలుగుచిత్రంలో జమున మంచిపేరు సంపాదించుకుందికదా! ప్రైగా– ఆమె అంతకుముందు హిందీచిత్రాల్లో నటించిందికూడా. నిర్మాతలకు ఆమె సౌకర్యంగా వుంటుంది. ఉత్తరప్రదేశ్‌లో యెక్కడో లొకేషన్స్ చూడివచ్చారని తెలిసింది.

'హంస' కావలి

ప్ర: "చెప్పలేని ఆ హాయి ఎంతో చెప్పగ వుంటుందోయి" అంటూ 'ఆత్మబలం'లో చెలికానిగుండెలకు హత్తుకుపోయిన వి. నరోత్తమదేవి వివాహం యెప్పుడు?

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 వేడ్స్ రోడ్, మాంబళం,
మద్రాసు–33.



జ: వేడి చల్లారినతర్వాత!

ప్ర: వి. నరోత్తమదేవి దేశరక్షణనిధికి ఎంత సహాయంచేసింది?

జ: ఒక్కసారిగా కారుపోయినా అప్పుడప్పుడూ యిస్తూనేవుంది – బంగారంతో సహా.

బాలసుబ్రహ్మణ్యం అక్కంపేట

ప్ర: మీరు ఒకప్రశ్నకు సమాధానమిస్తూ– "ఎం. జి. ఆర్. ను నేనింతవరకు సరిగ్గా గుర్తించలేదు" అన్నారే, అంటే అయనపై మీ వుద్దేశ్యమేమిటి?

జ: నా సమాధానాన్ని అంతకుమించి వివరించనవసరంలేదు.

మదనమోహన్ కురిచేడు

ప్ర: దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్ అడ్రస్ ఏమిటి?

జ: గౌరీ ప్రొడక్షన్స్, 23A. మురగేశ ముదలియార్ వీధి, మద్రాసు–17.

టి. వి. రమణారావు ఈదగాలి

ప్ర: 'హిందూనేషన్' పత్రికపై మీ అభిప్రాయమేమి?

జ: ఈ విశాల విశ్వంలో జరుగుతున్న అనేక వ్యాపారాలలో అదొకటి!

సి. రాజేశ్వరరావు కావలి

ప్ర: 'ఇల్లాలు'లో లండనులోనున్న వేణుగోపాలరావుకు తనభార్య రాధ వ్రాసిన ఉత్తరంలో "కలలోనైనా మిమ్మల్ని చూద్దామని వగలుకూడా నిద్రపోతున్నాను" అని వ్రాస్తుంది. అంటే అమె భావమేమిటి?

జ: అంటే – శర్కరోనం చకోరపక్షిలా కాచుక్కూర్చుందన్నమాట!

బి. ప్రభాకరరావు పెంకటగిరి

ప్ర: 'ఋణానుబంధాలు'లోని ఒక పెండ్లిదృశ్యములో పెండ్లికొడుకుగా 'తేనెమనసులు'లోని కృష్ణనటించాడని నేనంటే కాదంటాడు నామిత్రుడు. ఏదినిజం?

జ: మీమాటే నిజం.

ఆర్. బి. రావు కోట

ప్ర: పత్రికలలోవేసే మోనవు సినిమాకంపెనీల ప్రకటనలపై మీ వుద్దేశ్యం?

జ: ఏంచేస్తాం! సంఘంలో కొంత భుజ్జును కూడా భరించవలసివుంది.

పి. ఎన్. శాస్త్రి ఒంగోలు

ప్ర: చిత్రసీమలో కళాదర్శకుని పాత్ర ఏమిటి?

జ: కళాదర్శకుడు– ఆర్టిస్టులు ధరించే దుస్తులెలావుండాలి, హైర్‌స్టయిల్స్ ఎలావుండాలి మొదలుకొని, సెట్స్ స్కెచ్‌వేసి, దగ్గరుండి తయారుచేయించాలి.

రఘురామయ్య టి. పి. గూడూరు

ప్ర: నటాయక కార్యక్రమాల్లో రామారావు పాల్గొన్నట్లు నాగేశ్వరరావు పాల్గొనడేమి?

జ: రామారావుకు ప్రజల్లోక్రిందిరబడివాళ్లలో చైతన్యం తీసుకురావాలని అభిప్రాయం. నాగేశ్వరరావు తనకున్నదానిలో తృణమో ఫణమోయిచ్చి సాయపడాలని అయన వుత్సాహం.

రాజా వేణుగోపాల్ నెల్లూరు

ప్ర: రామునిపాత్రకు రామారావు, హరనాథ్, కాంతారావులలో ఎవరు బాగా రాణిస్తారు?

జ: రామారావు, హరనాథ్, కాంతారావు– వరుసక్రమంలో!

సుధారాణి నార్తురాజుపాళెం

ప్ర: మీ జవాబులు చదువుతూంటే మల్లెపువ్వుల పరిమళం వెదజల్లుతూన్నట్లు వుంటుంది!

జ: మల్లెపూవులంటే నాకు మహా మక్కువ!

కె. వి. శివయ్య టి. పి. గూడూరు

ప్ర: 'దొంగపిడుగు' యెంతవరకు వచ్చింది? నాయకీనాయకులెవరు?

జ: పద్మనాభం, గీతాంజలి హీరో-హీరోయిన్లు. ప్రస్తుతం ముదిఫిలిం కబుర్లలో వుందికాబట్టి మరికొంత ఆగ్యం జరుగవచ్చు.

—కొరవ 11.వ పేజీలో

నెర్విటాల్

నరముల బలహీనత -
- రక్తపుపోటుకు

అంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, తక్కని దేహదారుఢ్య మొసగును. నిస్సత్తువ, నిస్పృహ, మలబద్ధకము, కాళ్లతిమ్మిరులు, తలతిరుగుట, పాండుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, తరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీంతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-50 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O.S. 270 of 64. E.P. 303 of 65.

అనిల కృష్ణకుమారిగారు — వాది.
వాకం వెంకటసుబ్బవల్లి లావణ్యమ్మగారు } — ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీదాకీలాను ఉదిగువ మదహరించిన ఆస్తిని పై కోర్టువారియెదుట 18-1-66 తేదిన పగలు 10 గంటలు లగాయతు యీలము వేయబడును పాటదారులు వచ్చి పాడుకొనవచ్చును.

వాది కిమ్మతు రూ. 5000/- లు.
అమినాకిమ్మతు రూ. 7000/- లు.

— షెడ్యూలు —

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తా॥ కాకినాడ గ్రామం తాలూకు, చినకొండవారివీధిలోని పుత్తరంగ్రేటిని వున్నటువంటి పూర్వపు (old) నెం. 6 వ వార్డు, క్రొత్త వార్డు (new) నెం. 15 వ, (old) M.C. నెం. 6/1493, 6/1910 వ్లు క్రొత్తం లు నెం. 15/5084 వ, డోర్ నెం. 15/25-5-30 గల నివేశనస్థలం, అందలి పెంకుటిల్లుకు హద్దులు:- 1-వ వ్రతి: [తూ] 2, 3 ప్రతుల స్థలం 40 గ. [ద] రాజవీధి 18 గ. [ప] చినకొండవారిగోడ 40 గ. [ఉ] బ్రహ్మకౌతు కృష్ణమూర్తిగారి స్థలం 18 గ. 2-వ వ్రతి స్థలం:-[తూ] నూరెడ్డి అప్పారావు 29 గ. 1 అ, చినకొండి రాజారావు, వల్లభోతుల వెంకట్రాజు గోడకొంత [ద] 3-వ వ్రతి స్థలం కొంత, కుందేళ్ళ రామలింగస్వామిగారిగోడ కొంత 9 గ. 1 అ. [ప] 1-వవ్రతి 29 గ. 1 అ. [ఉ] వీరా వెంకయ్యమ్మగారి స్థలం 12 గ. 3-వ వ్రతి స్థలం:- [తూ] కుందేళ్ళ రామలింగస్వామిగారి గోడ 12 అ. [ద] డిటో 6 అ. [ప] 1-వవ్రతి 12 అ. [ఉ] 2-వ వ్రతి 6 అ. ఈ హద్దుల మధ్యనున్నమైన 1, 2, 3 వ్రతుల మధ్యస్థమైన స్థలం. ఇందులోవున్న రెండు బిల్డింగున్నూ, యావత్తు గృహనిర్మాణములున్నూ, తలుపులు, ద్వారబంధములు, పైకప్పు వగైరాలుసహా. యిందులో వ్రతివాదులకు గల వాయింటు ½ వంతున్నూ, 1-వ వ్రతివాదికి గల జీవితకాలపు హక్కున్నూ సహా.

—యం. సుబ్బారావు &
—వి. వెంకటరత్నం, వాదిఅడ్వకేట్సు

పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

డాక్టరు సి. రంగయ్యంగారు,
లింగాయతుల పేట—నెల్లూరు



సంక్రాంతి ముగ్గులు—

ఇది వుత్త ఆచారమేకాదు—
కళాదృష్టి, కళాసృష్టికూడా!

ధనుర్మాసం ప్రవేసించి అప్పుడే 15 రోజులు గడచాయి. ఈ 15 తేదీనుండి పండుగనెలగా పరిగణిస్తాము. ఈనెలలో సంక్రాంతి వేడుకలు, గొబ్బెమ్మలనుపెట్టి గొబ్బితట్టే పడచులు, ముద్దబంతిపూలు, రంగవల్లులు దర్శనమిస్తాయి. వైకుంఠ వాకిళ్లలో, తంగేడుపూలు, గుమ్మడి పూలతో వింతశోభలతో కళకళలాడుతవి.

కొందరు అతిదక్షగా, ఎంతో మనోహరంగా ముగ్గులు వేస్తారు. ఈ ముగ్గులలో చుక్కల ముగ్గులు, గీతల ముగ్గులు, ఆకులు, పూలు, పిట్టలమాదిరి ప్రకృతి అనుకరణ డిజైన్లు, నాగబంధాలు, తులసికోటలు, రథాలూ, యిలా యెన్నోరకాల అందమైనవి వుంటాయి. దీనికి పూర్వం ముగ్గుల పుస్తకాలుకూడా యీ నెలలో యెక్కువగా అమ్ముడుపోయేవి. ముగ్గులు గృహాలంకరణ, గృహదేవతాలంకరణ స్త్రీలో రసాత్మకదృష్టిని, లాలిత్యాన్ని కలిగిస్తుంది. స్త్రీలో యీ దృష్టి లోపించిందంటే జీవితం ఎండుబారి యాంత్రికంగా రసవిహీనముగా తయారవుతుంది.

మనం ఎన్నో మతాలవారిని చూస్తుంటాము. ఏ మతంవారైనా వారి ఆచారాలనూ పండుగలనూ, ఆచరిస్తారు. తెలియని వారికి వాటినిగూర్చి గొప్పగా చెబుతారు. అధునికులుగా తలచే ఇంగ్లీషువారుకూడా వారి క్రైస్తవమతానికి సంబంధించిన ప్రతి పండుగా ఆచారవంతంగా జరుపుకుంటారు. పండుగ పేర్లతో మిత్రులను గ్రీట్ చేస్తారు. తప్పకుండా చర్చికివెళ్ళి పండుగకు సంబంధించిన దేవుని వాక్యాలు వింటారు.

మనం అంధులముమాత్రం అన్నీ మూఢాచారాలు; పండుగలువద్దూ, ఆచారాలూవద్దూ;అంటూ కొట్టిపారేస్తుంటాము. మన తరువాతి తరాలవారికి పండుగలు, ఆచారాలు తెలుసుకోవాలంటే చరిత్ర గ్రంథాలు తిరుగేయవలసి వుంటుంది.

శ్రీమతి రేబాల దమయంతీదేవి

వేయబంగుకంది మాట్లాడుతూ నా స్నేహితురాలు అన్నారు కదా! 'రోజూ వీధి గుమ్మాల్లో బుట్టెడు ముగ్గులతో యీ ముగ్గులువేయుటం కాలంవ్యర్థం చేయుటమే. ఇదో చాదస్తం. ఆచారాలు, అలవాట్లూ అంటారు పాతచింతకాయ పచ్చడిలా. మనవారికి కాలము విలువ తెలియదు. విదేశాలవారు చంద్రమండలానికి ప్రయాణం చేస్తున్నారు. సైంటిఫిక్‌గా ఎంతో పురోగమిస్తున్నారు. మనమింతేసే,—అంది కాస్త వ్యంగ్యంగా, హేళన ధ్వనిస్తూనూ.

ఇలాంటి అత్యంత అధునికుల అభిప్రాయాలు చూచే కాబోలు హరీంద్రనాథ చట్టోపాధ్యాయ ఒకమారు అంటారు "విమానాలు, రక్కసి యంత్రాలు కని పెట్టిన మానవుడు సచేతనంగా ఓ చిన్ని చేమంతిపువ్వు చేయగలడా?" అని ఎవరు ఎంత పురోగమించినా ఓ అతీత శక్తికి లోబడాల్సినదే. ప్రశాంతంగా, ఆనందంగా తృప్తితో జీవించే మన జీవితం సుఖవంతమూ ఆదర్శవంతమూ అని మరో స్నేహితురాలి జవాబు.


ముగ్గులు వేయటం, వంటచేయటం, కుట్లుకుట్టటం, పూలు అందంగా మాలలల్లడం మాకురాదు—అని కొందరు స్త్రీలు, అదివీదో గొప్పవిషయంలా మాట్లాడుతుంటారు. మోటుపనులు అని కొందరు అసహ్యించుకొంటారు. అంతస్తుకు తక్కువ అనేవారూ వున్నారు.

ఇలాంటివారే రేఖాచిత్రాలను, వంగ్య చిత్రాలనూ ఆసక్తితో చూస్తారు. పెయింటింగ్స్, మాడర్నుఆర్టు అంటూ ఎగబడుతారు. చీరలు నిండా అవే. ముగ్గులుకూడా కళాత్మకదృష్టితోచూస్తే చాలా బావుంటవి. కాని ఆ దృష్టితోచూడాలి. కళాదృష్ట్యా చిత్రకళకున్న ప్రాముఖ్యం ముగ్గులకుందేమో! ఒకే ముగ్గును అనేక విధాలుగా మార్చివేసేవారు, అతి గమ్మత్తుగా చుక్కలను గీట్లతో కలిపేవారుంటారు. ఆ వెయ్యడంలో నాజూకు, కలవడంలో మెలకువలు ముగ్గుకు ఎంతో అందాన్ని, గృహాంగణాలకు వింతశోభను మార్చుతాయి.

అందాన్ని చూచి సరవశించేవేళం స్త్రీవి. తన అలంకరణ, పిల్లల అలంకరణ,

మన ప్రతి పండుగకూ, సాంప్రదాయానికి చిహ్నం ఈముగ్గులు. ముగ్గులు సృజనాత్మకదృష్టికి చిహ్నాలు. ఆడపిల్లలు చదువులతో ఇవి మరచిపోతున్నారు. చదువు ముఖ్యమే. కాదని ఎవరంటాము. కాని చదువుతోపాటూ తీరికవేళల్లో ఇవీ నేర్చుకోవచ్చు. చదువు ధనార్జనకే కాదుగదా జీవితం. గృహజీవితానికి అందం, ఆనందం కూడాకావాలి. మొదట చక్కగాకుదురుగా రాకపోయినా క్రమంగావేస్తే అవే చక్కగా వస్తాయి. చక్కగా ముగ్గువేసినప్పుడు ఎంతో ఆనందం. ఎంతో గొప్పగాకూడా అనుభూతిపొందుతాము. చక్కగా డ్రాయింగ్, సైన్సు బొమ్మలు వేయగలిగిన అమ్మాయిలకు ముగ్గులు రావంటే నవ్వురాదా? ప్రయత్నిస్తే తప్పక వస్తాయి. చక్కని ముగ్గులుచూచి ఆనందించలేనంతగా మనం మొద్దుబారకూడదు. అదో గొప్పకాదు. తెలుగుస్త్రీలు ముగ్గురాదంటే పింటావుంటుంది? వీటిలో ఉత్త ఆచారమేకాక కళాత్మక సృష్టికూడా నమ్మిశ్రమైవున్నది. స్త్రీ కళాస్వరూపిణి. ఆమె చేతులలో సర్వకళలూ రాణిస్తాయి. మీకు నా నూతన సంవత్సరాభినందనలు.

—



(3 వ పేజీకొరవ)

అమెరికా తదితరశక్తులను, దాని గులాములను ఓడించవలెనని పట్టేను. రష్యా సమాధాన మార్గాన్ని కోరుతూనేవున్నది. వియత్నాం రష్యా హితోక్తినునరించి కాసేపు రాజీమాట, చైనా హెచ్చరికననుసరించి కాసేపు హుంకరింపు మాట మాట్లాడుతున్నది.

ఈ స్థితిలో రష్యా-అమెరికా-ఉత్తర వియత్నాములను కూడదీసి ఈ నాయకత్వ శక్తిద్వారా చైనా మూర్ఖత్వాన్ని ఓడించవలసియున్నది. ఈ పిల్లిమెడలో గంటకట్టేదెవరు?

• • •

అమెరికా టిటాన్ 3 సి అనే గొప్ప శక్తివంతమైన రాకెటును విసిరింది. నాలుగు వేర్వేరు 'ఉపగ్రహాలు' యిందుమూలంగా అంతరిక్షంలోకి ప్రయోగమైపోయి నిర్ణీతమైన సమయంవరకు తిరుగుతూనేవుంటవి. త్రిశంకు స్వర్గంలో అక్కరాలా వున్నట్లుండి, ఒకచోటవుండక, 20 వేలమైళ్లఎత్తున భూమిచుట్టూరా తిరుగుతూవుంటవి.

ఈ ఉపగ్రహాలలో రెండు వార్తలందించేవి. ఖండాంతరాలకు ఈ సాధనాలు అతి శీఘ్రకాలంలో వృత్తాంతాలను అందించగలవు. మరిరెండు వుపగ్రహాలు సూర్యశక్తివలనకలిగే పరిణామాన్ని, రేడియో కాంత్రికశక్తిని పరిశీలించగలవు.

మళ్లీ మాట్లాడితే, మరికొన్నాళ్లకు, నెలరోజులు యిద్దరువ్యక్తులు లోపలవుండి అంతరిక్షాన ఏర్పడివుండే ఒక పరిశోధనాగారం లేక స్పేస్‌స్టేషన్ నిర్మాణం కావడానికి టిటాన్ 3 సి వినియోగమవుతుందని అంటున్నారు.

ఈ పంక్తులు వ్రాస్తూవుండగా టిటాన్ కార్యక్రమం అనుకున్నట్లుగా సాగలేదని తెలిసింది. ఈసారియత్నంలో సాఫల్యం లభిస్తుంది.

ఇంతకూ రష్యన్లు, అమెరికన్లు భూమిమీద నిల్చేటట్లులేరే? ఆకాశాన ఈ గారడీ ఏమిటండీ? లోకం నమ్మరానిదైపోయినది!

• • •

రోడీసియా సమస్య బ్రిటిష్ టోరీలను చీల్చింది. ఆయిల్ ఆంక్షలను బలపరుస్తూ కొందరు, విరోధిస్తూ కొందరు ఓట్ చేశారట పార్లమెంట్‌లో. ప్రభుత్వపు రొడీసియా నీతిపై అవిశ్వాసాన్ని ప్రకటించే టోరీ తీర్మానాన్ని కొందరు అమోదించారు, కొందరు దానికి అంగీకారమియ్యకుండా తటస్థంగా వుండిపోయినారు.

ప్రజాస్వామికంలో ఇట్టి వింతలు జరుగుతూనేవుంటవి—సంకటసమయాలలో.

ఇంతకూ జాంబియా గతి? రొడీసియాలోని మొండిమనుషుల దుశ్చర్యవలన కరీబా డాం (dam) దెబ్బతింటే, ఈసీమ చాలా నష్టపడిపోతుంది.

• • •

యూరప్‌లో సంఘర్షణ తగ్గుతున్నది— అది ఆసియాకు బదిలీ అయినదిగాబోలు!

బరానలోని కమ్యూనిస్టుసీమలు, కమ్యూనిస్టేతరసీమలు కలిసి డిసెంబర్ 15 న సర్వప్రతినిధిసభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టినారు. దాని తాత్పర్యం: 'తమలో తమకుగల పేచీలను, ఘర్షణలను యూరప్‌దేశాలు తగ్గించుకోవలెను.' ప్రపంచసంస్థ పొలిటికల్ కమిటీ ఎదుటకు వచ్చిందీప్రతిపాదన.

రుమేనియాద్వారా యిది వచ్చింది. ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా (క), డెన్మార్క్, ఫిన్లాండు, హంగరీ (క), స్వీడెన్, యుగోస్లావియా (క).

ఘర్షణలను తగ్గించుకోవడమేగాక, పరస్పర సహకారమార్గాలను ఈరాజ్యాలు వెతకవలెననికూడా ప్రతిపాదనలో పేర్కొన్నారు.

పై వృత్తాంతం అందిన సమయంలోనే పాశ్చాత్యదేశాలలో తయారైన అటమిక్ రియాక్టర్లను తూర్పుయూరప్ కమ్యూనిస్టుసీమలు త్వరలో పొందగలవనే శుభవార్త కూడా అందినది. (డిగాల్ 'ఐక్య'లో వాస్తవికభాగం యెంతవుందో గమనించారా!)

ఈ రెండవయత్నంలో తూర్పుజర్మనీ, పోలండ్, బల్గేరియారాజ్యాలున్నవి. వీటికి నాయకుడు రుమేనియా. నదిపైనదరకు బొరికితే పాశ్చాత్యసీమలనుండి న్యూక్లియర్ ప్లాంటును కొంటానని ప్రకటించింది. మాస్కో పెద్దరికంనుండి ఈసీమ ఏనాడో తన్నుతాను వైదొలగించుకున్నది.

అంతర్జాతీయ అటమిక్‌ఏజన్సీ తనిఖీని అంగీకరిస్తాననికూడా రుమేనియా ప్రకటించింది. రష్యా - అమెరికాలకు ఈ తనిఖీ యిప్పటికీ వివాదాంశంగానేవున్నది. అయినప్పటికీ రుమేనియా దానిని అమోదించడంలో యెంతటిస్వేచ్ఛను ప్రదర్శించినదో విదితమవుతున్నది.

రుమేనియాలో ఆయిల్, గాస్ పదార్థ సంపద విస్తారంగావున్నది. థర్మల్ స్టేషన్ల ద్వారా దానిని వృథాపోనీయక వినియోగించవలెనని ఆసీమ తలంపు. ఇందుకై రష్యాజాసంస్థలు, పాశ్చాత్యసంస్థలు కంట్రాక్టులుపొందడానికి పోటీపడవచ్చును.

• • •

టిబెట్‌మీద ప్రపంచసంస్థలో ఓటింగ్ వివరాలు తెలిసినవి. రష్యా, చైనాలమధ్య మంగోలియా యెటువంటిదో చైనా—ఇండియాలమధ్య టిబెట్ అటువంటిది. కాని, రష్యన్లు ఆత్మహత్యాసదృశమైన విధానాన్ని అవలంబించారు; తోక—వెంబడి—నారాయణా అని తూర్పుయూరప్ ఎర్రటిసీమలు దానిననుసరించినవి. టిబెట్ పూర్తిగా చైనావశం కావడానికి తోడ్పడి, మంగోలియా చైనాకు పోకూడదంటే కుదరదు.

మనదేశంలో బంగాళం దాటినా, రష్యాలో ఆసియాలోకి కాలిడినా అనేక మందిప్రజలు చైనా — జపానువాసులవలె కన్పిస్తారు. రూపురేఖలే ఫలానాదేశ ప్రజలనడానికి ప్రామాణికాలైతే, చైనాఆశలకు అంతే వుండనవసరంలేదు.

కావున, తమ శ్రేయస్సుదృష్ట్యా, మన టిబెట్టును తమ మంగోలియాకు సమానంగా యెంచుకోవడం మంచిది.

ఐర్లాండ్, ఇజ్రాయిల్, జపాన్ మన కనుకూలంగా ఓట్‌చేసినవి. బర్మా, నేపాళం కలిసిరాలేను. కారణం చదువరులూహించలేరా? అందుకనేగదా శాస్త్రి బర్మా వెళ్లిందీ, నేపాళప్రభువును యిక్కడకు రప్పించినదీ!

ఇకమీద అట్టి అవాంతరం జరగదని ఆశించెదము.

• • •

మేమన్న ముక్కలకు సాక్ష్యమిదిగో రానేవచ్చింది! డిసెంబర్ 15 వార్త — ఢిల్లీనుండి యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా ద్వారా— తజకిస్తాన్-సింకియాంగ్ సరిహద్దులలో ఇటు రష్యా, అటు చైనా సైనికసమీకరణ చేసినవి.

తజకిస్తాన్ రష్యాప్రాంతం (దానికి పైనవుండే కజక్‌స్తాన్ రాజధాని టాష్కెంట్). సింకియాంగ్ చైనాప్రాంతం; ఇందులో చైనాప్రభుత్వం రష్యానాయకులపై దుష్ప్రచారంగావించి, దానిని సహించనివారిపై దమననీతిని ప్రయోగించిందట. ఆప్రాంతపువాసులు ముస్లిములు అధికసంఖ్యాకులు. అయిదులక్షలమందిని చైనావారు తరిమితే, తజక్‌స్తాన్‌లో వారు తలదాచుకున్నారట; రష్యన్లు వారిని కాపాడుతున్నారట.

సింకియాంగ్ మంగోలియా ప్రాంతంలోని విశాల భూభాగంలో వాక అల్పఖండం.

• • •

పెకింగ్-మాస్కో సంవాదాన్ని బహిరంగంగా జరుపుతారా, బస్తీ మే సవాల్! —అని డిసెంబర్ 21 న చైనా 'పీపుల్స్ డెయిలీ' పత్రికలో ప్రకటించారు. 'ప్రావ్దా'లో చైనాకు విరుద్ధంగా వచ్చిన వ్రాతలను ఖండించారు. అమెరికాతోకలిసి రష్యా ప్రపంచాధిపత్యాన్ని పొందవలెనని రష్యానుపాలించే రివిజనిస్టుల మతమని ఆరోపించారు. వివరిపిల్పి వాణిశానందం!

—

కూనిరాగాలు

(5 వ పేజీ కొరవ)

చేశాడు, సొమ్మొత్తు మంత్రిగారి నమక్షంలోనే. ఆరోవణ నెంబర్‌వన్ వీమిబయ్యా అంజేఁబుడా మహోపనత వహించిన పంచాయతీ రాజ్యంలో తమ పంచాయతి స్వంత డబ్బుతో అప్పరాల్ పౌర పంచాయతీ కార్యాలయ భవనం కట్టుకోవడానికి వాలుగేళ్లు పట్టింది. ప్రభుత్వం అడుగడుగునా ఎంత విసిగించాల్నో అంతగానూ విసిగించింది! "మేముఇందుగ్గా గ్రాంటూ అడగలేదు, అవ్వు అడగలేదు. మా సొంత డబ్బుతో కట్టుకొంటాం అన్నాం. పంచాయతి పీర్మానం, నమితి పీర్మానం అస్సి అయినాయి. అస్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కోసం అర్జీ వ్రాసుకుంటే, అకాగితం నానారకాల అఫీసులచుట్టూ తిరిగీ, నానావిధాల ప్రశ్నలస్సి వేయించుకొని, వాటన్నిటికీ జవాబులు జతచేసుకొని, తిల్లా పంచాయతీ ఆఫీసు, కలెక్టరాఫీసు, పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీసు వొకటేమిటి ఎన్నెన్నిరకాల ఆఫీసులో తిరిగి మళ్లీ కలెక్టరాఫీసు మీదుగా వరమవద సోపానవటంలో మాదిరిగా దిక్కూ మొక్కూలేకుండా నంచారంచేసి కడకు 'మీరు పంచాయతీ భవనం కట్టుకోవస్సు' అనే అర్జీరు కాగితం వచ్చేనరికి నిండు నాలుగేళ్లు పట్టింది. తీరా కట్టుకొందామంటే సీమెంటుదొక వెడద వచ్చి పడింది. ఒక్కడకుబోతే యిక్కడకు, ఇక్కడకుబోతే అక్కడకు అనిపిస్సి, అప్పుడొక బస్తా యిక్కడొకబస్తా చొప్పున తెచ్చుకొనే నరికి తలప్రాణం తోకకొచ్చేసింది. అయిదో యేడు పూర్తయ్యేనరికిగాని భవనం పూర్తి చేసుకోలేకపోయాము." అన్నాడు.

అట్లనే ఆరోవణ నెంబర్ టూకూడా వినండి: ఒక బిన్న హాస్పిటల్ లాంటిది కట్టుకొందామంటే మీపూరుకు నెల్లూరు 5 మైళ్లలోనే వుందిగనుక మీపూరికి హాస్పిటలు అనేది అక్కర్లేదన్నారు. మా సొంత డబ్బుతో కట్టుకొందామన్నా వీలుకాదన్నారు. కడకు బిన్న ఆయుర్వేద ఆసుపత్రి లాంటిది కట్టుకొందామన్నాకూడా ఎన్నో అడ్డంకులు. ముందు వీలుకాదన్నారు. తర్వాత మీ సొంతడబ్బుతో అయితే సరే నన్నారు. ఆ తర్వాత 5 యేళ్లపాటు మీ సొంతడబ్బుతోనే మందులూ, గిందులూ కొనుక్కునేబడ్డయితేనే అన్నారు. ఈఅడ్డు నవాళ్లకస్సి సమాధానాలు చెప్పుకుంటూ పోయేనరికి మళ్ళీ దినిగిపోయాం. మళ్ళీ దాదాపు 2 సంవత్సరాలు తిరగంచేగాని యీ ఆయుర్వేద ఆసుపత్రిని మా సొంత డబ్బుతో, 5 యేళ్లపాటు మా సొంత ఖర్చులతో కళ్లకుచూడలేకపోయాం.

ఆరోవణ నెంబర్ త్రీ: మావూరికి మంచి సిటి బెడద నాటాయమయా తనగా వుంటుంటే ఒక మంచిసిటి వచ్చకానికి ముందు 5 వేలుదాక డిపాజిట్‌కట్టి, ఎస్టిమేట్లు తయారు చేయించుకొని, నమితి ద్వారా శాంక్షన్ చేయించుకొని, ఆపైన టెల్డావరిషత్‌ద్వారాకూడా మంజారు చేయించుకొని, కడవ ఇంజనీరింగ్ ఆఫీసుకు పంపుకుంటే అరునెల్లదాకా అతీగతీలేకుండే మనిషినివంపి కనుక్కొంటే ఎస్టిమేట్ తయారు చేయడంలో లోపాలున్న వి గనుక తిరిగి పంపుతున్నాం అని రెండు నెల్లక్రితం చెప్పారుకాని, మూడోనెలకూడా పోవస్తున్నా ఆ కాగితాలేవో యింతదాక తిరిగి వంపలేదు. ఇది శాంక్షనై వచ్చే నరికి ఇంకెన్ని సంవత్సరాలు వస్తుందో?

ఆరోవణ నెంబర్ ఫోర్: అయ్యా మావూరిచాల్వ వూటనిళ్ళలో రెండోకారు పండించుకొంటాం, మీరు ఇందుకుగా ప్రత్యేకంగా వేరేగా సిల్టు వదలవస్సేము; ఆ వచ్చే వూటనిళ్లతో సరిపెట్టుకొంటాం; ఆ వూటనిళ్ళు కాల్వలోబడి వృధాగా నముద్రానికి పాయ్యేబదులు రెండోకారు పండించుకొంటాం. పండినంతవరకు మీకస్తు మీకు చెస్తాం—అని విజ్ఞప్తి చేసుకుంటే ఎకరాకి ఐదింతల దొవ్వున పెనాల్టీలు వేస్తారా? ఇంత ఘోరాతి ఘోరమైన వరిస్థితుల్లో ఏ సిగ్గుమాలిన నర్వ్‌సెన్స్ వనిచేయగలడు? ఏ దిన్నవని చేద్దామనే పుత్సాహం వుండినా అది యీ వరమ లబ్ధాకరమైన దోరణుల్లోపడి వలిగిపోయి నిశ్శ్వరి పోమా? చెవ్వాకుంటే కడువు మండిపోయే వరిస్థితిగాదూ? ప్రతి స్వల్ప పనికి నానా రకాల అఫీసులచుట్టూ కార్డకు బలపంకట్టుకొని అదేవనిగా తిరగాలంటే దూన తెగిపోదా? వీమిబీయాల్సా? వీమిబీ వద్దనులు? అవిసిది చరిపాలనని అందామా? అబందర వరిపాలన అందామా? ఇది ఒక మామూలు క్రింద తయారైందా? ఇది మారదా? మారకపోతే మనదేశం వీంకావాలి? మన గ్రామసీమలు వొక్కదెబ్బన ముందుకెల్లా పోవాలి?

ఇదీ అయిన ఆవేదన సారాంశం! నాలో క్షణంపాటు కలవరపాటు కల్గింది. ఇంత దౌర్భాగ్యమైన, వరమలబ్ధాకరమైన వరిస్థితుల్లో వున్నామా మనం అనిపించింది. మనకు మోక్షం అనేది యీ యుగంలో వుంటుందా?

—

ఒంగోలు

(5 వ పేజీ కొరవ)

శీలన మూడునమితులకు చెందిన ముగ్గురు నహకారవినిరణాధికారులుకాకుండ, ఒకరి చేతనే వరిపించివుంటే ఈ ఆలస్యం జరిగి వుండేదికాదన్నారు. రాష్ట్ర భూమితనఖా బ్యాంకు వీర్పరచిన విధులు, నిబంధనలు క్రిందిబ్యాంకులకు చాల అసౌకర్యంగా వున్నవన్నారు. క్రొత్తఖావులకు, పంపు సెట్లకు, వ్యవసాయవనిముట్లకు మాత్రమే ఋణవిధానం వరిమితమైవున్నదని, అది కోత్పత్తికి బోహదకరమైన భూమినత్తువకు (పాతిమట్టి), అభివృద్ధికి అవ్యయిచ్చే అవకాశం లేకుండా పోవడం అన్యాయమన్నారు. పాగాకుబ్యారెన్లపైకూడా ఋణములు మంజారుచేసే అవకాశముండాలన్నారు. తక్కావిఋణాలకు నంబంధించి వరిశీలననమితులు, తనఖాబ్యాంకులు ధనమిచ్చే ద్వంద్వవద్ధతినిగూర్చికూడా వునఃవరిశీలన జరపాలన్నారు.

శ్రీ గుండ్లాపల్లి అదినారాయణగారు వువన్యసిస్తూ ఉప్పగుండూరు కాల్వఒడ్డున వీడుగాపడివున్న భూ ఖా మందులకు 1,50,000 ఋణంయిస్తే 1500 ఎకరాలు సాగులోకి రాగలవని సూచించారు. భూముల అభివృద్ధికి ఎకరాకు వెయ్యిరూపాయలు మంజారుచేయాలనికూడా కోరారు. మునిపంటి మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులను నత్వరం అమలుజరపాలని శ్రీ చెరువు సుబ్రహ్మణ్యాశాస్త్రి కోరారు.

మంత్రి శ్రీ రామస్వామిగారు ముచ్చటిస్తూ మనదేశంలో నహకారశాఖ ప్రభుత్వ ధననహాయంపొంది ప్రజలకు యివ్వడం తప్ప, ప్రజలలో నహకారభావం పెంపొందడంలేదని; విదేశాలలో నహకారశాఖను ప్రభుత్వనహాయముండదని, ప్రజలలో పొదుపుభావం పెరగవలెనని నుడివారు. నాగార్జునసాగర్ ఆయకట్టుక్రింద రైతులకు ఎకరానికి రూ 400 లు ఋణమిచ్చుచున్నారని వెల్లడించారు. ఎమ్మిశేరు పంపింగు స్కీమ్‌క్రింద తొలిఋణము రూ 3000 ల చెక్కును శ్రీ డాక్టర్ వెంకురెడ్డికి అందించారు.

నహకారసంఘాల కాయింట్ రైరెక్టరు శ్రీ వజీరుద్దీన్, ఆంధ్ర ప్రదేశ్ భూమి తనఖాబ్యాంకు నహాయకార్యదర్శి శ్రీ వి. రామచంద్రరావుగారలుకూడా ప్రవంగించారు.

తర్వాత మంత్రిగారు గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదార్లు, మ్యూచర్డ నహకార సంఘం-ఒంగోలువారి అల్పాహార విందులో పాల్గొన్నారు. అధ్యక్షుడు శ్రీ కాటివర్తి భక్తవత్సలారెడ్డి చేసిన సందర్భంలో ఒక సన్మాన వత్రం నమర్పిస్తూ, వర్జిని యా పొగాకు ఉత్పత్తిదార్ల నమస్యలు కొన్ని వివరించి, నహాయాన్ని అర్థించారు. ఇర్పాటు పెరిగి, ధరలుతగ్గి, పొగాకు వుత్పత్తికి రైతులు విముఖులవుతున్నారని, కావున ఎరువులను బోనస్‌రూపేణా యిప్పించవలసిందని; ఈ నంవత్సరానికి బొగ్గు కొనుగోలుకు 15 లక్షలు, మార్కెటింగును 6 లక్షలు కావలసివున్నదని; పొగాకు రైతులకు కావలసిన ఎరువులు, బ్యారెలరేకులు ఈ నంస్థద్వారా పంపకం జరిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్ళక్రితం స్థాపించిన ఈ నంస్థకు 8 లక్షల నిధి, మూడు స్వంతభవనాలు వున్నవనికూడా శ్రీ చంద్రారెడ్డి చెప్పారు. వీరికోర్కెవట్ల సానుభూతితో నహాయపడగలనని మంత్రిగారు వాగ్దానం చేశారు.

మంత్రిగారు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని యింట విందుసేవించి తిరువతికి పోయారు.

• • •

హైకోర్టు స్టే మూలంగా ఒంగోలు-లింగనముద్రం బస్సు రద్దుచేయడం జరిగింది. అంతకుముందే కందుకూరునుండి ఒంగోలుకు వచ్చే మొదటిబస్సు నిల్చిపోయి వుంది. ఈ రెండు బస్సులు నడవక పోవడంలో ప్రయాణీకులు యిక్కట్లు పాలవుతున్నారు. ఒంగోలు-కందుకూరు బస్సును వునరుద్ధరించడం, అదనంగా కందుకూరుకు బస్సును నడపడం అవనరం. అంతేకాక ఒంగోలునుండి టంగుటూరు, మేదరమెట్లలకు టవుటనర్విస్‌వరె బస్సులు నడిపితే ప్రజలకు వుపయోగమేకాక, పొగాకు కార్మికులకు అత్యంత సౌకర్యంగా వుంటుంది. ఆర్.టి.సి.కి మంది ఆదాయం రాగలదు.

• • •

ఎ. పి. జె. 948 లారీని వేగంగా నడుపుతూ గుండ్లాపల్లి-తిమ్మాయపాళెం గ్రామాలమధ్య 7-8-65 తేది రాచకొండ నుబ్బమ్మమీద ఎక్కించి, ఆమె మరణానికి కారకుడైనాడని డ్రైవరు మేకా రామకృష్ణరావుమీద మోపబడిన నేరాన్ని అడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ వై. వి. కుటుంబరావు విచారించి, ముద్దాయికి ఒక నంవత్సరం కఠినశిక్ష విధిస్తూ 27 తేది తీర్పు జెప్పారు. అప్పీలు చేసుకునే నిమిత్తం ముద్దాయి జామినుమీద విడుదల చేయబడినాడు.

తనలారీ అక్రమంగా స్వాధీనం చేసుకొని తనకు నష్టం కల్గించారని, అది సక్రమంగా పనిచేయడం లేదని, పరిహారం క్రింద రూ 5000 లు ఇప్పించవలసిందిగా ఒంగోలుజస్టిసరు శ్రీ షేక్ బడేసాహెబు, ఒంగోలు మాజీ అసిస్టెంటు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సి. గోవింద రెడ్డి-రాష్ట్ర రోడ్‌ట్రాన్స్‌పోర్టు అథారిటీ సెక్రెటరీమీద తెచ్చిన దావానుకూడా అడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేటుగారు విచారించి, దావాను త్రోసివేస్తూ లారీని సక్రమంగా నడిచేస్థితిలో వాదికి స్వాధీనం చేయవలసిందిగా ప్రతివాదులను ఆదేశిస్తూ తీర్పుజెప్పారు.

• • •

21 తేది మధ్యాహ్నం పెళ్లూరు గ్రామములో రేవూరు కోపేశ్వరమ్మ అను దాకలిస్త్రీ పొలంలో గడ్డి కోసుకొంటుండగా, పిగిలి నరసింహం, నన్నెబోయిన రమణయ్య అనువారలు ఆమెను బలవంతంగా చెరువులోకి తీసుకపోయివట్లు, వరసింహం ఆమెను మానభంగం చేసినట్లు, ఆమెమెడలోని రూ 250 ల విలువచేసే బంగారు తాళిబొట్టును లాగుకొని పోయినట్లు, ఆ విషయాన్నిగూర్చి ఆగ్రామాధికారి మరురోజుపోర్టుచేసినట్లుతెలుస్తున్నది.

• • •

శ్రీ ఎం. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షతన 24 తేది జరిగిన కోటరీక్లబ్ నమావేశంలో; ప్రెసిడెంటు అవార్డు పొందిన సెంట్రల్ రిజర్వుపోలీస్ అసిస్టెంట్ కమాండెంటు శ్రీ సిహెచ్. మస్తాకావునాయుడు, పవిత్ర కేశం ఆదృశ్య నమయంలో శ్రీనగర్‌లో చెలరేగిన అల్లరు లనుగూర్చి, ఆ నమయంలో శాంతిభద్రతల వరిరక్షణలో తనఅనుభవాలనుగూర్చి వువన్యసించారు. ఆనమయంలో ప్రదర్శించిన ధైర్యసాహనములకే శ్రీమస్తాకావుకు రాష్ట్రవతినన్మానంలభించింది. శ్రీ మస్తాకావును కార్యదర్శి శ్రీ నాయని పార్థసారధి వరిచయంచేయగా, శ్రీ సుంకు దశరథరామరెడ్డి వందననమర్పణంచేశారు.

—

చిత్రజిగత్

(9 వ పేజీ కొరవ)

గణేశాహుడా పాల్గొన్నారు.

నవరసాలు తొణికినలాడే ఈచిత్రంలో నాగేశ్వరరావు తొమ్మిదిరకాల పాత్రలు ధరిస్తారు. గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, జగ్గయ్య, తదితరులు నటిస్తారు.

తెలుగులో నూతన పాట

హిందీనటి నూతన, తల్లి శోభనమర్త నిర్మించిన రెండుచిత్రాల్లో పాటలుపాడింది. ఆ తర్వాత వీచిత్రంలోను పాడలేదు. నిర్మాత దర్శకుడు ప్రత్యగాత్మ నూతనచే 'చిలకా గోరింక'లో ఒకపాట పాడిస్తున్నారు. ఇది విశేషం.

ఇంతకుముందు లతా మంగేష్కర్, మహమ్మద్ తెలుగు చిత్రాల్లో పాడారు. వారితోపాటు నూతన పేరును కూడా కలవవచ్చు.

జనవరి చిత్రాలు

నువర్ణా ఫిలింస్‌వారి 'ఆటబొమ్మలు' వి. విశ్వనాధం దర్శకత్వంలో తయారైంది. గౌతమివారు జనవరి 6 తేదిన ఈచిత్రాన్ని విడుదలచేస్తారట.

ఎన్. ఎ. టి. వారి శ్రీకృష్ణ పాండవీయం జనవరి 13 తేదిన విడుదలవుతుంది.

మాడరన్ థియేటర్సువారి 'మొనగాళ్ళకు మొనగాడు' జనవరి 14 వ తేదిన విడుదలవుతుంది. లోగుట్టు పెరుమాళ్ళకెరుక చిత్రంకూడా పూర్తి అయింది. పూర్ణవారు దీనినికూడా జనవరి నెలలో విడుదలచేయాలనుకున్నారు.

రవీంద్రావారి 'జమీందార్' చిత్రాన్ని వాణివారు జనవరి 6 తేదిన విడుదల చేస్తారు. నాగేశ్వరరావు, కృష్ణకుమారి నాయికా నాయకులు. అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం' జనవరిలో విడుదల కావలసినదేకాని కొద్దిగా వనిమిగిలినందున ఫిబ్రవరికి వాయిదావేశారు. అంతే ఒక నాగేశ్వరరావు, ఒక రామారావు, ఒక రంగారావు, ఒక కాంతారావు, ఒక శోభనబాబు ఆంధ్రదేశంమీదకు బయలు దేరబోతున్నారు.

—

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ కొరవ)

డి. హనుమంతరావు నెల్లూరు

ప్ర: రామారావుగారు 'అల్లూరి సీతారామరాజు' చిత్రనిర్మాణానికి వూనుకోకుండుటకు కారణం?

జ: అయనకింకా స్థిరనంకల్పం కలగకపోవటమే.

బి. రమణయ్య కావలి

ప్ర: మననిర్మాతలు ఉజ్వలమైన దేశచరిత్ర, సాంప్రదాయాలను దృష్టిలో వుంచుకొని చిత్రాలు తీయకూడదూ?

జ: అవస్సి ధర్మసూక్ష్మాలు. వినటానికి, చెప్పటానికి బాగనేవుంటాయి.

పి. రంగమన్నార్ కలికివాయ

ప్ర: జమున - రమణారావుల ఫోటోలలో జమునవున్నంత చలాకీగా రమణారావు లేడేమి?

జ: జమున సినిమాస్టారుకాబట్టి నబించగలదు. భర్త రమణారావు ఆక్టర్ కాదుగా! ఇంకా కొంతకాలంపోతే నటనలో అలవాటుపడవచ్చును.

RamakrishnaHigherSecondary School, Allur, Nellore Dt.

WANTED

a fully qualified Hindi Pandit. Government Scales of Pay-Short Certificate holders or graduates with previous experience preferred - Post temporary, but likely to be made permanent.

Apply to the correspondent on or before 15-1-66 extending a copy to the district Educational officer, Nellore.

—M. KRISHNAMACHARI, Correspondent.

రామచంద్రపురం

డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Rajahmundry D M.C. 537 of 64
E. P. 269 of 65

అడబాల వీర్రాజు ... —వాది.
మగ్గం మునలయ్య —ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీనిబట్టి ప్రతివాది తాము యిస్థిహారు దాఖలా అనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా అస్తి 1-2-66 తేది పగలు 11 గంటల లగాయతు యాలము బరుగును. పాడుకొనేవారు వచ్చి పాడుకొనవచ్చును.

అస్తివివరము:-

(1) తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా మండపేట నుబ్ డిలో చేరిన కేసవరం గ్రామం తాలూకా సర్వే నె. 164/2 రు పూరా, యు 1-56 ట్టులో ప్రతివాది తాము యు 1-16 ట్టురు మడ్డులు వగైరాల వివరం:- [తూ] పొరంబోకు [వ] గవర్నమెంటు వుంత [ఉ] దగ్గర తాతక్కాయి వగైరాలతూమి [ద] గవర్నమెంటు వుంత. నవరు మడ్డుల మధ్య యు 1-16 శెంట్లు. ఇందలి నానావిధ ఫలవృక్షములు నహా.

(2) డిటో డిటో డిటో కేసవరం గ్రామం తాలూకా సర్వే నె. 54/4 రు, యు 1-22 శెంట్లు, సర్వే నె. 54/5 రు, యు 2-19 ట్లు. వెరశి:- యు 3-41 ట్లులో కూను నుబ్బారావు తాము భూమి. యు 1-13 శెంట్లు గాక మిగతా యు 2-28 ట్లులోనున్నూ మగ్గం మునలయ్య, ఋణ. గంగరాజు, యాస్. సూరయ్యగార్లకు డాయింటుహక్కు కలదు. నవరుభూమిలో ప్రతివాదికిగల డాయింటు అనిర్దిష్టవు 1/3 వంతు హక్కు యు 0-76 ట్లు, అనిర్దిష్టం యు 2-28 ట్లుకు హద్దులు:- [తూ] పెదపాటి మంగయ్య భూమి [వ] రోడ్డు [ఉ] కూను నుబ్బారావు భూమి [ద] కర్రి సూర్యారావు భూమి.

నర్చారుపాటు:- 1-వ బటం రూ. 2600/-
2-వ బటం రూ. 800/-

—వి. వెంకట్రాయుడు-అడ్వకేటు.

కావలి డి॥ ముం॥ కోర్టులో

E. P. 147 of 65. O S 69 of 46

గునుపాటి లక్ష్మించెవమ్మ —వాది.
(3) గునుపాటి కనకమ్మ—ప్రతివాదులు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి పై కోర్టువద్ద 31-1-66 తేదిన వేలము వేయబడును. కొనదలచినవారు వచ్చి పాటలు పెట్టుకోవచ్చును.

అస్తిషెడ్యూలు:- కోవూరు తాలూకా మోడేగుంట గ్రామంలో వేటు గునుపాటి కిష్టారెడ్డి తాము 3-డో ప్రతివాది స్వాధీనంలోని అస్తివివరం:- (1) వె. 116 రు వల్లూదాఖలా రోడుమాగాణి సర్వే నె. 246 రు, యు 2-24 ట్లులో రెండువాతులలో 1-బో వ్యతి యు 0-50 ట్లుకు హద్దులు:- [తూ] 1-బో వ్యతివాది తాము భూమి [ద] బద్దేలు శేషాద్రిరెడ్డి భూమి [ప] పారువల కాలవ [వ] గ్రామంది పెంచల రెడ్డి భూమి. ఈ హద్దులలోని పై మామి యు 0-50 శెంట్లు క్రయము రూ. 300/- బం.

—ఎస్ ఎల్. వి. రమణారెడ్డి, వాది అడ్వకేటు.



(5 వ పేజీ తరువాయి)

కృష్ణయ్య, సమితి వుపాధ్యక్షుడు శ్రీ పెట్లూరు రాఘవరెడ్డిగారలు పూలమాలలతో గొప్ప స్వాగతమిచ్చారు. మంత్రిగారి బృందం రూరల్ బ్యాంకు, మార్కెటింగు సొసైటీ, బిల్డింగ్ సొసైటీ, వీవర్సు సొసైటీ వగైరా సహకారసంస్థలను సందర్శించారు. మధ్యాహ్నం వెంకటస్వామిరెడ్డిగారు విందు జేశారు; సాయంకాలం యువరాజాలు రాజనగరులో 'టీ' యిచ్చారు. ఊరక టీ యివ్వడమేకాదు, వచ్చిన నాయకులు దుసిని పుష్పహారాలతో సత్కరించారు.

మంత్రిగారు రాజనగరులోవుండిన శ్రీ సత్యసాయిబాబాగారిని సందర్శించారు. పెద్దరాజాగారినికూడా కలుసుకున్నారు. శ్రీ సత్యసాయిబాబాగారు జి. వ. ఛేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డికి ప్రత్యేకదర్శనమిచ్చారు. ఆశీర్వాదంతోపాటు, సందేశాన్నికూడా దయచేశారు. అదేమిటోమరి!

తర్వాత అందరూ బంగారుపేట నమీపములోని సహకార రైసుమిల్లు స్థలంవద్దకు చేరుకున్నారు. బొబ్బులేలాయి. మంత్రిగారు పునాదిరాయి వేశారు. ఈ సందర్భంలో అచ్చటే జరిగిన సభకు సహకార సంఘాల మాజీ రిజిస్ట్రారు శ్రీ గాడి చంద్రశేఖరంనాయుడుగారు అధ్యక్షత వహించారు. సభకు తాలూకా నాలుగుచెరగుల నుండి దాదాపు రెండువేలమంది రైతులు హాజరైనారు.

ప్రారంభంలో శ్రీ వెంకటస్వామిరెడ్డిగారు ఆహూతులకు స్వాగతంపలుకుతూ, వెంకటగిరిలో సహకార రైసుమిల్లుకు అవకాశం కల్పించిన సహకారమంత్రికి ధన్యవాదములుచెప్పారు. తాలూకాలో మంచి సిమ్మవర్జ పుత్పత్తి యెక్కువని, రైతాంగ ఆర్థికస్థితి దీనిపై ఆధారపడివుందని, కాబట్టి విదేశీ ఎగుమతి సౌకర్యం కల్పించవలసిందని, రైప్రాడక్ట్సు తయారీ పరిశ్రమను వెంకటగిరిలో స్థాపించవలసిందని విజ్ఞప్తిచేసారు. రక్షణనిధికి రూ 1116 లు సమర్పించారు.

అధ్యక్షతవహించిన శ్రీ చంద్రశేఖరంనాయుడు, వెంకటగిరిలో అన్నిరంగాలకు సహకారసంస్థలను విస్తరింపజేసిన వెంకటస్వామిరెడ్డిని అభినందిస్తూ, వాటిని అభివృద్ధిపరచవలసిందిగా కోరారు. మంత్రిగారు మాట్లాడుతూ విభిన్నాభిప్రాయాలుగల వ్యక్తులనుకూడా సమీకరించి సహకరించేట్లుచేయడమే సహకారవాదుల లక్ష్యమని, అదే సహకారానికి సరైన నిర్వచనమని, ఇందుకు భిన్నంగా వ్యవహరించడంవల్లనే సహకారోద్యమం అనేక అవాంతరాలకు గురియవుతున్నదని అన్నారు. అప్రతిగుడవున్న ప్రణాళిక ఆర్థికాభ్యుదయానికి సహకారోద్యమమే శరణ్యమని గుర్తించి, ప్రభుత్వం తదనుగుణంగా వ్యవహరిస్తున్నదని, ఈ వుద్యమంతో అందరూ సహకరించాలనికోరారు. ఈ తాలూకా సహకారోద్యమంలో వుత్సాహంగా పనిచేస్తున్న శ్రీ వెంకటస్వామిరెడ్డి, అల్లం కృష్ణయ్యగార్లను అభినందించారు.

జి. వ. ఛేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమానికి తాను రావడంలోనివుద్దేశ్యం ప్రధానంగా పెద్దల ఆశీర్వాదాన్నిపొంది, జిల్లాఅభివృద్ధికి ఇతోధికోత్సాహంతో సేవచేయడమేనని; జిల్లాలోని సహకారోద్యమ కార్యక్రమాలకు మంత్రిగారు యిక్కువ సహకారాన్నివ్వాలనికోరారు.

శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారు మాట్లాడుతూ, వ్యవసాయం చేసుకుంటుండిన తనను కొందరుపెద్దలు రాజకీయాలలోకి ప్రవేశపెట్టారని, తనకున్న అనుభవంతో జిల్లా రాజకీయాలలో సమైక్యతాకృషి జరుపుతున్నామని, వెంకటగిరి నాయకుల మధ్యవున్న అనైక్యతను తొలగించుటకు కృషిచేస్తున్నామని, ఈకృషి ఫలవంతం మయ్యేందుకు తాలూకాలోని పెద్దలందరు సహకరించాలని విజ్ఞప్తిజేశారు.

శ్రీ అల్లం కృష్ణయ్యగారు ప్రసంగిస్తూ తాలూకాలోని మైనరుయిరిగేషన్ప్రాజెక్టులను చేపట్టాలని, బంజరుభూములసాగు సహకార సంఘాలద్వారా జరిపించాలని కోరారు. శ్రీ సిద్దయ్యనాయుడు, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారలుకూడా వుపన్యసించారు. సమితి వుపాధ్యక్షుడు శ్రీ పెట్లూరు రాఘవరెడ్డిగారి వందనాలతో రాత్రి 8 గంటలకు సభ పరిసమాప్తమైంది.

' ' '

ప్యాలెస్ టీ పార్టీకి వెంకటస్వామిరెడ్డి, కృష్ణయ్యగారలుపోయి, వెంటనే వచ్చివేయడం; యువరాజాలు వెంకటస్వామిరెడ్డిగారి విందుకుకాని, ఆ తర్వాత కార్యక్రమానికికాని హాజరుకాకపోవడం; బహిరంగ సభలో శ్రీ చంద్రశేఖరరెడ్డి పి చిన్నయ్య అనువ్యక్తి రెండుప్రశ్నలు వ్రాసి యిస్తే, వాటికి చంద్రశేఖర రెడ్డిగారు జవాబు చెప్పకపోవడం విశేషాలని ఒక విలేఖరి వ్రాస్తున్నారు. —మా. వి.

పొదిలి పోలీస్ చావు

25 తేది తెల్లవారుఝామున పొదిలి పోలీస్‌స్టేషనుకుచెందిన కానిస్టేబిల్ ఈశ్వరరెడ్డి, స్టేషనుకు ఎదురుగానే ఎ. పి. ఖ్యు. 2019 లారీక్రిందపడి అచ్చటికచ్చటే దుర్మరణంపాలైనట్లు తెలుస్తున్నది. అది ఇనుము తీసుకపోతుండిన లారీఅని, వున్నట్టుండి అతను లారీకి అడ్డంగా రావడంతో అది అతనిపై పోయివుంటుందని వూహిస్తున్నారు. లారీమాత్రం నిలవకుండా వెళ్ళిపోగా, మార్కాపురంలో పట్టుకున్నారట.

మామూలుకొరకు లారీలద్దింపిని వసూలుచేయడం మామూలని, అదేవిధంగా నిద్రకళ్లతో రావడంలో ప్రమాదవశాత్తు లారీక్రింద పడిపోయి వుండవచ్చుననికూడా అచ్చటివారంటారు. —ఒ. వి.

ఇనమడుగు ఆత్మాహుతి

కోవూరుతాలూకా ఇనమడుగులో వద కొండుమాసాల్క్రితం పెండ్లిఅయిన కొల్లా దశరథరామరెడ్డి (25), అతనిభార్య కమలమ్మ (18) 25 తేది రాత్రి ఎండ్రిన్‌త్రాగి ఆత్మాహుతి చేసుకున్నట్లు; మరురోజు ఒకే చితిమీద యిరువురికీ దహనసంస్కారాలు జరిగినట్లు తెలుస్తున్నది.

మొదట కమలమ్మ ఎండ్రిన్‌త్రాగి విగతజీవురాలైందని; అది చూచిన భర్త దశరథరామరెడ్డి సైకిల్‌లో కోవూరుకుపోయి, ఎండ్రిన్ కొనుక్కొని త్రాగి, ఇంట్లోవచ్చిపడి చనిపోయాడని అనుకొంటున్నారు. ఈ యువదంపతుల జీవితవిరక్తికి కారణాలేమో తెలియదు.

ఎండ్రిన్ వేలాది విలువైనప్రాణాలను తీస్తున్నది. కాని దాని అమ్మకాన్ని, వాడకాన్ని కట్టుదిట్టంజేసే సంకల్పం ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం. కనీసం దానికి విరుగుడైనా కనిపెట్టడం అవసరం కాదా? —ఒ. వి.

వాకాడు విద్యార్థి చావు

23 తేది ఉదయం బెజవాడనుండి మద్రాసుకుపోవు ప్యాసింజరులో బహుశా గూడూరులో కాబోలు ఎక్కిన ఎస్. ఎస్. ఎల్. సి చదువుతున్న వాకాడు హైస్కూలు విద్యార్థి, నెలబల్లి సమీపంలో కమ్ములు పట్టుకొని క్రిందచూడడంలో పడిపోయి తీవ్రంగా గాయపడినాడని, అదేరైల్లో తీసుకొనివచ్చి సూళ్లూరుపేటలో ప్రథమచికిత్స జరిపించి, మద్రాసుకుపంపగా అక్కడ మరణించాడని తెలుస్తున్నది. అతనిపేరు పురుషోత్తంఅని, వయస్సు 20 సంవత్సరాలని, స్వగ్రామం వంతవేటూరని తెలుస్తున్నది. — మా. వి.

చిరమన ప్రవచనాలు

జిల్లా రాజకీయాలలో జరిగిన ఆకస్మిక పరిణామాలనంతరం శ్రీ ఆనం సంజీవరెడ్డి, ఆనం వెంకటరెడ్డి వగైరాలంతా పాల్గొన్న మొదటిబహిరంగసభ చిరమన. అందువల్లకాబోలు ఆ వుపన్యాసాల్లో కొన్ని రాజకీయ ప్రవచనాలు, ధర్మోపదేశాలు, అన్యాపదేశంగా అక్కసు వెళ్ళగక్కడం జరిగినట్లుంది.

సందర్భం ఆత్మకూరు తాలూకాలోని చిరమన—మదారాబాద్‌మధ్య రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినది డిసెంబరు 23 తేది. పునాదిరాయి వేసినవారు శ్రీ సంజీవరెడ్డి. ఉపన్యాసాలు గావించినవారు శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ కాకాణి రమణారెడ్డి (పొదలకూరుసమితి అధ్యక్షులు).

శ్రీ సంజీవరెడ్డిగారు శాసనసభ్యుడుగా తనసేవకు తన ఆత్మసంతృప్తిని వెల్లడిస్తూ, పదవి వున్నంతమాత్రాన ప్రజలు గౌరవించరని, ఆ పదవిద్వారా ఏనాడు ప్రజలకు సహాయపడతారో ఆనాడే ప్రజలు గౌరవిస్తారని అన్నారు. వేరొకచోటనుండి వీరిన వారి వుపన్యాసంలోని ఇంకో ఆణిముత్యం— "ప్రజాస్వామ్యంలో పదవులు వంశపారంపర్యపు హక్కుకాదని, వీ ప్రజాసేవకుడుగాని పదవులతో రాజ్యం వేలాలనే దృష్టిమాని స్వార్థరహితంగా ప్రజలకు సేవచేయటమే ప్రతి ప్రజాసేవకుడు తన నిర్యుక్తధర్మంగా భావించాలని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు వుద్ఘాటించారు." అక్షరలక్షలుజేసే మాటలివి. ఈనాడు కాంగ్రెస్‌లో వీరి ప్రత్యర్థులనుకునేవారుకూడా జిల్లాలో ఆ కొననుండి ఈ కొనవరకు జరుపుతున్న పర్యటనల్లో అచ్చం యిదేమాటలు చెప్తున్నారు. మనసులలో కలయిక లేకపోయినా, మాటలలో మాత్రం ఏకత్వం కనపడుతుంది!

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, సంజీవరెడ్డి ప్రజలలో ఒకడుగా మెదలుతూ తన రాజకీయ జీవితాన్ని గడుపుతున్నాడని, ప్రజాబలం ఎల్లప్పుడూ సంజీవరెడ్డివైపే వుంటుందనడానికి తనకు సందేహంలేదని అన్నారు. సంజీవరెడ్డి ఆత్మకూరుతాలూకా అభివృద్ధికి కృషిజేస్తూ, ప్రజాభిమానం పొందుతున్నందుకు శ్రీ వెంకటరెడ్డి తన సంతోషాన్ని వ్యక్తంజేశారు.

ఇక శ్రీ కాకాణి రమణారెడ్డిగారి ప్రసంగం చురుగ్గా, కరుగ్గా; వేడిగా, వాడిగా; అక్కసుగా, బెదరింపుగా జరిగినట్లుంది. వారన్నారు— "పగటివేషాలు వేసి కాలంగడిపేవారిని, వారిమాటలను నమ్మి మోసపోవద్దు. అలాంటివారికి ప్రజలు, ప్రజాశక్తి అతిత్వరలో తగిన గుణపాఠం నేర్పగలరు. ప్రజలలో రాజకీయ, సాంఘికచైతన్యం వుబుకుతున్నది. మోసపుమాటలు నేర్చిన నేర్పుకునేస్థితిలో లేరు. ప్రజాబలంవున్న నాయకత్వం శ్రీ సంజీవరెడ్డిది". 'బజారుమాటలునమ్మి దారిదోపిడిగ్యాంగువెంట పడవద్దని' రమణారెడ్డిగారన్నట్లుకూడా యింకోపత్రిక కథనం చెప్తుంది. ఈదినుర్గంటా జిల్లా విప్లవనాయకులమీద అనేది మీకు చెప్పవలసిన అవసరంలేదు.

చిరమన పంచాయతీఅధ్యక్షుడు శ్రీ కంచర్ల శేషయ్యనాయుడుగారు నాయకులకు బ్యాండువాద్యాలతో స్వాగతమిచ్చారు. ఆత్మకూరుసమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారుకూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. —మా. వి.

(చోటులేక పల్లెలవార్తలు అసమగ్రంగా యివ్వవలసివస్తున్నది. అన్నీ పూర్తిగా మరువారం. —సం.)

మంత్రి లక్ష్మీనరసయ్యా

5 వ పేజీ తరువాయి

7 వ పేజీలో చదవండి

పంచాంగం

ఆంగ్ల వత్సరాది

1966 జనవరి 1 తేది ఆంగ్ల వత్సరాది.

ముక్కోటి ఏకాదశి

3 తేది సోమవారం వైకుంఠ ఏకాదశి.

1966 జనవరి తిథులు

1 శని	నవమి	మ. 3-56 గం.వ
		ఆంగ్ల వత్సరాది
2 ఆది	దశమి	సా. 4-17 గం.వ
3 సోమ	ఏకాదశి	మ. 3-49 గం.వ
		ముక్కోటి ఏకాదశి
4 మంగళ	ద్వాదశి	మ. 3-23 గం.వ
5 బుధ	త్రయోదశి	మ. 2-05 గం.వ
6 గురు	చతుర్దశి	మ. 12-46 గం.వ
7 శుక్ర	పూర్ణిమ	ఉ. 10-48 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కుట్టుపని
ఉపాధ్యాయిని
కావలెను

ఒక ట్రైన్డ్ కుట్టుపని ఉపాధ్యాయిని సింగర్ కంపెనీచే తయారు చేయబడిన మెరిట్ కుట్టుమిషనుకంపెనీ పాఠశాలకుగాను కావలయును

యీ క్రింది అడ్రసుకువచ్చి సంప్రదించండి.

నెల్లూరు ఏజన్సీస్
(తిప్పరాజువారి బిల్డింగ్సు)
ట్రంకురోడ్—నెల్లూరు

సోంపేట డి॥ ము॥ కోర్టులో

O. S. 51 of 64. I. A. 1062 of 65

లలితా నంద్యాణి —పిటీషనరు.

సింహాచల వందరి (మైనరు గా॥) తండ్రి అప్పయ్యప్రసాదునందా—రెస్పాండెంట్లు.

5-వ రెస్పాండెంటు కొల్లిపాడి (మైనరు గా॥) లక్ష్మీదమపాండి ఈ నెంబరుదావా రెస్టోరు చేయించకోరిన పిటీషనులో 5-వ రెస్పాండెంటు తనఅక్షేపణ తెలియచేయుటకు పై కోర్టులో 6-1-66 తేది పగలు 10½ గంటలకు హాజరై తెలియజేసుకొనుటకు వాయిదా పడినది.

—ఎస్. సి. పట్నాయక్—అడ్వకేటు

జనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

E. P. 92 of 65. O. S. 80 of 64.

చిన్న కాలిసాబు — డిక్రీహోల్డరు.

జె. పకృుమవగైరా—జెడ్జిమెంటుడెటర్సు.

పై నెంబరులో ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా ఆయకం దాఖలాయింటిని 10-1-66 తేదిన యేలము వేయబడును. గాన సవాలుదార్లు ఎవరైనను వచ్చి సవాలు చేయవచ్చును.

ఖానురుతేల గ్రామంలోని యింటి వివరం:- [తూ] జంగ్లిబైకమాలుసాబుయిల్లు [ప] పొగాకుల రామిరెడ్డి - జంగ్లివైపుషేకాసాబు యిల్లు [ద] నర్కారు గల్లి - రస్తా [ఉ] జంగ్లివైపుషేకాసాబు వగైరా యిల్లు. యీ దిశలకు లోనైన దక్షిణం తలవాకిలి గల మూతవేసిన 3 అంకణములుగల మూత మిద్దె [తూ—ప] 6 గ. [ఉ—ద] 10 గ. డోర్ నె. 15/33 రు అసెస్మెంటు నెం. 1404 రు.

—పి. నాగయ్య - డి. హో వకీలు.

విజయనగరం డి॥ ము॥ కోర్టులో

O.S. 186 of 63. E.P. 327 of 65

Mansas Viziyanagaram—D. H.

సాగిరాజు నరసింహరాజు వగైరాలు —జెడ్జిమెంటు డెటర్సు.

డి. హో. దాఖలుచేసిన వేలం ప్రకటన:-

విశాఖపట్నంజిల్లా, గజపతినగరం సబ్ డి. ఇలాకా మెంటాడ గ్రామంలో వున్నటువంటిన్నీ ప్రతివాద్లు హక్కు స్వాధీనానుభవంలో వున్నటువంటిన్నీ ఈ క్రింద వివరించిన వివరములుగల ఆస్తిని డి. హో. గారికి రావలసిన డిక్రీమొత్తం వగైరాలు రాబట్టేనిమిత్తం వేలంకోరి అమలుచేయగా వేలంనిమిత్తం 7-2-66 తేదికి వాయిదా వేసిరి. గాన వలయువారు సదరు తేదీ పగలు 10½ గం॥ లగాయతు సా॥ 5 గం॥ వరకు వచ్చి పాడుకొనవచ్చునని యిందుమూలముగా ప్రకటన చేయడమైనది. వేలం ఆస్తి వివరములు డి. హో. అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరము:-

S. No. R. S. No.	Extent A. C.	Dry or Wet
270/1	17 - 84	Dry
273	33 - 00	Wet
271	5 - 34	Tank

పై ఆస్తిలో ప్రతివాద్లకు హక్కు అనుభవములుగల ⅓ వంతు (Undivided Share) వేలందాలలా ఆస్తి అయివున్నది.

Upset Price fixed by Court Rs. 1500—00.

—బి. వెంకటేశ్వరరావు—అడ్వకేటు.

మీ అదృష్టమును పరీక్షించుకొనుటకు మరో చక్కని అవకాశము!
గొప్ప ప్రయిజులు!! ఈ తరుణం ప్రైజు మీదే కావచ్చు!!

బారాబతిరాఫిల్ 13-వ డ్రా తేది : 13.2.66

[ఒరిస్సా ప్రభుత్వముచే ఆమోదించబడిన "ధర్మనిధి" లాటరీ]

మొత్తం రూ. 2 61.866 లలో 1001 గ్యారంటీ ప్రైజులు	చందా టిక్కెట్టు రూ. 1/- 15 టిక్కెట్లు (ఫారం) రూ. 10/- 60 టి॥ (4 ఫారాలు) రూ. 36/-

మొదటి ప్రైజు రూ. 1,10,000	రూ. 27,500 చొప్పున రెండవ బహుమతులు 2. రూ. 13,750 చొప్పున మూడవబహుమతులు 2. రూ. 5,500 చొప్పున నాల్గవ బహుమతులు 2. రూ. 2,750 చొప్పున ఐదవ బహుమతులు 2.

మరియు ఇతర ప్రైజులు: రూ 1,100; 550; 275; 110; 56; 22 గలవు

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు పేరు - విలాసము విశదముగా తెలుపుడు. పోస్టు ఖర్చు అధనముతో మనియార్డరు యీ దిగువ అడ్రసుకు పంపుడు. టిక్కెట్లు వెంటనే పొందగలరు. వి. పి. పంపబడదు.

ఏజంట్లకు (వసూలు చేయువారలకు) గొప్ప అవకాశములు - ఆకర్షణీయమైన కమీషను—పొందబడిన ప్రయిజులకు బహుమతులు గలవు.

* స్వల్ప పెట్టుబడి - స్వంత బాధ్యతతో వ్యవహరించవలయును

పూర్తి వివరములకు:- ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటరు Code No. 123.

N. V. ఆచారి - "శ్రీనివాస్ ట్రస్ట్"

(ఆఫీసు టౌనుహాలు ఎదుట) ట్రంకురోడ్డు—నెల్లూరు (ఏ.పి.)

Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)